Published from Visakhapatnam

PRGI NO:APTEL/25/A1888

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




విశాఖపట్నం | సంపుటి : 01 | సంచిక : 279 | బుధవారం | అక్టోబర్ 7, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Visakhapatnam | Vol.No : 01 | Issue No : 279 | Wednesday | 7 OCTOBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టు

ఢిల్లీ : ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ 'ఇండియా' కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ప్రదర్శన ఉద్రిక్తంగా మారింది.

పార్లమెంట్ భవనం నుంచి ఈసీ కార్యాలయం వరకు 'ఇండియా' కూటమి ఎంపీలు చేపట్టిన శాంతియుత ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకురాలు

2 పేజీలో..



## తిరుమల శ్రీవారి హుండీకి రికార్డు స్థాయి ఆదాయం

**9 నెలల్లో రూ.1,129.04 కోట్ల కానుకలు**

ప్రజాభూమి ప్రతినిధి, తిరుమల: తిరుమల శ్రీవారి హుండీకి రికార్డు స్థాయిలో ఆదాయం సమకూరింది. ఈ ఏడాది తొమ్మిది నెలల్లో హుండీ ద్వారా రూ.1,129.04 కోట్ల ఆదాయం

2 పేజీలో..





ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : రాష్ట్ర ప్రజలను ప్రకృతిలో మమేకం చేసి, వారికి మరిచిపోని మధురానుభూతులను ఇవ్వడంతోపాటు, గిరిజనులకు ఎకో టూరిజం జీవనోపాధులు మెరు గుపర్చడం ప్రభుత్వం ముందున్న లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమం త్రివర్యులు పవన్ కళ్యాణ్ చెప్పారు. నల్లమల నుంచి మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంత అందాల నుంచి కోటప్పకొండ ఆధ్యాత్మిక ప్రయాణం వరకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పర్యాటక కళను తీసుకొచ్చేలా పని చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో నూతనంగా నిర్మితమైన 6 నగరవనాలను ఉప ముఖ్యమంత్రివర్యులు మంగళవారం మంగళగిరి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా ప్రారంభించారు.

## ప్రకృతితో అనుసంధానం ద్వారా ప్రజలకు అనుభూతి, గిరిజన యువతకు ఉపాధి

### ఎకో టూరిజం ప్రాజెక్టులతో కొత్త అనుభూతి

- నగర వనాల్లో స్వచ్ఛమైన, ఆహ్లాదకర వాతావరణం
- అన్ని ప్రాంతాలను కలిపేలా పర్యాటక అభివృద్ధి
- నగర వన యోజన పథకంలో భాగంగా రాష్ట్రంలోని 6 నగరవనాలను వర్చువల్ గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "నగర వన యోజన కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు రాష్ట్రంలో 19 నగరవనాలుంటే, ఇప్పుడు ప్రారంభించిన ఆరు నగరవనాలతో కలిపి 25 నగరవనాలు రాష్ట్రంలో ఏర్పడతాయి. 305 హెక్టార్లలో, రూ.13 కోట్లతో అభివృద్ధి చేసిన ఈ నగరవనాలు కేవలం మొక్కలు నాటే ప్రాంతాలుగా కాకుండా, ప్రజలను ప్రకృతి ఒడిలోకి తీసుకెళ్లే మార్గంగా ఉంటాయి. నగరవనాల్లో సైక్లింగ్, వాకింగ్ ట్రాక్ లు, పిల్లలు ఆడుకునే ప్రాంతాలు, జిమ్ పరికరాలు వంటివి అందుబాటులో ఉంటాయి. ఆహ్లాదకరమైన వాతావరణంలో, స్వచ్ఛమైన అందాలతో నగరవనాలు ఆరోగ్యం, ఆహ్లాదం, ప్రకృతి అవగాహన కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నాం. బాపట్ల, చీరాల తీర ప్రాంత పర్యాటక వనాలుగా ఉంటే, కోటప్పకొండ ఆధ్యాత్మిక సువాసనలతో విరాజిల్లుతుంది. వినుకొండ, దేవరంపాడు, మాచర్లలో ఏర్పాటు చేసే నగరవనాలు ఆకర్షణీయంగా ఉంటాయి. ప్రకృతికి దగ్గరయితే, ఆరోగ్యం దగ్గరవుతుంది. ప్రకృతి అర్థమైతే, పరిరక్షణ బాధ్యత పెరుగుతుంది.

2 లో..

## మళ్లీ ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్



న్యూయార్క్: ప్రపంచ కుబేరుడు, టెక్ దిగ్గజం ఎలాన్ మస్క్ సంపద మళ్లీ ట్రిలియన్ డాలర్లకు చేరింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం సోమవారం ఒక్కరోజే మస్క్ సంపద 65 బిలియన్ డాలర్లు పెరిగి 1.04 ట్రిలియన్ డాలర్లకు చేరింది. స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీల షేర్ల విలువ పెరగడం ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. అక్టోబర్ ప్రారంభం నుంచి స్పేస్‌ఎక్స్ షేర్లు 13 శాతం, టెస్లా షేర్లు 6.7 శాతం మేర పెరిగాయి.

2 పేజీలో..

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..



### సుప్రీంకోర్టులో గెలుస్తాం: రామ్మోహన్ నాయుడు

- ఢిల్లీలో న్యాయ నిపుణులతో చర్చలు జరిపిన టీడీపీ నేతలు
- బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని రామ్మోహన్ నాయుడు ప్రశ్న
- బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని మండిపాటు

ఢిల్లీ : ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు సుప్రీంకోర్టులోనూ పూర్తి అవకాశం ఉందని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్యంతోనే ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని తెలిపారు. ఢిల్లీలో ఈరోజు న్యాయనిపుణులతో అచ్చెన్నా యుడు, అనగాని సత్య ప్రసాద్, పార్థసారథి, రామ్మోహన్ నాయుడు చర్చలు జరిపారు. అనంతరం మీడియాతో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు.

2 లో..



## నైజీరియాలో సైనిక విమానం కూలి 32 మంది మృతి

అబుజా: నైజీరియాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులు, సిబ్బందితో వెళ్తున్న నైజీరియా వైమానిక దళానికి చెందిన ఏటీఆర్-42 విమానం కుప్పకూలడంతో 32 మంది మృతి చెందారు. ప్రమాదంలో ఎవరూ ప్రాణాలతో బయటపడలేదని అధ్యక్షుడు బోలా టినుబు ప్రకటించారు.

- మిగతా 2లో..

## సామాన్య భక్తులకు పెద్దపీట

**25 లక్షల మందికిపైగా భక్తులు వస్తారని అంచనా**

- గౌరవ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు
- వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులూ వచ్చేందుకు అవకాశం
- మూడు క్యూలైన్లలోనూ భక్తులకు ఉచితంగా దర్శన ఏర్పాట్లు
- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి :

ఈ నెల 11 నుంచి 20వ తేదీ వరకు అత్యంత వైభవంగా దసరా మహోత్సవాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ ఏడాది దసరా ఉత్సవాలకు 25 లక్షల మందికిపైగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని.. అందుకు తగ్గట్లు సౌకర్యాల కల్పనపై దృష్టిపెట్టామని వెల్లడించారు. మంగళవారం శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం సమావేశ మందిరంలో దసరా ఉత్సవాలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన మంత్రుల బృందం (జీవోఎం).. అధికారులతో సమావేశమైంది.




మంత్రులు సత్యకుమార్ యాదవ్, వంగలపూడి అనిత, కొల్లు రవీంద్రతో పాటు స్థానిక శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు, కమిషనర్ కె.రామచంద్రమోహన్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు, ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, సభ్యులతో పాటు ఈవో వీకే శీనా నాయక్ తదితరులు హాజరైన సమావేశంలో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు చేసిన ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, వారి భద్రత, సౌకర్యాలు, సులభ దర్శనానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖల సమన్వయంతో చేసిన ఏర్పాట్లతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన వినూత్న కార్యాచరణను కలెక్టర్, పోలీస్ కమిషనర్ వివరించారు.

- మిగతా 2లో..

## దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్..



- 685 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్!
- 22,750 మార్కును దాటిన నిఫ్టీ
- ఫార్మా, కెమికల్ షేర్లలో కొనుగోళ్లు
- ఐటీ రంగంలో లాభాల స్వీకరణ
- ఆర్‌బీఐ నిర్ణయంపై మార్కెట్ దృష్టి
- కలిసొచ్చిన ముడి చమురు ధరల తగ్గుదల

ఢిల్లీ : దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాలతో ముగిశాయి. రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు ఫార్మా, ప్రైవేట్ బ్యాంకింగ్,

2 పేజీలో..

## 6 నెలల్లో మరో 4,400 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల కొత్త భవన నిర్మాణాల పూర్తి

- ఇందులో ఈ ఏడాది చివరి నాటికి 2,700 కేంద్రాల నూతన భవనాలు సిద్ధం
- 24 జిల్లాల్లో 267 కొత్త కేంద్రాలు ఏకకాలంలో ప్రారంభం
- గుడివాడ డివిజన్ జనార్ధనపురం గ్రామంలో మంత్రి శ్రీ సత్యకుమార్ చేతుల మీదగా జరిగిన రాష్ట్రస్థాయి ప్రారంభ కార్యక్రమం
- గ్రామానికే వైద్యం తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖలో అరుదైన ఘట్టం ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి అమరావతి : గ్రామీణ, గిరిజన ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య మౌలిక వసతులను వేగంగా అభివృద్ధి చేస్తోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. కృష్ణా జిల్లా గుడివాడ డివిజన్‌లోని జనార్దనపురంలో నూతన విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాన్ని, మంత్రి, మంగళవారం ప్రారంభించారు.



ఈ సందర్భంగానే రాష్ట్రంలోని 24 జిల్లాల్లో మరో 266 భవనాలను వర్చువల్‌గా ఏకకాలంలో ప్రారంభించారు. వీటి నిర్మాణానికి సుమారు రూ.105 కోట్లు ఖర్చు చేసినట్లు మంత్రి తెలిపారు. 24 జిల్లాల్లోని 87 నియోజకవర్గాల పరిధిలో ఈ భవనాలు అందుబాటులోకి వచ్చాయని మంత్రి చెప్పారు. రాబోయే 6 నెలల్లో మిగిలిన 4,400 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నిర్మాణాలను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇందులో ఈ ఏడాది చివరి నాటికి 2,700 కేంద్రాల నూతన భవనాలను సిద్ధం చేసేలా ప్రణాళిక రూపొందించామని చెప్పారు. తదుపరి ప్రారంభ కార్యక్రమశీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా జరుగుతుందని తెలిపారు.

2 పేజీలో..

## బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది



- మంత్రి మండిపల్లి
- బీసీల సంక్షేమంపై వైసీపీకి చిత్తశుద్ధి లేదన్న మండిపల్లి
- 34 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరుతామన్న మంత్రి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిదే విజయమని ధీమా

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా బీసీల రాజకీయ ప్రాతినిధ్యం పెరుగుతుందనే భయంతోనే వైసీపీ కోర్టులను ఆశ్రయిస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజల్లోకి వెళ్లి పనిచేసే సత్తా వైసీపీకి లేదని, ప్రభుత్వంపై బురదజల్లడమే లక్ష్యంగా ఆరోపణలు చేయడం, కేసులు వేయడం ఆ పార్టీకి అలవాటుగా మారిందని మంత్రి విమర్శించారు. బీసీల సంక్షేమం, వారి రాజకీయ సాధికారతపై వైసీపీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు, రాజ్యాంగ హక్కులకు అనుగుణంగానే

2 లో

ప్రజాభూమి

బుధవారం, అక్టోబర్ 7, 2026


## సంపాదకీయం

# సామాన్యులపై ధరల మోత!?

ఎల్‌నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదైంది. ఈసారి భారత్?లోకి నైరుతి ఆగమనం ఆలస్యమైంది. భారత వాతావరణ శాఖ మే 26న నైరుతి రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకుతాయని అంచనా వేసినప్పటికీ ఆ అంచనాలన్నీ తలకిందులయ్యాయి. జూన్ 1వ తేదీన కూడా ప్రవేశించలేదు. నాలుగు రోజులు ఆలస్యంగా కేరళలోకి ప్రవేశించాయి. కానీ ఆశించినంతంగా వర్షాలు కురవలేదు. ఈ లోటు వర్షపాతంతో నీటి ఎద్దడి ఎక్కువగా ఉండే ప్రమాదం ఉంది. మరోవైపు వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయం సజావుగా సాగక వ్యవసాయాధారిత సరుకులపై తీవ్ర ప్రభావం చెపే ప్రమాదం లేకపోలేదు. తద్వారా సామాన్యులపై ధరల ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉంది. ఆహార సంక్షోభం ఏర్పడే పరిస్థితులు కనబడుతున్నాయి. ఈ మధ్య న్యూయార్క్ ఏషియా సొసైటీ వేదిక మీద భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ రానున్న ఆహార సంక్షోభం గురించి చేసిన హెచ్చరికలు ప్రజలను భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి.. ఆయన చేసిన హెచ్చరిక కొత్తగా పుట్టుకు వచ్చింది కాదు. కొన్నాళ్లుగా దానిపై దేశంలో చర్చ నలుగుతూనే ఉన్నది. గోడదెబ్బ, చెంపదెబ్బ అన్నట్టుగా అంతర్జాతీయ సమస్యలు ఓ వైపు, పర్యావరణ క్షీణత మరోవైపు నుంచి తరుముతున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం, ఇరాన్‌పై అమెరికా యుద్ధం, అంతర్జాతీయంగా చమురు, ఎరువుల సంక్షోభాన్ని తీవ్రతరం చేస్తున్నాయి. అమెరికా విధిస్తున్న పరిహార ఆంక్షలు దీనికి ఆజ్యం పోస్తున్నాయి. యుద్ధాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు, ఇంధన ధరల అస్థిరత ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఈ సంక్షోభం భారత్ మీద ఎంత ప్రభావం చూపుతున్నదో నిర్ణయించేది మన దేశీయ సంసిద్ధత, విధానాల పటిష్టత, రాజకీయ విజ్ఞత మాత్రమే. దిగుమతులపై అధికంగా ఆధారపడటం భారత ఆర్థిక వ్యవస్థ ప్రధాన బలహీనత. ఇంధనం, ఎరువులు, ముడిసరుకుల విషయంలో విదేశీ మార్కెట్లపై ఆధారపడటం వల్ల అంతర్జాతీయ ధరలు పెరిగితే దేశీయంగా ఆ భారం మోయక తప్పదు. మరోవైపు సబ్సిడీలు పెంచాల్సి రావడం సహజం, ఆర్థిక లోటు పెరుగుదల, పరిమిత ఆదాయ వనరులు ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సామర్థ్యానికి పరీక్షలుగా మారాయి. ఇక ఎల్ నినో ప్రభావం ఈ సవాళ్లకు మరొక అదనపు ముప్పును జోడిస్తున్నది. సాధారణంగా ఎల్ నినో వల్ల వర్షపాతం తగ్గిపోయి, ఉష్ణోగ్రతలు పెరిగిపోతాయి. దీనివల్ల పంటలు దెబ్బతిని ఆహార కొరత ఏర్పడుతుంది. మహారాష్ట్రలో ఇప్పటికే కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. మన రాష్ట్రంలో ఈ ఏడాది మొత్తంగా చూస్తే వర్షపాతం సాధారణ స్థాయిలో ఉన్నట్టు చెప్తున్నప్పటికీ, 18 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైంది. ఇటీవలి వర్షపాతం గణాంకాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆగస్టులోనే సుమారు 38 శాతం వరకు వర్షాభావం నమోదవడం, మొత్తం మాన్సూన్ కూడా సాధారణ స్థాయికి తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతను స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా ఏర్పడిన వర్షాభావంలో భాగమే ఇది. దేశం మొత్తం గత దశాబ్దంలోనే కనిష్ఠ వర్షపాతం నమోదవడం ఈ సమస్యకు స్పష్టమైన సూచన. నాగార్జునసాగర్ వంటి కీలక జలాశయాలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో నిండలేదు. ప్రవాహాలు అస్థిరంగా ఉండటం వల్ల భవిష్యత్ నీటి లభ్యతపై స్పష్టత లేదు. ముఖ్యంగా సెప్టెంబర్‌అక్టోబర్‌లో వచ్చే ప్రవాహాలపై ఆధారపడే పరిస్థితి గతంలో ఉన్నా, ఇప్పుడు వర్షాల అస్థిరత కారణంగా ఆ నమ్మకం తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉన్నది. దక్షిణ భారత రాష్ట్రాల రిజర్వాయర్లు కేవలం సుమారు 50 శాతం సామర్థ్యంతోనే ఉండటం సమస్య తీవ్రతను తెలియజేస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కార్ అందుబాటులో ఉన్న ప్రాజెక్టులను పడావుపెట్టి, పెండింగ్ ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేయడం వల్ల సాగునీరు తగిన స్థాయిలో అందుబాటులోకి రావడం లేదు. భూగర్భ నీటిమట్టాలు భారీగా పడిపోతున్నాయి. మరోవైపు పంట పెట్టుబడుల సమస్య వేధిస్తున్నది. ఇవన్నీ వెరసి సాగును సంకటంలో పడేస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో ఆహార కొరత లేకపోయినప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల పెరుగుదల సమస్య మాత్రం తీవ్రంగానే ఉంటుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. బహిరంగ మార్కెట్లో ఈసరికే రూ.70 దాటిన బియ్యం ధరలు సెంచరీ కొడతాయనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మరోవైపు ఉల్లిగడ్డల ధరలు కూడా కిలో రూ.60 దాటిపోయాయి. ఇక కూరగాయలు, ఇతర సరుకుల ధరలు సామాన్యులకు మోయరాని భారంగా పరిణమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాబోయే రోజుల్లో ఆహార సమస్య తీవ్రరూపం దాల్చవచ్చని విదేశాంగమంత్రి చేసిన హెచ్చరిక ప్రాముఖ్యం సంతరించుకున్నది. ధరల సమస్య స్థానంలో తీవ్రమైన ఆహార కొరత ఎదురుకాకుండా చూడటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పెనుసవాల్‌గా ఉంటుంది. తక్షణం వ్యవసాయరంగ సమస్యలపై అవి సమన్వయంతో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఏది ఏమైనా ఈసారి ఎల్‌నినో సృష్టించిన ఈ పెను విపత్తును ముందుగా గ్రహించి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ గండం నుండి గట్టెక్కే పరిస్థితులు లేవని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## తిరుమల శ్రీవారి హుండీకి రికార్డు స్థాయి ఆదాయం

వచ్చినట్లు తిరుమల టిటిడి గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

జూలైలో అత్యధికంగా రూ.140.25 కోట్ల హుండీ ఆదాయం నమోదైంది. ఆగస్టులో రూ.137.44 కోట్లు, సెప్టెంబరులో రూ.126.41 కోట్లు, జూన్‌లో రూ.128.30 కోట్ల ఆదాయం వచ్చింది. సెప్టెంబరు 10న ఒక్కరోజే రూ.6.94 కోట్ల కానుకలు సమకూరాయి. ఇదిలా ఉండగా తిరుమలలో శ్రీవారి సర్వదర్శనానికి యాత్రికులు 8 గంటల సమయం వేచి ఉండాల్సి వస్తోంది. ప్రస్తుతం 10 కంపార్ట్‌మెంట్లలో యాత్రికులు దర్శనం కోసం వేచి ఉన్నారు. నిన్న 83,252 మంది యాత్రికులు శ్రీవారిని దర్శించుకున్నారు. హుండీ ద్వారా రూ.4.56 కోట్ల ఆదాయం సమకూరింది.

## మళ్లీ ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్

దీంతో మూడు నెలల తర్వాత మస్క్ సంపద మళ్లీ 13 అంకెల స్థాయికి చేరింది. జూన్‌లో స్పేస్‌ఎక్స్ రికార్డు స్థాయి ఐపీఓతో షేర్ల విలువ భారీగా పెరగడంతో మస్క్ తొలిసారిగా ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా నిలిచారు. అయితే ఆ తర్వాత కంపెనీ అధిక విలువపై ఆందోళనలు వ్యక్తం కావడంతో షేర్లు క్షీణించి ఆయన సంపద తగ్గింది. తాజాగా స్పేస్‌ఎక్స్, టెస్లా సంస్థలపై పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరగడంతో మస్క్ సంపదకు మళ్లీ రెక్కలొచ్చాయి. స్పేస్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటెలిజెన్స్ రంగాల్లో స్పేస్‌ఎక్స్‌కు మంచి అవకాశాలున్నాయని మోర్గాన్ స్టాన్లీ విశ్లేషకులు పేర్కొన్నారు. గత వారం టెస్లా మూడో త్రైమాసిక అమ్మకాలు కూడా అంచనాలను మించాయి. మస్క్ మొత్తం సంపదలో 98 శాతానికి పైగా స్పేస్‌ఎక్స్, టెస్లాలోని వాటాల నుంచే వస్తున్నట్లు బ్లూమ్‌బర్గ్ తెలిపింది.

## నైజీరియాలో సైనిక విమానం కూలి 32 మంది మృతి

సైనిక విమానం బెనిన్ సిటీ నుంచి లాగోస్‌కు సాధారణ మిషన్‌లో భాగంగా బయలుదేరింది. ఉదయం 8.13 గంటలకు విమానంతో ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లకు సంబంధాలు తెగిపోయాయి. అనంతరం గాలింపు చేపట్టగా ఒండో రాష్ట్రంలోని తీర ప్రాంత పట్టణం ఇగ్బోకొడా సమీపంలో విమాన శకలాలను గుర్తించారు. చిత్తడి నేలలో విమానం కూలిపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. స్థానికులు పడవల్లో వెళ్లి సహాయక బృందాలకు సహకరించారు. ప్రమాదానికి కారణం ఇంకా తెలియరాలేదు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధ్యక్షుడు టినుబు ఆదేశించారు.

## ప్రకృతితో అనుసంధానం ద్వారా ప్రజలకు

# అనుభూతి, గిరిజన యువతకు ఉపాధి

ఇది ప్రకృతి నియమం. రాష్ట్రంలో ఎకో టూరిజం పెరగడం వల్ల గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వెలిగోడు జంగిల్ సఫారీతో సరికొత్త అనుభూతులు లభిస్తాయి. మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ ద్వారా తూర్పు కనుమల అటవీ అందాలను, ప్రకృతి పరిమళలను ప్రజలకు చేరువ చేస్తాం. గిరిజన సంస్కృతిని ప్రజలకు తెలియజేసేందుకు ప్రయత్నిస్తాం. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయని సత్సంకల్పంతో పని చేస్తున్నాం. ప్రకృతిని ప్రేమించాలి.. భావితరాలకు బహుమతిగా ఇవ్వాలనేది మా సంకల్పం. దీనికి కట్టుబడి పనిచేస్తాం. దీనికి ప్రజలు తమవంతుగా సహకరించాలి" అన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ రూపొందించిన వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ట్రీ టాన్స్ లోకేషన్ మాన్యువల్ పుస్తకాలను ఉప ముఖ్యమంత్రివర్యులు



ఆవిష్కరించారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి కార్పొరేషన్ దేశంతోనే మొదటిసారి "ఈకోలిప్టస్ పల్ప్ ఉడ్ ప్లాంటేషన్" విభాగంలో అనుసరిస్తున్న సుస్థిర నిర్వహణ పద్ధతులకు గుర్తింపుగా సాధించిన ప్రమాణ్ సర్టిఫికేట్ ను డిప్యూటీ సీఎం గారి చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ కొణిదల నాగేంద్రబాబు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, అటవీ, పర్యావరణ శాఖ చీఫ్ సెక్రటరీ కాంతిలాల్ దండే, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ డాక్టర్ చలపతిరావు, అడిషనల్ పీసీసీఎఫ్ రాహుల్ పాండే, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, సీఈవో ఏపీ గ్రీన్ బీఎన్ఎన్ మూర్తి, అటవీశాఖ సలహాదారు మల్లికార్జునరావు, ఎకో టూరిజం ఈడీ నందిని సలారియా, అటవీశాఖ ఐటీ సలహాదారుల పి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య భక్తులకు పెద్దపీట

భక్తుల రాకపోకలు, దర్శన క్యూలైన్లలో సౌకర్యాలు, పార్కింగ్ ఏర్పాట్లు, వైద్య సేవలు, పారిశుధ్యం, కమాండ్ కంట్రోల్ కేంద్రం తదితర అంశాలపై రూపొందించిన సమగ్ర ప్రణాళికను వివరించారు. ప్రణాళికల విజయవంతానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ధర్మకర్తలమండలి సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. సమావేశం అనంతరం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మీడియాతో మాట్లాడారు. సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తూ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అత్యంత సంతృప్తికర దర్శనం లభించేలా, తాగునీరు, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలు, రవాణా తదితర అంశాల్లో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మూడు క్యూలైన్లలోనూ అన్ని రోజులపాటు ఉచిత దర్శనానికి అవకాశం కల్పిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈసారి రైల్వే సహకారంతో ఏడువేల మంది సామర్థ్యంతో మూడో హోల్డింగ్ ఏరియాను కూడా ఏర్పాటు చేశామని.. హోల్డింగ్ ఏరియాల్లో అన్న ప్రసాదాన్ని కూడా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. 24 గంటలూ సేవలందించే సమీకృత కమాండ్ కంట్రోల్ కేంద్రం (ఐసీసీసీ)అందుబాటులో ఉంటుందన్నారు. దసరా ఉత్సవాలతో పాటు సరస్ మేళా, విజయవాడ ఉత్సవ్ జరగనున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 14న గౌరవ రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో భద్రత, ఇతర అంశాల పరంగా ప్రత్యేక ఏర్పాట్లు చేపడుతున్నామని, అలాగే వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా దసరా ఉత్సవాలకు వచ్చే అవకాశం ఉన్నందున, వారి పర్యటనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి కుటుంబంతో కలిసి మూలా నక్షత్రం రోజున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని మంత్రి ఆనం




రామనారాయణరెడ్డి వెల్లడించారు. ఉత్సవాల నిర్వహణకు సమష్టిగా కృషిచేయనున్నట్లు పేర్కొన్నారు.

## దూసుకెళ్లిన స్టాక్ మార్కెట్..

మొదటి పేజీ తరువాయి

చమురు–గ్యాస్ షేర్లను కొనుగోలు చేశారు. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో సెషన్‌లోనూ లాభపడ్డాయి. సెన్సెక్స్ 685.34 పాయింట్లు పెరిగి 73,067.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 220.35 పాయింట్లు లాభపడి 22,776.10 వద్ద ముగిసింది. దీంతో నిఫ్టీ మరోసారి 22,750 మార్కును దాటింది.నిఫ్టీ 22,800 స్థాయిని నిలబెట్టుకుంటే 23,000 మార్కు దిశగా వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దిగువన 22,600 వద్ద తక్షణ మద్దతు ఉందని, ఆ తర్వాత 22,500 కీలక స్థాయిగా ఉంటుందని తెలిపారు. అమ్మకాల ఒత్తిడి క్రమంగా తగ్గుతోందని చెప్పారు.ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయంపై మార్కెట్ వర్గాలు ప్రధానంగా దృష్టి పెట్టాయి. వడ్డీ రేట్లు, నగదు లభ్యత, ఆర్థిక పరిస్థితులపై కేంద్ర బ్యాంకు వైఖరి ఎలా ఉంటుందన్నదానిపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఉన్నారు.నిఫ్టీలో ట్రెంట్, బీఎస్ఈ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఫార్మా, కెమికల్ షేర్లలో కొనుగోళ్లు ఎక్కువగా కనిపించాయి. నిఫ్టీ ఫార్మా సూచీ అత్యధికంగా లాభపడగా, కెమికల్ సూచీ తర్వాతి స్థానంలో నిలిచింది.విస్తృత మార్కెట్‌లోనూ కొనుగోళ్ల జోరు కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.08 శాతం పెరిగింది. స్మాల్‌క్యాప్ సూచీ 1.56 శాతం లాభపడింది. మరోవైపు ఐటీ షేర్లలో కొంత లాభాల స్వీకరణ జరిగింది. దీంతో నిఫ్టీ ఐటీ సూచీ రోజులో అత్యధికంగా నష్టపోయిన రంగంగా నిలిచింది. ముడి చమురు ధరలు తగ్గడం మార్కెట్‌కు కలిసొచ్చిందని నిపుణులు తెలిపారు. దేశీయ మార్కెట్లలో సానుకూల వాతావరణం ఉన్నా ప్రపంచ ఆర్థిక పరిస్థితుల ప్రభావం కొనసాగుతోందని పేర్కొన్నారు. సమీప కాలంలో మార్కెట్ ధోరణి సానుకూలంగానే ఉన్నా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు.

## రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ అరెస్టు

మొదటి పేజీ తరువాయి

రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా పలువురు ఎంపీలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ పరిణామంతో ఈసీ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ఉద్రిక్తత, హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఎంపీలను తరలిస్తోన్న బస్సును పలువురు కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో నేతలను కొద్దిదూరం తీసుకెళ్లిన తర్వాత పోలీసులు బస్సు నుంచి బయటకు పంపించారు. ప్రస్తుతం రాహుల్, ప్రియాంక ఆకాశవాణి భవన్ వద్ద ఉన్నారు. సమాజ్ వాదీ పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్ కూడా ఈ నిరసన ప్రాంతానికి వచ్చి విపక్షాల నిరసనకు మద్దతు తెలిపారు. ఇండియా కూటమి నేతలంతా 'ఓట్ చోర్' అని నినదించారు.

## స్థానిక సంస్థల్లో 34 శాతం బీసీ కోటా..

బీసీలంటే వైసీపీకి ఎందుకంత వ్యతిరేకత అని ప్రశ్నించారు. వారికి రిజర్వేషన్లు దక్కకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. 34 శాతం కోటాను పునరుద్ధరిస్తే బీసీలకు సుమారు 16,800 పదవులు దక్కుతాయని... ఇది రాజకీయ అంశం కాదని, సామాజిక న్యాయానికి సంబంధించిన విషయమని స్పష్టం చేశారు.

కొన్ని రాష్ట్రాలు బీసీ రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చే మార్గాలను అన్వేషిస్తున్నాయని, ప్రభుత్వం కూడా సమస్యను జఠిలం చేయకుండా పరిష్కారం కోసం చూస్తోందని వివరించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వం చట్టాన్ని సవరించకుండానే రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24 శాతానికి ఎందుకు తగ్గించిందని నిలదీశారు. దీనివల్ల వేలాది మంది బీసీ నేతలు పదవులు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. 1987లో టీడీపీనే బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించిందని, ఆ తర్వాత చంద్రబాబు హయాంలో దాన్ని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు.

### బీసీ రిజర్వేషన్ల భయంతోనే వైసీపీ కోర్టులకు వెళుతోంది

తమ కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి అందాయని, 'పల్లె పండుగ 3.0' కార్యక్రమం కింద గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని మండిపల్లి వివరించారు. గృహ నిర్మాణం, ఉద్యానవన రంగాల



అభివృద్ధికి కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి పార్టీలు పూర్తి సన్నద్ధంగా ఉన్నాయని, ప్రజల మద్దతుతో వార్డు స్థాయి నుంచి మేయర్ పదవి వరకు నిర్ణయాత్మక విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## 6 నెలల్లో మరో 4,400 ఆయుష్మాన్

# ఆరోగ్య మందిరాల కొత్త భవన నిర్మాణాల పూర్తి

భవన నిర్మాణ పనులు పంచాయతీరాజ్ శాఖ ద్వారా కొనసాగుతున్నాయని చెప్పారు.

గ్రామం నుంచి పట్టణానికి వెళ్లి వైద్యం పొందాల్సిన అవసరం లేకుండా వైద్య సేవలనే గ్రామానికి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ లో ఒకేసారి 267 నూతన ఆరోగ్య భవనాలను ప్రారంభించడం అరుదైన ఘట్టంగా నిలిచింది. గత ప్రభుత్వ నిర్వాకంతో అసంపూర్తిగా నిలిచిపోయిన భవనాలతోపాటు కొత్తగా చేపట్టిన నిర్మాణాలు కలిపి మొత్తం 4,400కు పైగా విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను పూర్తి చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని మంత్రి తెలిపారు. ఇందుకోసం వివిధ పథకాల కింద రూ.1,128.02 కోట్లు కేటాయించినట్లు చెప్పారు. నిర్మాణ పనులు ఆలస్యం కావడంతో వ్యయం కూడా పెరిగిందని తెలిపారు. గతంలో ఒక్కో ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి సుమారు రూ.17.50 లక్షలు ఖర్చు కాగా, ప్రస్తుతం జాతీయ ఆరోగ్య మిషన్ ద్వారా ఒక్కో కేంద్రానికి సుమారు రూ.36 లక్షల వరకు కేటాయిస్తున్నామని వివరించారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మౌలిక వసతుల పథకం కింద మరో సుమారు 700 కేంద్రాలను ఒక్కో కేంద్రానికి రూ.55 లక్షల చొప్పున అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ప్రతి 5 వేల జనాభాకు ఒకటి చొప్పున ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి కేంద్రంలో 14 రకాల వైద్య పరీక్షలు, 105 రకాల మందులు, 71 రకాల వైద్య పరికరాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. బీపీ, మధుమేహం, మాతా శిశు ఆరోగ్యం, కంటి, నోటి ఆరోగ్యం, వృద్ధుల ఆరోగ్యం, అంటువ్యాధులను ముందుగానే గుర్తించేలా పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అవసరమైన వారికి ఉన్నత వైద్య సేవలకు పంపించడంతోపాటు, దూర వైద్య సేవల ద్వారా నిపుణుల సలహాలు అందించే విధానాన్ని బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ప్రతి వ్యక్తి ఆరోగ్య వివరాలను డిజిటల్‌గా నమోదు చేసి, భవిష్యత్తులో అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులోకి



తీసుకురావడానికి 'సంజీవని' విధానాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రతి వ్యక్తికి ప్రత్యేక ఆరోగ్య గుర్తింపు సంఖ్యను కేటాయించి, వైద్య పరీక్షలు, మందులు, వైద్యుల సలహాలు, ఆసుపత్రుల్లో పొందిన చికిత్స వివరాలను భద్రపరిచే విధానం తీసుకొస్తున్నామని చెప్పారు. దాదాపు 2,500 మంది సమన్వయకర్తల ద్వారా సేవలను ప్రజలకు చేరువ చేస్తామని, దూర వైద్యం, వైద్యుల సలహాలు, ఆసుపత్రి అపాయింట్‌మెంట్ వంటి సేవలను కూడా అనుసంధానం చేస్తామని తెలిపారు. జనవరి 1 నుంచి ఈ సేవలను ప్రారంభించే లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. మారుమూల గ్రామాలకు వైద్య సేవలను తీసుకెళ్లేందుకు 930 మొబైల్ ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఒక్కో వాహనంలో 41 రకాల పరీక్షలు నిర్వహించే సదుపాయంతోపాటు, సుమారు రూ.10 లక్షల విలువైన ఆటో అనలైజర్ పరికరం ఉంటుందని చెప్పారు. ఈ వాహనాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి గ్రామాలను సందర్శించి వైద్య పరీక్షలు నిర్వహిస్తాయని తెలిపారు. సాధారణంగా రూ.3 వేల నుంచి రూ.5 వేల వరకు ఖర్చయ్యే కొన్ని పరీక్షలను ఉచితంగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే గుర్తించి నివారించడానికే ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు. అధిక రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధులను తొలిదశలో గుర్తించి చికిత్స అందిస్తే భవిష్యత్తులో మూత్రపిండాలు, గుండె వంటి తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్‌లలో వైద్య సేవల నాణ్యతను పెంచేందుకు జాతీయ నాణ్యతా హామీ ప్రమాణాల గుర్తింపు కోసం చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. 2024--25లో 752, 2025--26లో 892 కేంద్రాలు గుర్తింపు పొందాయని చెప్పారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,644 విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు ఈ గుర్తింపు లభించిందని వివరించారు. గ్రామస్థాయిలో ఆరోగ్య సేవలు అందించడంలో మధ్యస్థాయి ఆరోగ్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రజలు వారి సేవలను గౌరవించాలని, ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామీణ ఆరోగ్య సేవలు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు. గుడివాడ నియోజకవర్గంలో 41 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, మూడు బ్లాక్ ప్రజారోగ్య యూనిట్లు, ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వీటి ద్వారా నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని చెప్పారు. గ్రామానికే వైద్యం తీసుకెళ్లి, ముందస్తు పరీక్షలు, సకాలంలో చికిత్స ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఆర్థిక రంగం అనుకూలంగా లేనప్పటికీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా స్త్రీ శక్తి బట్టి పథకాలను అమలు చేస్తున్నారని ప్రశంసించారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా ప్రభుత్వాసుపత్రుల్లో ఓపి సేవలు పెరిగాయని చెప్పారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి వీర పాండ్యన్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ చక్రధర్ బాబు, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, పలుగురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# దుర్గా నాగేశ్వర స్వామి కృపతో ప్రకృతి కరుణించాలి

❖ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ❖ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరుణ అనుగ్రహం కోసం వరుణ జపం, వరుణ హోమం



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

దుర్గా నాగేశ్వర స్వామి కృపతో ప్రకృతి కరుణించాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. మంగళవారం మోపిదేవి మండలం పెద్దకళ్ళేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుర్గా పార్వతీ సమేత నాగేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరుణ అనుగ్రహం కోసం వరుణ జపం, వరుణ హోమం నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు తొలగి సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకళ్యాణార్థం వరుణ దేవుని అనుగ్రహం కోసం స్వామి వారి మూలవిరాట్టుకు సహస్ర ఘటాభి షేకం నిర్వ హించారు. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే విచ్చేసి వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకంలో పాల్గొని వరుణుని కరుణ కోసం ప్రార్ధించారు.



దేవస్థానంలో అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల కార్యనిర్వహణాధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఆయనను ఘనంగా సత్కరించారు. వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పీఏసీఎస్ చైర్మన్ అరజా రాధిక, లయన్స్ క్లబ్ అధ్యక్షులు గొర్రెపాటి రమేష్ చంద్ర బాబు, ఏఎంసీ డైరెక్టర్ మెరకనపల్లి నరేష్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడు కేతరాజు శ్రీనివాసరావు, జనసేన పార్టీ నాయకులు గోళ్ళ శ్రీనివాస రావు, అరజా కిరణ్ కాంత్, బాదర్ల లోలాక్షు నాయుడు, గోళ్ళ వెంకటేశ్వరరావు, అరజా చలపతి, గుమ్మడి నరసింహారావు, టీడీపీ నాయకు లు గొర్రెపాటి దుర్గా నాగేశ్వరరావు, అరజా జ్ఞాన సుందరరావు (చంటి), జనసైనికులు మేడిశెట్టి పవన్, యర్రంశెట్టి హరీష్, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్లు వ్యక్తిగత విమర్శలు చేయడం దుర్మార్గం

## - కామరాజ్ హరీష్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు చేపట్టిన శాంతియుత పర్యటనను అడ్డుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ తీవ్రంగా ఖండిచారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సింబల్‌పై ప్రజల ఓట్లతో గెలిచిన మాజీ కార్పొరేటర్లు నేడు అదే పార్టీ నాయకులపై, ముఖ్యంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పై వ్యక్తిగత విమర్శలు చేయడం విచారకరం అని అన్నారు.ప్రజలు ఇచ్చిన పదవి,గుర్తింపు వైఎస్సార్‌సీపీ వల్లే వచ్చిందనే విషయాన్ని వారు మరచి పోకూడదన్నారు.ప్రజా సమస్యలపై పర్యటిస్తున్న నాయకులను అడ్డుకోవడం చేతకాక వ్యక్తిగత ఆరోపణలు, అవాకులు–చవాకులు పేలడం ద్వారా అసలు సమస్యలను పక్కదారి పట్టించాలని చూస్తు న్నారన్నారు. ప్రజల సమస్యలకు సమాధానం చెప్పకుండా. ప్రతిపక్ష నాయకులపై విమర్శలు చేయ డం కూటమి ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నమే అని అన్నారు.వెలంపల్లి శ్రీనివాసరావు విజయ వాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ,ప్రజలకు అందు బాటులో ఉంటున్న నాయకుడు.ఆయన ప్రజా పర్యటనలకు వస్తున్న స్పందనను చూసి భయ పడే వారు అడ్డంకులు సృష్టించడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని హితువు పలికారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను, నాయకులను అడ్డుకున్నంత మాత్రాన ప్రజల గొంతును అడ్డుకోలేరన్నారు.వ్యక్తిగత విమర్శలు చేసినంత మాత్రాన ప్రజా సమస్యలు కనుమరుగు కావన్నారు.ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం వైఎస్సార్‌సీపీ బాధ్యతగా కొనసాగుతుం దన్నారు. వైఎస్సార్‌సీపీ సింబల్‌పై గెలిచి పదవులు అనుభవించిన వారు పార్టీ నాయకత్వంపై విమర్శలు చేసే ముందు తమ రాజకీయ ప్రస్థానాన్ని ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారు.. సమయం వచ్చినప్పుడు ప్రజలే తగిన సమాధానం చెబుతారన్నారు.శాంతియుత పర్యటనలను అడ్డుకోవడం,వ్యక్తిగత విమర్శలకు దిగడం మానుకోవాలని ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా స్పందించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేస్తోందన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి ప్రతినిధి : పంచాయతీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ కృష్ణా జిల్లా అధ్యక్షుడు జి. గోపిచంద్ జిల్లా పంచాయతీ అధికారిని కోరారు.ఈ మేరకు మంగళవారం సంస్థ ప్రతినిధులతో కలిసి జిల్లా పంచాయతీ అధికారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఒకే కేడర్‌లో పదోన్నతి లేకుండా ఆరు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న అర్హత కలిగిన పంచాయతీ కార్యదర్శులు ఐదు, ఆరు తరగతుల వారికి ప్రభుత్వం మంజూరు చేసిన స్వయంచాలక వేతన పురోగతి పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.పునర్వర్గీకరణలో భాగంగా పంచాయతీ అభివృద్ధి అధికారి మూడో తరగతి ఉద్యోగుల సంఖ్యను పంచాయతీరాజ్ శాఖలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 60 ప్రకారం పంచాయతీ అభివృద్ధి అధికారి మూడో తరగతి ఉద్యోగులకు రూ.28,280 వేతన శ్రేణి వర్తించేలా ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.సంఘం తరఫున సమర్పించిన వినతిపత్రాలపై జిల్లా పంచాయతీ అధికారి స్పందిస్తూ, స్వయంచాలక వేతన పురోగతి పథకం అమలుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేడర్ సంఖ్య, వేతన శ్రేణికి సంబంధించిన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టాభి భవనం లో అభినందన సభ



మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి ప్రతినిధి : మచిలీపట్నం పరిధిలోని మాచవరం, వలందపాలెం, ఆనందపేట, ఇనుగుదురుపేట ప్రాంతాలకు చెందిన జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. అక్టోబ ర్ 3న విజయవాడలోని కాంగ్రెస్ రాష్ట్ర కార్యాలయంలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డి ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్ షర్మిలారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్‌లోకి సాద రంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీలో నూతనంగా చేరిన నాయకులకు మచిలీపట్నం నగర కాంగ్రె స్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ మతీన్, రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్ శొంఠి నాగరాజు ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని పట్టాభి భవన్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన నాయకులను కండువాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీ పట్నం నగరంలోని 60 డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ తరఫున కార్పొరేటర్ అభ్యర్థులను పోటీకి దింపుతా మని నాయకులు తెలిపారు. అలాగే మేయర్ పదవికి రిజర్వేషన్‌కు అనుగుణంగా బలమైన అభ్యర్థిని బరిలోకి దింపుతామని పేర్కొన్నారు. నగరంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో షేక్ చిన్న బాజీ, ఎండీ హమీద్, పుప్పాల సాయి, షేక్ రబ్బాని, నాడ మాధవరావు, ఎండీ బాజీ తదిత రులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మచిలీపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు రజియా సుల్తానా, షేక్ అయ్యూబ్, అఖ్తర్ జమాని బేగం, జన్ను వెంకటేశ్వరరావు, నల్లబోలు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి

## ఎంపీ వల్లభనేని బాలశౌరి

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

మచిలీపట్నంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం జాతీయ రహదారుల శాఖ అధికారులతో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న వివిధ రహదారి నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. ముఖ్యంగా గుడివాడ ఫ్లైఓవర్ నిర్మాణం, గుడివాడ పట్టణంలోని రహదారి పనులు, నందివాడ మండలం పుట్టంగుంట వద్ద బుడమేరు వాగుపై నిర్మించనున్న వంతెన తదితర పనులపై అధికారులతో చర్చించారు.పనుల ప్రస్తుత స్థితిగతులు, ఎదురవుతున్న సమస్యలు, పనుల పూర్తికి తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు ఎంపీ సూచించారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు.

# కేసుల సత్వర పరిష్కారం కోసమే మీడియేషన్ సెంటర్లు

## కృష్ణా జిల్లా జడ్జి డాక్టర్ సి.యామిని




మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి:

దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న సివిల్ క్రిమినల్ కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు మీడియేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అన్నారు. మంగళవారం కృష్ణ జిల్లా,ఎన్టీఆర్ జిల్లాలోని 13 బార్ అసోసియేషన్ లు కి చెందిన 98 మంది సుప్రీంకోర్టు శిక్షణ పొందిన మీడియేటర్లకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి యామిని మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన న్యాయవాదులు కూడా మీడియేటర్స్ గా పనిచేయటం సంతోషదాయకమని అన్నారు. కేసులు పరిష్కారం మీడియేషన్ ద్వారా పరిష్కారం చేసుకుంటే ఇరువర్గాలకు సమయము, డబ్బు ఆదా అవుతుందని, భవిష్యత్తులో ఏ విధమైన లిటిగేషన్ ఉండదని అన్నారు. శాంతియుత వాతావరణంలో శిక్షణ పొందిన మీడియేటర్లు రెండు జిల్లాలలో కేసులు పరిష్కారం చేస్తున్నారని ఆమె తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న అన్ని సివిల్ కేసులు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను మీడియేషన్ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. కృష్ణా జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ 1976లో ఉన్న న్యాయ వ్యవస్థ వేరని,ప్రస్తుతం భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేర్పులు వలన కేసులు పరిష్కారానికి ఈ సమయం పడుతుందని అన్నారు. జనాభాతో పాటు లిటిగేషన్ కూడా పెరుగుతుందని అన్నారు. కాబట్టి మీడియేషన్ పై కక్షిదారులు దృష్టి సారించాలని న్యాయవాదులు సహకరించినట్లయితే అనేక కేసులు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ప్రజలకు రాజ్యాంగంపై నమ్మకం పెరుగుతుందని న్యాయ వ్యవస్థ పై దేశ ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకాన్ని పెంచవలసిన బాధ్యత న్యాయమూర్తులు న్యాయవాదులపై ఉందని అన్నారు. మీడియేషన్ ద్వారా కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరిస్తే న్యాయ వ్యవస్థ పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. తమిళనాడు చెందిన ప్రముఖ సీనియర్ మీడియేటర్ శ్రీమతి సుదర్శన్ సుందర్ ఈ ఒకరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి మీడియేషన్ లోని మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడ బార్ అసోసియేషన్ నుండి 48 మంది మిడియేటర్లు న్యాయవాదులు ఇతర బార్ అసోసియేషన్ నుండి 50 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. వరలక్ష్మి,అదనపు జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేశ్వర్లు,పెర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఓ. వి. నాగేశ్వరరావు,,సీనియర్ సివిల్ జడ్జి కె.వి.సి.హిమబిందు జూనియర్ సివిల్ జడ్జిలు మహమ్మద్ రహమతుల్లా, పి. సాయి సుధా, జే.బీ.టీ. సుందరి దేవి,మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హజ్రతయ్య గుప్తా, గుడివాడ బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి చెన్నూరి వెంకటరమణ, విజయవాడ బార్ అసోసియేషన్ మహిళ కార్యదర్శి ఇసంశెట్టి ఉషా జ్యోతి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.





# స్వచ్ఛ అంబాసిడర్ జయలక్ష్మికి విక్కుర్తి ఘన సత్కారం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

రాష్ట్ర స్థాయి స్వచ్ఛ అవార్డుల్లో స్వచ్ఛ అంబాసిడర్ అవార్డును దక్కించుకున్న చల్లపల్లి పంచాయతీ పారిశుధ్య కార్మికురాలు జయలక్ష్మి మంగళవారం అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ విక్కుర్తి శ్రీనివాసరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.విజయవాడలో జరిగిన స్వచ్ఛ అవార్డుల ప్రదానోత్సవంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేదికపై పారిశుధ్య కార్మికురాలు జయలక్ష్మిని తన పక్కనే కూర్చోబెట్టుకుని ప్రత్యేకంగా అభినందించడం, అనంతరం అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విక్కుర్తి శ్రీనివాసరావు ఆమెను దుశ్శాలువాతో కప్పి, చీరను బహుకరించి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ, స్వచ్ఛ అవార్డుల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వేదికపై తనను ప్రక్కన కూర్చోబెట్టుకుని గౌరవించడం జీవితంలో మర్చిపోలేని మధురానుభూతిని ఇచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను పారిశుధ్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్లు, ప్రజాప్రతినిధుల సహకారంతో పరిశుభ్రంగా మార్చగలిగామని వివరించారు.

# డిప్యూటీ కమిషనరుకు ఎమ్మెల్యే సన్మానం




ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

మోపిదేవి పుణ్యక్షేత్రం స్వచ్ఛ ఆంధ్ర అవార్డు అందుకోవటం అభినందనీయం అని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. దేవాదాయ శాఖ డి ప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టే ట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామవరప్రసాదరావు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కృష్ణాజిల్లా -2026 ఉత్తమ అవార్డు అందు కున్న సందర్భంగా మంగళవారం పెదకళ్లేపల్లి దేవస్థానంలో ఆయనను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మోపిదేవి దేవస్థానం దినదినాభివృద్ధి సాధిస్తున్న నేపథ్యంలో దేవస్థానానికి వస్తున్న వేలాది భక్తులకు స్వచ్ఛమైన వాతావరణం, పరిసరాలు ఏర్పాటు చేస్తూ భక్తులకు సౌకర్యవంతమైన దర్శనభాగ్యం కలిగించి ప్రభుత్వం ద్వారా అవార్డు అందుకోవ టం శుభ పరిణామం అన్నారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు డిప్యూటీ కమిషనరుకు అభినందనలు తెలిపారు.

# బీఎల్సీ పథకం మళ్లీ అందుబాటులోకి వచ్చింది

ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు బీఎల్‌సీ పథకం ద్వారా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు.స్థానిక64వ డివిజన్ కండ్రికలో బిఎల్సీ స్కీం పథకం ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే బొండా ఉమా శుభాకాంక్షలు తెలియజేశారు.టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో, తాను ఎమ్మెల్యేగా విజయం సాధించిన అనంతరం మరోసారి బీఎల్‌సీ పథకం అందుబాటులోకి వచ్చిందన్నారు.

ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్నామనడానికి బీఎల్‌సీ పథకం అమలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విమర్శించిందని, అయితే ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే హామీల అమలుకు శ్రీకారం చుట్టామని చెప్పారు.ముఖ్యంగా వృద్ధులు, వితంతువులకు పెంచిన పింఛన్‌ను అమలు చేసి, సామాజిక భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమ మే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం పనిచేస్తోందని బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు కె. రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాబు,పొన్నంగిరి శేషగిరి రావు, వింజమూరి సతీష్ టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.



## పార్లమెంటు సభ్యుల పనితీరులో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌కు 4వ,స్థానం.

### పులి శ్రీరాములు హర్షం.



ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా

ప్రముఖ సర్వే సంస్థ 'రైజ్' ఆంధ్రప్రదేశ్ పొలిటికల్ ఎక్స్-రే 2026 రాష్ట్రం లోని పార్లమెంట్ సభ్యుల పనితీరు ఆధారంగా ఇచ్చిన ర్యాంకింగ్స్ లో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 4వ, స్థానం సాధించటం పట్ల కేంద్ర మానవ వనరులమంత్రిత్వ శాఖ, జనశిక్షణ సంస్థాన్ మాజీ డైరెక్టర్ పులి శ్రీరాములు హర్షం ప్రకటించారు. ఏలూరు ఎంపీగా విజయం సాధించిన వెంటనే తన కార్యచరణతో ప్రణాళిక బద్ధంగా ఏలూరులో వందే భారత్ రైలు నిలుపుదల చేయడంలో ప్రత్యేక స్థానం ఎంపీ పుట్టా మహేష్ సంపాదించుకున్నారన్నారు. పొగాకు, కోకో, పామాయిల్ రైతుల సంక్షేమానికి ఎనలేని కృషి చేస్తున్న ఘనత దక్కిందన్నారు. కొల్లేరు ప్రజలకు అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా పులి శ్రీరాములు కొనియాడారు.

## ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్యేకు వినతి



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయడంతో పాటు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు.మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యూనియన్ నాయకులు లోకేశ్వరి,నవ్యరాణి,దేవి సమస్యలను వివరించారు.ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, సెలవులు, గ్రాట్యూటీ, యూనిఫాం,నాణ్యమైన మొబైల్స్,దహన సంస్కార ఖర్చులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఇస్సాకు,సునీత,సువర్ణ, మురళి,గీతాభవాని, విజయ,కమల పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసి, పాడిపంటలు సమృద్ధి గా పండాలని ఆకాంక్షిస్తూ కూటమి ప్రభుత్వం అన్ని దేవాలయాల్లో వరుణ యాగాలు నిర్వహి స్తోందని టీడీపీ జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఏలూరు ఆర్ఆర్ పేటలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన వరుణ యాగంలో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిథిగా పాల్గొని మహా పూర్ణాహుతి సమర్పించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రైతుల సంక్షేమం,రాష్ట్ర సుభిక్షం కోసం వరుణ దేవుని అనుగ్రహం కలగాలని, విస్తారంగా వర్షాలు కురవాలని శ్రీవారిని ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో ఈడా ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఆలయ చైర్మన్ పాలడుగు వెంకట రమాదేవి, ధర్మకర్తలు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఏలూరు జిల్లాలో రూ.50 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లు రికవరీ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో ఏలూరు జిల్లా సైబర్ సెల్ పోలీసులు మరోసారి ప్రతిభ చాటారు.జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్,ఐపీఎస్ ఆదేశాల మేరకు సైబర్ సెల్ ఇన్‌స్పెక్టర్ దాసు, సిబ్బంది సెప్టెంబర్ నెలలో 200 మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు. వీటి విలువ సుమారు రూ.50 లక్షలు కాగా,ఫోన్లను సంబంధిత బాధితులకు పోలీసులు అందజేశారు. ఇప్పటివరకు ఏలూరు జిల్లా పోలీసులు మొత్తం 4,563 మొబైల్ ఫోన్లను రికవరీ చేయగా, వాటి విలువ సుమారు రూ.11.40 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.మొబైల్ పోగొట్టుకున్న వారు వెంటనే CEIR పోర్టల్ ద్వారా లేదా సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న ఫోన్లను త్వరగా గుర్తించి బాధితులకు అందించేందుకు పోలీసు శాఖ కృషి చేస్తోందని ఎస్పీ తెలిపారు.

## విలేకరిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుగత శివ

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు



డి.పట్టా భూముల్లో అక్రమ తవ్వకాలు, నిర్మాణాలపై వార్తా కవరేజ్‌కు వెళ్లిన ప్రజాశక్తి విలేకరి సిగిరెడ్డి రమేష్‌పై దాడికి పాల్పడిన నిందితులపై పోలీసులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది బుగత శివ డిమాండ్ చేశారు.దాడిలో గాయపడి ప్రత్తిపాడులోని దేవార్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విలేకరి రమేష్‌ను బుగత శివ పరామర్శించారు. వైద్యులను అడిగి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, రమేష్‌కు ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకురావడానికి విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుపై దాడి చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లేనని అన్నారు. విధి నిర్వహణలో ఉన్న విలేకరిపై భౌతిక దాడికి పాల్పడటం హేయమైన చర్యగా పేర్కొన్నారు. నిందితులను వెంటనే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను కోరారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బుగత శివ పేర్కొన్నారు.

# ఏలూరు జిల్లాలో మరోసారి ప్రతిభ చాటిన సైబర్ సెల్ పోలీసులు

## నెల రోజుల వ్యవధిలో రూ.50 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లు రికవరీ.

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఏలూరు జిల్లాలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో జిల్లా పోలీసులు మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాల మేరకు, ఏలూరు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ దాసు, సిబ్బంది జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాల చేత పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు.సెప్టెంబర ఒక్క నెలలోనే ఏలూరు జిల్లా పోలీసులు మొత్తం 200 మొబైల్ ఫోన్లను విజయవంతంగా రికవరీ చేశారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ. 50,00,000/- ఉంటుంది. ఈ రికవరీ చేసిన ఫోన్లను సంబంధిత బాధితులకు పోలీసు అధికారులు అందజేశారు.ఏలూరు జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు మొత్తం 4,563 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. రికవరీ చేసిన ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ. 11,40,75,000/- ఉంటుందని అధికారులు వెల్లడించారు.

**పోలీస్ శాఖ సూచనలు:**

మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీస్



శాఖ భరోసానిచ్చింది.బాధితులు వెంటనే "సి ఈ ఐ ఆర్" పోర్టల్ ద్వారా లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి ఫిర్యాదు నమోదు చేయాలని కోరారు.ప్రజలు అందించే ఫిర్యాదుల ఆధారంగా, అత ధునిక సాంకేతిక



పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న ఫోన్లను వీలైనంత త్వరగా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించేందుకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ తెలిపారు.

## ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి పత్రాలు సమర్పించిన ఆశా, అంగన్వాడీ, విభిజి రామ్‌జీ ఉద్యోగులు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విభిజి రామ్‌జీకి సంబంధించిన ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించి, తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ మంగళవారం బుట్రింకలపాడులోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏకరూపెడుతూ ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు, ఉద్యోగ పరమైన ఇబ్బందులు, వేతనాలు, విధి నిర్వహణకు సంబంధించిన అంశాలు తదితర విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలను సమర్పించారు.ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సానుకూలంగా విని, వారి



సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, విభిజి రామ్‌జీకి సంబంధించిన ఉద్యోగులు ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో కీలకమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని,



ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు సేవలందించే సిబ్బందికి అవసరమైన సహకారం, భరోసా అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ఉద్యోగులు సమర్పించిన వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా వరుణజపం, జలాభిషేకం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్శ్రీ కే రామచంద్ర మోహన్ ఆదేశముల మేరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం పాలకొల్లు పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో వరుణ జపం, జలాభిషేకాలు జరిగినవి. దేవస్థానం చైర్మన్ మీసాల రామచంద్రరావు మరియు ధర్మకర్తల మండలి సభ్యులు, అభిషేక పండితులు బమ్మిడిపాటి వెంకన్న మరియు మద్దూరి సూరిబాబు ,ప్రధాన అర్చకులు కిష్టప్ప, అనిల్, వీరబాబు సుమారుగా 500 మంది భక్తులు పాల్గొన్నారు.శ్రీ స్వామివారి సేవలో రాపాక శ్రీనివాసరావు కార్య నిర్వహణ అధికారి, సూపర్డెంట్ వాసు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన మహిళ భూమి కబ్జాపై ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు

ప్రజా భూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

గిరిజన మహిళకు చెందిన భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నారంటూ బాధితురాలు ఏపీ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన ఘటన కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం ఆవెల్తి గ్రామంలో వెలుగులోకి వచ్చింది.ఆవెల్తి గ్రామానికి చెందిన గోము కొండమ్మ, మల్లయ్య దంపతులు కొండరెడ్డి గిరిజన సామాజిక వర్గానికి చెందినవారు. కుటుంబ అవసరాల నిమిత్తం తమకు ఉన్న నాలుగు ఎకరాల భూమిలో రెండు ఎకరాలను విక్రయించేందుకు స్థానికంగా భూముల కొనుగోలు, విక్రయ వ్యవహారాలు



నిర్వహించే కూసుమంచి రమేష్, గంద్రోజు నాని తదితరులను సంప్రదించినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ క్రమంలో కాకినాడకు చెందిన తుమ్మలపల్లి వీరభద్రరావుకు సుమారు 1.98 ఎకరాల భూమిని విక్రయించినట్లు పేర్కొన్నారు. అయితే తమకు మిగిలి ఉన్న మరో రెండు ఎకరాలతో కలిపి మొత్తం నాలుగు ఎకరాల భూమి తమకు తెలియకుండానే ఇతరుల చేతుల్లోకి వెళ్లినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.భూమి వ్యవహారంలో మోసపోయామని తెలుసుకున్న గోము కొండమ్మ, ఆమె కుమార్తె గోము సింహాద్రి ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనుల భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయాలని వారు ఎస్టీ కమిషన్‌ను కోరారు.తమ భూమిని తిరిగి ఇప్పించి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గోము కొండమ్మ కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## పల్లె పండుగ 3.0తో గ్రామీణ వికాసం

### రాయన్నపాలెంలో రూ.1.40 కోట్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

పెదవేగి మండలం రాయన్నపాలెం గ్రామంలో రూ.1.40 కోట్ల వ్యయంతో చేపట్టనున్న నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ శంకుస్థాపన చేశారు.పల్లె పండుగ 3.0లో భాగంగా రాయన్నపాలెం రోడ్డు సెంటర్ నుంచి కొత్త రాయన్నపాలెం మీదుగా రాట్నాలమ్మ తల్లి ఆలయం వరకు ఈ రహదారిని నిర్మించనున్నారు.ఈ సందర్భంగా పనులను నాణ్యతా ప్రమాణాలతో, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.అనంతరం పెదవేగి మండలానికి చెందిన పలువురు బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అంద జేశారు. పల్లెల సమగ్ర అభివృద్ధి,పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.కార్యక్ర మంలో టీడీపీ నాయకులు,అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,గ్రామ స్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి.. సమృద్ధిగా వర్షాలు కురవాలి

### మందేశ్వరస్వామి ఆలయంలో వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రాష్ట్రవ్యాప్తంగా సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ మందపల్లి గ్రామంలోని శ్రీ మందేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకం ఘనంగా నిర్వహించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ, నవగ్రహాల్లో అత్యంత శక్తివంతమైన శనైస్వరస్వామి ప్రతిష్ఠించిన పవిత్ర మందేశ్వరస్వామి సన్నిధిలో వరుణ యాగం, సహస్ర ఘటాభిషేకం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని వరుణదేవుడిని ప్రార్థించిన



ట్లు తెలిపారు. అష్టదిక్పాలకుల్లో పశ్చిమ దిక్కుకు అధిపతిగా భావించే వరుణదేవుడి అనుగ్రహం కోసం వేద మంత్రోచ్చారణలతో యాగాన్ని నిర్వహించినట్లు చెప్పారు. వేద శ్లోకాలను పదివేల సార్లు పఠిస్తూ, సహస్ర ఘటాలతో అభిషేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పూర్వకాలంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి దుర్భిక్షం నెలకొన్న సమయంలో రాజులు, ఋషులు వరుణ యాగాలను నిర్వహించేవారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. యాగ ఫలితంగా వర్షాలు కురిసి ప్రజలకు ఉపశమనం కలిగేదని తెలిపారు. ప్రస్తుతం నిర్వహించిన వరుణ యాగం ఫలితంగా రాష్ట్రంలోనూ, ముఖ్యంగా మన ప్రాంతంలోనూ సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు కళకళలాడాలని ఆకాంక్షించారు. వరుణదేవుడి అనుగ్రహంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ప్రార్థించారు.

## బయట మార్కెట్ కంటే మీ మార్ట్లో తక్కువ ధరలకే నిత్యవసర సరుకులు

### మండల్ టిడిపి అధ్యక్షులు రజిని కుమార్

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

బయట మార్కెట్ కంటే తక్కువ ధరలకే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన మీ మార్టు దుకాణాల్లో తెల్ల రేషన్ కార్డు దారులకు 63 రకాల నిత్యవసర సరుకులు అందుబాటులో ఉంటాయని మండల టిడిపి అధ్యక్షుడు పాముల రజనీ కుమార్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా గవరపేట గ్రామంలో రేషన్ షాపు డీలర్ ఆధ్వర్యంలో నడిచే మీ మార్ట్ దుకాణాన్ని తాసిల్దార్ వై డి కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రజిని కుమార్ మాట్లాడారు. ఏపీ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం వి మురళి మాట్లాడుతూ తక్కువ ధరలకే మీ మార్ట్ దుకాణాల్లో దొరికే రేషన్ సరుకులు కొనుగోలు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత తులా రామ లింగేశ్వరరావు,టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ ఎల్లపు లోకేశ్వరరావు, డీలర్ల సంఘ నేత మండెల బాబు రాజేంద్రప్రసాద్, డీలర్ ఎల్లపు జయ



లక్ష్మి, వెంకట సత్యనారాయణ, కలిదిండి రామ చంద్ర రాజు, సెగ సత్యనారాయణ, వీరభద్రం, ఎల్లపు శ్రీనివాస్, దాడి వీరబాబు, ఆదినారాయణ, ధార వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనంపై కేసు నమోదు

ప్రజా భూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు సొమ్ము చేసుకుని జేబులు నింపుకుంటున్నారు. పేదల దగ్గర నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేసి వివిధ మార్గాల ద్వారా తరలించే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతూనే ఉంది.అనేకమంది అక్రమార్కులు ఈ రేషన్ మాఫియాని నడిపిస్తున్నారు. ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతాల్లో అధికారులు దాడులు నిర్వహించి కేసులు కట్టిన ప్రయోజనం శూన్యంగానే ఉంది. ప్రతిరోజు రేషన్ బియ్యం మాఫియా కొత్త కొత్త మార్గాల ద్వారా వ్యాపార లావాదేవీలను సాగిస్తూనే ఉన్నారు. తాజాగా ఏలూరు జిల్లా దెందులూరు మండలం, దెందులూరు సమీపంలో 16వ నెంబర్ జాతీయ రహదారిపై ఏలూరు విజిలెన్స్, దెందులూరు సి ఎస్ డి టి గ్రామ రెవెన్యూ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు 16వ నెంబర్ జాతీయ రహదారిపై వస్తున్న ఒక వాహనాన్ని ఆపి తనిఖీలు నిర్వహించగా అందులో పేదల కందాల్సిన రేషన్ బియ్యం పక్క దారి పడుతున్న వైనం బయటపడింది. పెదవేగి మండలానికి చెందిన ఉమ్మె దుర్గారావు అనే వ్యక్తి ప్రభుత్వ వారి పేదలకు ఉచితముగా ఇచ్చిన రేషన్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్రమ రవాణా ఏపీ 39 యూ జెడ్ 7693 అశోక్ లైలాండ్ వాహనం తరలిస్తుండగా అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. అందులో 50 కేజీలు మూటలతో 100 బస్తాలు 5000కేజీలు రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించారు .వాటి విలువ 2 లక్షల రూపాయలు, వాహన విలువ 8 లక్షల రూపాయలు చేస్తుందని అధికారులు



ధ్రువీకరించారు.

ఇలా ప్రజలకు అందవలసిన బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ రేషన్ బియ్యం తరలింపుకు సంబంధించి ఎక్కడ కొనుగోలు చేసింది, ఎక్కడికి తరలిస్తున్నది, ఇందులో ఎవరెవరు పాత్ర ఉన్నది అన్నదానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి 5

బుధవారం 7 అక్టోబరు 2026


# న్యాయం కోసం ఏలూరు జిల్లా కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ధర్నా చేయడం నేరమా?

## పోలీసుల తీరుపై మండిపడ్డ వామపక్షాలు,కాంగ్రెస్.

**ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా**

సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులపై పోలీసుల అక్రమ పోలీసు కేసులు రౌడీషీట్లు, గిరిజన భూ ఉద్యమంపై నిర్బంధాన్ని నిరసిస్తూ కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ధర్నా చేయడం నేరంగా భావిస్తూ సిపిఎం నాయకులు, కార్యకర్తలపై కేసులు బనాయించడాన్ని ఏలూరు జిల్లా వామపక్షాలు పార్టీలు, కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించాయి. పోలీసుల తీరుపై రాజకీయ పక్షాలు మండిపడ్డాయి.ఈ మేరకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ లింగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.కృష్ణ చైతన్య, సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు, ఎం.సిపిఐ (యు) జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఐ (ఎంఎల్) జిల్లా నాయకులు నాగరాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.గౌస్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు తదితరులు తీవ్రంగా ఖండిస్తూ సంయుక్తంగా ఒక ప్రకటన విడుదల చేశారు.పోలీసులకు ముందస్తుగా అనుమతి కోరుతూ లేఖ అందజేశామని పేర్కొన్నారు. శాంతియుతంగా ధర్నా నిర్వహించిన అనంతరం సిపిఎం నాయకులపై గిరిజనులపై అన్యాయంగా కేసు పెట్టడం దుర్మార్గం అని పోలీసుల తీరును తీవ్రంగా విమర్శించారు.శాంతియుతంగా ధర్నా చేస్తే రాస్తారోకో చేసినట్లుగా తప్పుడు పద్ధతుల్లో అక్రమ కేసులు బనాయించడం పోలీసుల నైజాన్ని వెల్లడిస్తున్నదని వివరించారు. ఏజెన్సీలో పోలీసులు గిరిజనులు, సిపిఎం నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ శాంతియుతంగా ధర్నా చేస్తే జిల్లా పోలీసులు సహించలేక ఇటువంటి తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, పోలీసుల నిరంకుశ వైఖరికి ఇది ఉదాహరణ అని పేర్కొన్నారు. జిల్లాలో పోలీసులు రాజ్యాంగాన్ని మార్చదలుచుకున్నారా అని ప్రశ్నించారు. కలెక్టరేట్ ముందు శాంతియుతంగా ధర్నా చేసుకునే అవకాశం కూడా ఏలూరు జిల్లాలో లేకపోవడం అప్రజాస్వామికమని తెలిపారు.

గిరిజనుల హక్కుల కోసం శాంతియుతంగా ధర్నా చేయడాన్నే జీర్ణించుకోలేని పోలీసు యంత్రాంగం జిల్లాలో శాంతిభద్రతలను ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడతారని వారు ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించడం,ఆందోళన చేయడం రాజ్యాంగం కల్పించినటువంటి హక్కును ఎవరూ కాలరాయలేరని పోలీసు యంత్రాంగం గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా? నియంతృత్వ రాజ్యంలో ఉన్నామా? అనేది పోలీసులే చెప్పాలని వారు కోరారు. ఇలాంటి చర్యలతో ప్రజాస్వామిక ఉద్యమాలను ఆపలేరని ఇప్పటికైనా పోలీసు యంత్రాంగం ప్రజాస్వామ్యబద్ధంగా నడుచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

నిన్న ధర్నా అనంతరం పోలీసుల దగ్గరుండి కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లారని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామన్నారు. జంగారెడ్డిగూడెం ఆర్డీవో సమక్షంలో ఏజెన్సీలోని తహసీల్దార్లతో జాయింట్ మీటింగుకు ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారని,ఇలాంటి ప్రజాస్వామిక ప్రక్రియను కూడా జిల్లా పోలీసు యంత్రాంగం అంగీకరించకపోవడం దారుణమని పేర్కొన్నారు. తక్షణమే అక్రమంగా పెట్టిన కేసును ఎత్తివేయాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని జిల్లా పోలీసు యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు.

# కనీస వసతుల కోసం మోకాళ్ళ మీద నిలబడి నిర్వాసితుల నిరసన

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**



తమ భూములను, నివాసాలను, సర్వస్వాన్ని పోలవరం ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులంటే నిర్లక్ష్యమా...అని తూటిగుంట కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని రెడ్డి గణపవరం సమీపంలోని తూటిగుంట నిర్వాసితుల కాలనీలో నిర్వాసితులు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు తమ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ మంగళవారం కాలనీలో మోకాలు మీద నిలబడి, నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన చింతినాడ పెద్దబ్బాయి మాజీ సర్పంచ్ కుర్ల లక్ష్మీకాంత, అరగంటి చిన్నారెడ్డి తదితరులు మాట్లాడుతూ గత ఐదేళ్లుగా తమ కాలనీకి రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చెప్పారు. కాలనీలో తాగునీటి సరఫరా అధ్వానంగా తయారయిందని, తరచుగా మోటార్ చెడిపోయినప్పటికీ పట్టించుకునే నాధుడు వాపోతున్నారు. నెలలో 15 రోజులకు పైగా కనీసం తాగునీటికి కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. తూటిగుంట కాలనీ నుండి రాకపోకలకు సరైన రహదారి నిర్మాణం చేపట్టకపోవడం దురదృష్టకరమన్నారు. చిన్నపాటి వర్షం వచ్చిన తమ కాలనీలోకి ద్విచక్ర వాహనం కూడా వచ్చే అవకాశం ఉండదని వాపోతున్నారు. కాలనీలో తమకు కట్టించిన నివాసాలు నాణ్యత లేకపోవడంతో, స్లాబులు లీక్ అవుతున్నాయని, నేల గచ్చు కూడా పగుళ్లు ఇస్తుందని చెబుతున్నారు. మరో నిర్వాసితుడు చింతినాడ పెద్దబ్బాయి మాట్లాడుతూ తనకు భూమికి భూమి క్రింద రావాల్సిన నాలుగు ఎకరాల 42 సెంట్లు భూమికి వన్ బి ఇచ్చారని, ఇప్పటివరకు భూమికి భూమి అప్పగించకుండా రెవెన్యూ అధికారులు అన్యాయం చేస్తున్నారని, రెవెన్యూ అధికారులు తనకు చూపించిన భూమిని గిరిజన రైతులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తూటిగుంట,తెల్లవరం కాలనీలను కలిపి ప్రత్యేక పంచాయతీగా ప్రకటించాలని కోరారు.

తాము ఎదుర్కొంటున్న సమస్యలను పలువురు స్థానిక అధికారులకు, జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, తదితరులకు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందని అన్నారు. అధికారులు ఇకనైనా తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మోకాళ్ళ మీద నిలబడి, దండం పెడుతూ వేడుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్లి సాయి ప్రసాద్ రెడ్డి, కోండ్ల మంగిరెడ్డి, అరగంటి కృష్ణ ప్రసాద్ రెడ్డి, పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

### వేలేరుపాడు లో ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దాడులు.

# అక్రమ మద్యం స్వాధీనం పలువురు వ్యాపారులపై కేసులు?

**ప్రజాభూమి ప్రతినిధి-వేలేరుపాడు**

వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలలో సోమవారం రాత్రి ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి అక్రమంగా మద్యం విక్రయిస్తున్న పలు దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేస్తున్నారు. వేలేరుపాడు మండలంలోని వసంతవాడ, రేపాకగొమ్ము, భూదేవిపేట, వేలేరుపాడు గ్రామాలలో పలు దుకాణదారులు అక్రమంగా మద్యం విక్రయించడంపై అందిన ఫిర్యాదుల మేరకు దాడులు నిర్వహించి అక్రమ మద్య స్వాధీనం చేసుకోవడంతో పాటు పలువురిపై కేసులు నమోదు చేశారు. అధికారులు స్వాధీనం చేసుకున్న మద్యం ఆంధ్ర పరిధిలోనే కుక్కునూరు మద్యం షాపు నుంచి సరఫరా చేసినట్లు సమాచారం, పూర్తి వివరాలు రేపు వెల్లడించగలనని ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో సీఐ తో పాటు ఎస్ఐలు సిబ్బంది ఉన్నారు. వేలేరుపాడు కు చెందిన ఓ మహిళకు దక్కిన కుక్కునూరు మద్యం షాపు నుంచి అనునిత్యం వేలేరుపాడుకు అక్రమమద్యం సరఫరా అవుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ఆమెకు చెందిన ఈ మద్యం షాపు నుంచి మండలంలోని అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులకు నిరంతరం సరఫరా చేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు పలువురు ఫిర్యాదు చేయడంతో, స్పందించిన అధికారులు దాడులు నిర్వహించి బెల్ట్ షాపుల్లో అధిక ధరలకు అక్రమంగా మద్యం విక్రయించటం చట్ట ప్రకారం నేరంగా భావించి, వసంతవాడ గ్రామానికి చెందిన షోడే వినోద్ అనే బెల్ట్ షాపు యజమాని నుంచి 25 క్వాటర్ బాటిల్లు, ఇదే గ్రామానికి చెందిన కుంజా వెంకటేష్ అనే బెల్ట్ షాపు యజమాని వద్ద 41 క్వార్టర్ బాటిళ్లు,రేపాక కొమ్ము గ్రామానికి చెందిన కోడూరి పుల్లారావు అనే బెల్ట్ షాప్ యజమాని నుంచి 25 బాటిళ్లు, అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసులు నమోదు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఇంకా మండలంలో పలు గ్రామాల లో అక్రమ మద్యం అధిక ధరలకు అమ్ముతున్నట్లు అధికారులు దృష్టికి పలువురు ప్రముఖులు తీసుకు వెళుతున్నారు.

అయితే ఈ దాడు ల్లో వాస్తవానికి అక్రమంగా మద్యం విక్రయిం చే వారి నుంచి అక్రమ మద్యం సేకరించిన ప్పటికీ, కేసులు విషయానికొత్తే పూర్తి స్థాయిలో సడలించే విధంగా అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయా గ్రామాల్లోని పలువురు యువకులు బహాటంగానే ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై ఎక్సైజ్ సీఐ శ్రీనివాసును వివరణ కోరేందుకు ప్రయత్నించగా వారి ఫోను అందుబాటులో లేకపోవడం విశేషం! ఎస్సై ఫోన్ సైతం రింగ్ అవుతున్నప్పటికీ లిఫ్ట్ చేయకపోవడంతో ఆరోపణలలు నిజమేనన్నది ఇట్టే అర్థమవుతుంది.

## ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం: ఎమ్మెల్యే చింతమనేని



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

రాయన్నపాలెంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ను ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఏలూరు జిల్లా ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, అన్ని రకాల సెలవులు, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని కోరారు.కమ్యూనిటీ హెల్త్ వర్కర్లను ఆశా వర్కర్లుగా గుర్తించాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన వారికి ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఆశా వర్కర్ల సమస్యలను సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడాలి

## వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

ఆపదలో ఉన్నవారికి అండగా నిలబడి వారి కష్టాన్ని కొంతైనా తగ్గించడమే నిజమైన మానవత్వానికి ప్రతీక అని వాకర్స్ క్లబ్ పాలకొల్లు అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు అన్నారు. పాలకొల్లు చిన్న మార్కెట్ లో ఆకు కూరలు అమ్ముకొని జీవించే దివ్యాంగుడు మేరుం దుర్గా ప్రసాద్ డయాబెటిక్ వ్యాధి బారిన పడడం తో డయాలసిస్ కు వెళ్లడానికి అవసరమైన ఏడు వేల అయిదు వందల రూపాయల మొత్తాన్ని అతని భార్యకు అందించడంతో పాటు అనారోగ్యం తో బాధపడుతున్న పాలకొల్లుకు చెందిన పసుపులేటి వీరాస్వామి,గవరపేట కు చెందిన పెనుగొండ పద్మ లకు పదివేల రూపాయల విలువైన మందులను మంగళ వారం వాకర్స్



క్లబ్ సభ్యులతో కలిసి అందించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, సలాది రామచంద్రరావు, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, సుంకర అప్పన్న తదితరులు పాల్గొన్నారు...

# సమాచార హక్కు చట్టంపై విస్తృత అవగాహనకు చర్యలు

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

సోమవారం నుంచి 12 వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు చట్టం-2005 వారోత్సవాల్లో భాగంగా రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చట్టంపై అవగాహన గోడపత్రికలు, కరపత్రాలు, పుస్తికలను ఆవిష్కరించారు. కమిషన్‌లో పెండింగ్‌లో ఉన్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు రానున్న వేసవి లోపు ప్రజా సమాచార అధికారులు, మొదటి




అప్పీల్ అధికారులకు క్షేత్రస్థాయిలో చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వజ్జా శ్రీనివాసరావు తెలిపారు. చట్టాన్ని నిర్లక్ష్యం చేసే అధికారులను ఉపేక్షించబోమని, అర్జీదారులకు, అధికారులకు సత్వర సేవలు అందించేందుకు ఆన్‌లైన్ విధానాన్ని ఇప్పటికే అమల్లోకి తీసుకొచ్చామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ లాల్ సాహెబ్, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్‌బాబు, ఉత్తరాంధ్ర ప్రాంత అధ్యక్షుడు కోడి తాతారావు పాల్గొన్నారు.

# పల్లెలకు చేరువైన నాణ్యమైన వైద్యం

## చిన్న అగిరిపల్లిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయడమే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ల లక్ష్యమని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య సేవలు గ్రామ స్థాయిలోనే అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. చిన్న అగిరిపల్లి గ్రామంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను మంగళవారం ఆన్‌లైన్ ద్వారా సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. పార్థసారథి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏలూరు జిల్లా వైద్యాధికారి యు. శోభ, ఉప జిల్లా వైద్యాధికారి పద్మావతి, కార్యక్రమ అధికారి నరేంద్రకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ టీనా, డాక్టర్ మహిత, ఆరోగ్య అధికారి భాస్కర్‌రావు, సీనియర్ సహాయకుడు ఎస్.కె. సైదావలి, ఆరోగ్య సందర్శకుడు కె.వి. రమణ, ఎంపీడీవో అబ్దుల్ సలాం, కార్యనిర్వాహక ఇంజినీర్ శోభనచలపతిరావు, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కమలకిషోర్, సహాయ కార్యనిర్వాహక ఇంజినీర్ ఎన్. వాసుదేవరావు, తెలుగుదేశం మండల అధ్యక్షుడు నక్కనబోయిన వేణు, ఆగిరిపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు పల్లగాని గంగాధర్ (స్వామి), శోభనపురం పీఏసీఎస్ అధ్యక్షుడు నలజాల హరిబాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు పామర్తి రామాంజనేయకుమార్, సచివాలయ కార్యదర్శి కె. ప్రియకుమార్, సచివాలయ సిబ్బంది, మధ్యస్థాయి ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదివేల ఎకరాలు పామాయిల్ తోటలో పెంపకం లక్ష్యం

### -ఆధునిక పద్ధతిలో గెలలు కోయడం పై తర్ఫీదు



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

ఏజెన్సీ ప్రాంతమైన జీలుగుమిల్లి మండలంలో పదివేల ఎకరాలు పామాయిల్ తోటలో పెంపకం పైన నవభారత్ కంపెనీ దృష్టి పెట్టి రైతు కూలీలకు ఆధునిక పద్ధతి పైన శిక్షణ ఇస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మూడు సంవత్సరాల పెట్టుబడితో సాగుకు రైతులకు మద్దతు ఇస్తుంది అని అన్నారు. సబ్సిడీ పైన ఎరువులు, మూడు సంవత్సరములు ఖర్చులు రైతులకు నేరుగా రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు చెప్పారు. విబిజిఆర్ ఎస్ ప్రోగ్రాంలో ఈ కార్యక్రమం మరింత ముందుకు వెళ్తుంది అని అన్నారు. మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాముల వారి గూడెం వద్ద సుమారు 39 మంది కార్మికులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా నవభారత కంపెనీ సిబ్బంది మాట్లాడుతూ 7000 ఎకరాలు సాగులో ఉందని, మరో మూడు వేల ఎకరాలు సాగు చేయడానికి సిద్ధంగా ఉన్నదని చెప్పారు. పెరుగుతున్న తోటలకు ఆధునిక పద్ధతిలో 15 రోజులు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో గెలలు కోయడం, పక్వానికి వచ్చిన గెలలు గుర్తించడం, నేర్పరితనంతో గెలలు కోయడం తరిఫీదిస్తున్నట్లు చెప్పారు. శిక్షణ కార్యక్రమం అనంతరం కార్మికులకు అవసరమైన పరికరాలు కూడా అందించినన్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతంలో పామాయిల్ తోటలు సాగు అనుకూలంగా ఉండడంతో ప్రతి సంవత్సరం పామాయిల్ టోటల్ పెంపకం పెరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగస్తులు, కంపెనీ కార్మికులు, నూతన శిక్షణ తీసుకునే కార్మికులు పాల్గొన్నారు.

## తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ ఏఎన్ఎంల నిరసన.



**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయిగూడెం**

తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలంటూ వైద్య ఆరోగ్యశాఖ కు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరసన చేపట్టారు. మండలంలోని రెడ్డి గణపవరం సమీపంలోని కోండ్రుకోట పిహెచ్ సి ఆవరణలో మంగళవారం ఏఎన్ఎం లు ప్లకార్డులు చేతబట్టి బైఠాయించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం భద్రమ్మ మాట్లాడుతూ కోండ్రుకోట పిహెచ్ సి పరిధిలో నలుగురు ఏఎన్ఎం లు, ఇద్దరు స్టాఫ్ నర్స్ లు, ఒక హెల్త్ అసిస్టెంట్ కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేస్తున్నామని తెలిపారు. తమకు వంద శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలని, తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఒకరోజు విధులను బహిష్కరించి, పి హెచ్ సి ఆవరణలో బైఠాయించి, నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఎన్ఎంలు కళ్యాణి, పద్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

## తహసిల్దార్ జి.శ్వేతకు సత్కారం



**ప్రజాభూమి ప్రతినిధి-చాట్రాయి.**

సిపిఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనందం ఆధ్వర్యం మంగళవారం చాట్రాయి తాసిల్దార్ జి శ్వేతకు సత్కారం చేయడం జరిగింది.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో చేర్చటంలో బెస్ట్ పెర్ఫార్మన్స్ గా అవార్డును అందుకున్న ఒదుకుగాను శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కొమ్ము ఆనందం తాసిల్దార్ తో మాట్లాడుతూ చాట్రాయి మండలంలో పేద ప్రజలు అనేక మంది భూ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వాటిని సకాలంలో పరిష్కరించుటకు చొరవ తీసుకోవాలని ఇంకా మీరు ఎంతెంతై వటుడంతై తానంతై అన్నట్లుగా ఇంకా ఎన్నో అవార్డులు తీసుకొని ప్రమోషన్లు పొందాలని ఆనందం ఈ సందర్భంగా తాసిల్దార్ని కోరారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకుడు కే సుజన రావు, డిటి.కె అనిల్, ఆర్ ఐ శ్రీనివాసరావు ,వీఆర్వో సాయికుమార్, ఏ రజిని, సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో పిల్లల ఆరోగ్య వికాసం

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించి, వారు ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు జి. రాగమయి సూచించారు. సగ్గూరు అంగన్వాడీ కేంద్రంలో గుర్రం రాగమయి అధ్యక్షతన అంగన్వాడీ ఉత్సవం, సేవా సంకల్ప అభియాన్, పోషణ మాస కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జి. రాగమయి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని, అక్కడ అందించే పౌష్టికాహారంతో పాటు పీపీ-1, పీపీ-2 పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వీటి ద్వారా పిల్లల్లో శారీరక, మానసిక అభివృద్ధి కలుగుతుందని తెలిపారు. పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని వారే తీసుకునేలా తల్లులు శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటా ప్రసన్న కుమార్, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో రోడ్డుపైనే దీనస్థితిలో వ్యక్తి

### -అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ చేయూత

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మండలం కిరికెర పంచాయతీ పరిధిలోని వినాయక్‌నగర్ సమీపంలో అనారోగ్యంతో మూడు రోజులుగా రోడ్డుపైనే దీనస్థితిలో ఉన్న గుర్తుతెలియని వ్యక్తికి అల్-ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మానవతా చేయూత అందించారు. ఎవరూ పట్టించుకోకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న వ్యక్తిని స్థానికులు గుర్తించి మంగళవారం ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించడంతో సభ్యులు వెంటనే స్పందించారు. సమాచారం అందుకున్న ట్రస్ట్ సభ్యులు అక్కడికి చేరుకుని వ్యక్తి పరిస్థితిని పరిశీలించారు. కనీస సంరక్షణ లేక ఇబ్బందులు పడుతున్న అతడికి ముందుగా స్నానం చేయించి శుభ్రపరిచారు. అనంతరం అవసరమైన సహాయం అందించి మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి అంబులెన్స్‌లో తరలించారు. ట్రస్ట్ అధ్యక్షులు ఎం.డి.ఎస్. అమన్ ఆసుపత్రి వైద్యులను కలిసి వ్యక్తి పరిస్థితిని వివరించి, అవసరమైన వైద్యం అందించాలని కోరారు. వైద్యుల సూచనల మేరకు తదుపరి అవసరమైన సహాయాన్ని అందిస్తామని ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమన్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమన్నారు. వ్యక్తి ఎవరు, ఏ ప్రాంతానికి చెందినవారు అనే విషయాల కంటే ఆ సమయంలో అతడికి సహాయం అవసరమా లేదా అన్నదే ముఖ్యమని పేర్కొన్నారు. మన కళ్లముందు ఎవరైనా ఆపదలో ఉంటే చూస్తూ వెళ్లిపోకుండా కనీసం సంబంధిత సేవా సంస్థలు, అధికారులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డుపై అనారోగ్యంతో, అనాథగా లేదా ఎలాంటి సహాయం లేకుండా ఉన్న వ్యక్తులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందించాలని అల్-ఇమ్దాద్ చారిటబుల్ ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది. సమాచారం అందిన వెంటనే పరిస్థితిని బట్టి అవసరమైన సహాయం అందించేందుకు ట్రస్ట్ ముందుంటుందని తెలిపారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడం దానం కాదు.. మనిషిగా మన బాధ్యత అనే సందేశంతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు ఎం.డి.ఎస్. అమన్, కోశాధికారి అర్ఫాత్, అంబులెన్స్ రమణ, సుల్తాన్, ఫయాజ్, అబూబకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వే నంబర్ 94-1లో పనులు నిలుపుదల చేయాలి

### -తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారుల ధర్నా



ప్రజా భూమి నార్పల

నార్పల మండల కేంద్రంలోని సర్వే నంబర్ 94-1లో జరుగుతున్న పను లను నిలుపుదల చేసి, తమకు మంజూ రైన పట్టా స్థలాలను పరిరక్షించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన లబ్ధిదారులు మం గళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. లబ్ధిదారుల వివరాల ప్రకారం.. 2020 సంవత్సరంలో నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 57 మందికి సర్వే నంబర్ 94-1లో పట్టాలు మంజూరు చేశారు. అయితే ఆ స్థలం ఇళ్ల నిర్మాణానికి అనుకూలంగా లేదని అప్పటి అధికారులు పేర్కొని, ప్రత్యామ్నాయంగా మరోచోట స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇప్పటివరకు ప్రత్యామ్నాయ స్థలాలను చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం సర్వే నంబర్ 94-1లో కొంతమంది కంపచెట్లు తొలగిస్తూ, లేఅవుట్ రాళ్లను తొలగిస్తున్నారని లబ్ధిదారులు ఆరోపించారు. ఈ విషయంపై ప్రశ్నించగా తమకు ఈ స్థలంతో సంబంధం లేదంటూ దురుసుగా మాట్లాడారని తెలిపారు. ఇతర ప్రాంతాల వ్యక్తులను తీసుకొచ్చి తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. తమ పట్టా స్థలాలను పరిరక్షించి, అక్కడ జరుగుతున్న పనులను వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ భూమికి సంబంధించిన హక్కుదారులు, లబ్ధిదారులు తమకు సంబంధించిన పట్టాలు, ధ్రువపత్రాలు, భూమికి సంబంధించిన ఇతర పత్రాలను సమర్పించాలని సంబంధిత పార్టీలకు అధికారులు తెలియజేశారు. సమర్పించిన పత్రాలను పరిశీలించి, ప్రభుత్వ నిబంధనలు, అర్హత ప్రమాణాలు, సంబంధిత మార్గదర్శకాల ప్రకారం ఎవరు అర్హులు, ఎవరు అనర్హులు అనే విషయాన్ని నిర్ధారిస్తామని తెలిపారు. అనంతరం నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి భూమిని కేటాయించే చర్యలు చేపడతామని అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు లబ్ధిదారులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను పూర్తిస్థాయిలో పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరారు. ధర్నాకు దళిత నాయకులు ప్రభుదాస్, రామాంజనేయులు, పెద్దిరాజులు, కుళ్లాయప్ప, బూసి రామాంజనేయులు, జయకృష్ణ తదితరులు సంఘీభావం తెలిపారు. కుళ్లాయప్ప, తిరుపాలు, రామకృష్ణ, లక్ష్మీదేవి, ధనుంజయ, శివయ్యతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో దీపికా వేణురెడ్డి ప్రత్యేక పూజలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు పోచనపల్లి ఏటిగడ్డ వద్ద ఉన్న శ్రీ అన్నదాన సుబ్రహ్మణ్య స్వామి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయాల్లో వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణురెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలకు చేరుకున్న ఆమె స్వామివార్లకు అభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు దీపికా వేణు రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేశారు. వేదమంత్రాల నడుమ శాలువాతో ఆశీర్వదించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జేకే. ఆనంద్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, నరసింహా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, శివా రెడ్డి, సూగురు వీర, రాకేష్ రెడ్డి, వినయ్ యాదవ్, నవీన్, సూర్యనారాయణ రెడ్డి, సునీల్, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.




## గ్రామీణ ఆరోగ్యం కోసం కృషి ఎంపీ అంబికా

### - : 29 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ప్రారంభించే కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్

ప్రజాభూమి ప్రతినిధి,అనంతపురం






రాష్ట్రంలో ప్రారంభించిన 267 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలో భాగంగా అనంతపురం జిల్లాలో 29 విలేజ్ హెల్త్ క్లినిక్లను లాంఛనంగా ప్రారంభించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో విలేజ్ హెల్త్ క్లినిక్ ల శిలాఫలకాలను ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, తదితరులు ఆవిష్కరించి, ఆరోగ్య సేవలను ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గుడివాడలో వర్చువల్ గా విలేజ్ హెల్త్ క్లినిక్లను ప్రారంభించగా, కలెక్టరేట్ లో ప్రత్యక్షంగా 29 గ్రామీణ ఆరోగ్య క్లినిక్ ల శిలాఫలకాలను ఎంపీ అంబికా, జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా మాట్లాడుతూ ప్రజారోగ్యం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారంగా నిధులు విడుదల చేసి గ్రామీణ ఆరోగ్యం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఆరోగ్యవంతమైన సమాజం ద్వారా మాత్రమే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. పేద, మధ్యతరగతి ప్రజలకు రూపాయి ఖర్చు లేకుండా అత్యుత్తమ వైద్య సేవలు అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ఈ క్లినిక్ ల ఏర్పాటు కావడం హర్షణీయమని, నిత్యం ఇక్కడికి వచ్చే వేలాది మంది పేషెంట్లకు ఇది తక్షణ వైద్య కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల నియామకానికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు తెలిపారు. క్లినిక్‌కు వచ్చే ప్రతి ఒక్కరికీ చిరునవ్వుతో నాణ్యమైన వైద్యం అందించి ఆదర్శంగా నిలవాలని వైద్య సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వైద్యానికి పెద్ద పీట వేసిందని, వైద్యశాలకు వచ్చే రోగులకు అంకిత భావంతో వైద్యం అందించాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్లినిక్‌లో అవసరమైన అత్యవసర మందులు, ప్రాథమిక వ్యాధి నిర్ధారణ పరీక్షలు (బీపీ, షుగర్, సాధారణ రక్త పరీక్షలు తదితర 14 రకాల ప్రాథమిక పరీక్షలు) అందుబాటులో ఉంచడం జరిగిందనీ, ప్రజలు సీజనల్ రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వైసీ.సుబ్బరాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజన్న, ఎన్హెచ్ అధికారి డా.శ్రీనివాస్ రెడ్డి, మలేరియా అధికారి డా.మనోజ్ కుమార్, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ.నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, అకౌంట్ అధికారి ఫణీంద్ర కుమార్, కిషోర్, ప్రేమ్ కుమార్, ఆరోగ్య, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు సిబ్బంది, వైద్యాధికారులు, వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చే రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టించకుండా చూడాలి

### ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి అర్హులైన లబ్ధిదారుల హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా సభ్యులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలి- : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

### - : క్షేత్రస్థాయిలో గమనించిన సమస్యలు, ఇబ్బందులను సభ్యులు తెలియజేయవచ్చు.. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం



ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచి అర్హులైన లబ్ధిదారుల హక్కులను పరిరక్షించడమే లక్ష్యంగా కమిటీ సభ్యులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో సివిల్ సప్లయిస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీ (ఆహార సలహా కమిటీ) సమావేశాన్ని నిర్వహించగా, ఇందులో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నప్పటికీ, వాటిని నిరంతరం పర్యవేక్షించే అవకాశం ప్రజలకు కమిటీల ద్వారా లభిస్తుందని, పేద ప్రజల కోసం అమలవుతున్న ఈ పథకాల పర్యవేక్షణలో ఎవరు జోక్యం చేసుకోకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వం స్మార్ట్ రైస్ కార్డులను మహిళల పేరిట జారీ చేయడం మైలురాయిగా నిలిచిందన్నారు. గతంలో రూ.9 లు ఉన్న బియ్యం ధరకు రూ.2లకే ఇచ్చే సాంప్రదాయం నుంచి, నేడు కిలో బియ్యం బయట మార్కెట్‌లో రూ.70 నుండి రూ.80 వరకు ఉందని, రేషన్ బియ్యం కాజేసే వారిపై, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై విజిలెన్స్, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. షాపుల పనితీరుపై నిరంతరం నిఘా ఉంచి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి బియ్యం అందేలా చూడాలన్నారు. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, పేదల హక్కులు భంగపడకుండా మన వంతు బాధ్యతగా సామాజిక స్పృహతో పనిచేయాలని కోరారు. కమిటీ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, సభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు, సమస్యలకు అధికారులు తదుపరి సమావేశంలోపు స్పష్టమైన సమాధానాలు మరియు పురోగతి నివేదికలు అందించాలన్నారు. ప్రతి 3 నెలలకొకసారి తప్పనిసరిగా ఈ సమావేశం నిర్వహించుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఎఫ్.పి.షాప్‌నకు ఒక ప్రత్యేక నంబర్ ఉంటుందని, ఆయా నంబర్లను పేర్కొంటూ అక్రమాలు జరుగుతున్నాయని లేదా సరిగ్గా పనిచేయడం లేదని తెలియజేస్తే తక్షణ చర్యలు తీసుకోవచ్చన్నారు. రిక్వైర్మెంట్ ప్రకారం గోధుమ పిండిని తెప్పించాలని, వాట్సాప్ లో సమస్య తెలియజేస్తే వెంటనే పరిష్కరించాలన్నారు. వీలైనంతవరకు తొందరలో సబ్సిడీతో ఉల్లిగడ్డలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ?జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 2013 నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ అమలు తీరును జిల్లాలో పరిశీలించడం, వివిధ రాష్ట్రాలు తమ అనుకూలతకు అనుగుణంగా చేసుకున్న మార్పుల వల్ల అర్హులైన లబ్ధిదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి, వాటిని పరిష్కరించడం ఫుడ్ అడ్వైజరీ కమిటీ ముఖ్య ఉద్దేశం అన్నారు. కమిటీ సభ్యులు క్షేత్రస్థాయిలో గమనించిన సమస్యలు లేదా లబ్ధిదారుల ఇబ్బందులను ఈ కమిటీ దృష్టికి తీసుకురావచ్చన్నారు. సమస్యలను పరిష్కరించడానికి తగిన ప్రణాళికలు రూపొందించి, తదుపరి చర్యలు తీసుకోబడతాయన్నారు. సమస్య ఏదైనా వివరాలతో తెలియజేయాలని, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడారు. సభ్యులు ప్రవీణ్, రామకృష్ణుడు, విజయలక్ష్మి, తదితరులు మాట్లాడుతూ నగరంలోని రామ్ నగర్, లక్ష్మీనగర్, కొవ్వూరునగర్ డీలర్ షాపులలో బియ్యం లేవని చెప్తున్నారని తెలిపారు. డీలర్లలో సగం మంది వద్ద అసలు బియ్యం అందుబాటులో ఉండటం లేదని, నెలకు 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వేళల ప్రకారం బియ్యం సరఫరా చేయాల్సి ఉన్నప్పటికీ, 7వ తేదీ నాటికే నగరంలో దాదాపు షాపులన్నింటిలో బియ్యం అయిపోతున్నాయని సభ్యులు తెలిపారు. బయట స్ట్రీట్ ఫుడ్ ఎక్కువగా ఉందని, హోటల్స్ లో తనిఖీలు మరిన్ని పెంచాలన్నారు. గర్భవతులు బాలింతలకు ఫేస్ యాప్ రావడం లేదని, క్యూఆర్ కోడ్ నుంచి చాలా సమస్యలు వస్తున్నాయని తెలిపారు. బయట అనధికారిక గ్యాస్ రీఫిల్లింగ్ స్టేషన్ల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వాటిపై తనిఖీలు చేపట్టాలని సభ్యులు కోరారు. రేషన్ షాపులలో కేవలం బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారని, రాగులు, జొన్నలు ఇవ్వడం లేదన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు ఫేస్ యాప్ బయోమెట్రిక్ సరిగ్గా పడకపోవడం వల్ల గత నెల రోజులుగా రేషన్ అందడం లేదన్నారు. పలు సమస్యలను సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ వి.విజయలక్ష్మి, డిఎస్ఈ శోభారాణి, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి సాజిదాబేగం, ఫుడ్ ఇన్స్పెక్టర్ తస్లీమ, సభ్యులు ఆంధ్రజ్యోతి బ్యూరో ఇన్చార్జ్ వి.రామకృష్ణుడు, హెచ్ఎంటీవీ సీనియర్ కరస్పాండెంట్ పయ్యావుల ప్రవీణ్, రాయలసీమ జాగృతి ఫౌండేషన్ ఛైర్మన్ శ్రీహరిమూర్తి, బీసీఐసీ మెంబర్ తోట చెన్నప్ప, పెద్దన్న, భాష, శశిధర్, భారత్ పెట్రోలియం సీఈఓ లక్ష్మీప్రసన్న, రాజశేఖర్ వర్మ, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## సత్యసాయి జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి

### -హిందూపురంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, ఉర్దూ కళాశాలలు ఏర్పాటు చేయాలి

### -పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




శ్రీ సత్యసాయి జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్ డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలోని ఎన్జీవో హోంలో మంగళవారం నిర్వహించిన ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.6, 400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జీవో నంబర్ 77ను రద్దు చేసి, పీజీ చదువుతున్న ప్రతి విద్యార్థికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాలని కోరారు. విద్యను కాషాయీకరణ చేసే విధానాలను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హిందూపురం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ఉర్దూ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని భాస్కర్ కోరారు. ఉన్నత విద్య కోసం విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని నివారించేందుకు స్థానికంగానే ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని సూచించారు. రాయలసీమ ప్రాంతంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, కరువు ప్రభావిత ప్రాంతాల విద్యార్థులకు ఫీజులు మాఫీ చేసి, ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని, నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ కాస్మోటిక్ చార్జీలను 30 శాతం పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని భాస్కర్ తెలిపారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నవంబర్ 20, 21 తేదీల్లో మడకశిర పట్టణంలో నిర్వహించనున్న శ్రీ సత్యసాయి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అలాగే డిసెంబర్ 11, 12, 13 తేదీల్లో తిరుపతి కేంద్రంగా జరగనున్న రాష్ట్ర మహాసభల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు బాబావలి, కార్యదర్శి ఉమేష్ నాయక్, అనంతపురం జిల్లా నాయకులు బండారు శంకర్, పార్టీ బాధ్యులు సత్యసాయి జిల్లా హర్షకుమార్, అనుదీప్, జిల్లా సహాయ కార్యదర్శి నందీష్, జిల్లా కమిటీ సభ్యులు మహేంద్ర, రవీంద్ర, అభి, నవీన్, దేవేంద్ర, లక్ష్మీపతి, వలీసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలి - రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలి

### -హిందూపురంలో వరుణ యాగం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రం సస్యశ్యామలంగా మారాలని, రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని, పంటలు సమృద్ధిగా పండేందుకు వర్షాలు పుష్కలంగా కురవాలని ఆకాంక్షిస్తూ హిందూపురం పట్టణంలోని వేణుగోపాల స్వామి దేవాలయంలో మంగళవారం వరుణ దేవుని కరుణ కోసం వరుణ యాగం, వరుణ జపం వైభవంగా నిర్వహించారు. శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రాతఃకాలం నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. వేల సంఖ్యలో వరుణ జపాలు నిర్వహించడంతో పాటు వివిధ దేవతా హోమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు జలకళ సంతరించుకోవాలని, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని వేద పండితులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. యాగం అనంతరం వేణుగోపాల స్వామివారికి మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు వెంకటేష్, ఎన్‌బీకే ఫ్యాన్స్ జాతీయ కన్వీనర్ నంబూరి సతీష్, దుర్గా నవీన్, అన్వర్, రూరల్ కన్వీనర్ అశ్వర్థ నారాయణ రెడ్డి, జనసేన నాయకుడు ఆకుల ఉమేష్‌తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమయ్య 7

బుధవారం 07 అక్టోబరు 2026

# వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా శ్రీ అవధూత కాశీనాయన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. వీఆర్ఏలందరికీ పే-స్కేల్ వర్తింపజేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, పే-స్కేల్ సమస్యను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించాలని, నామినీ వీఆర్ఏలను కూడా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంఘం కడప జిల్లా సభ్యులు ఎంబటి పోలయ్య ధర్నాకు సంఘీభావం తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు వీఆర్ఏల పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం వీఆర్ఏలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు, జేఏసీ నాయకులు, వ్యవసాయ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని ధర్నా కాశీనాయన: కడప జిల్లా శ్రీ అవధూత కాశీనాయన మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏపీ వీఆర్ఏ జేఏసీ ఆధ్వర్యంలో వీఆర్ఏలు ధర్నా నిర్వహించారు. తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. వీఆర్ఏలందరికీ పే-స్కేల్ వర్తింపజేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని, పే-స్కేల్ సమస్యను వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా పరిష్కరించాలని, నామినీ వీఆర్ఏలను కూడా రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ సంఘం కడప జిల్లా సభ్యులు ఎంబటి పోలయ్య ధర్నాకు సంఘీభావం తెలిపారు. గ్రామస్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు వీఆర్ఏల పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం వీఆర్ఏలు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో వీఆర్ఏలు, జేఏసీ నాయకులు, వ్యవసాయ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.




# యువతకు స్ఫూర్తినిచ్చేలా నిలవాలి

## - ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు జీవి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

యువతకు స్ఫూర్తినిచ్చేలా కార్యసాధన కొనసాగించాలని ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు, న్యాయవాది జీవి రెడ్డి సూచించారు. మంగళవారం కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి జీవి రెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సామాజిక, రాజకీయ అంశాలతో పాటు భవిష్యత్ కార్యాచరణపై జీవి రెడ్డి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. దేశ భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందని, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజాసేవకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్యామ్‌బాబు పాల్గొన్నారు.



# కరువు కోరల్లో చిక్కుకున్న కడప - 40 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్

ప్రజాభూమి,పులివెందుల

కడప జిల్లా సూపర్ ఎల్-నినో కరువు కోరల్లో చిక్కుకుందని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దట్టమైన అడవుల్లోని అరుదైన ఖనిజాల కోసం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం అడవులను నరికివేస్తూ వాతావరణ సమతుల్యాన్ని భగ్నం చేస్తున్నారని, దీని కారణంగానే ఎల్-నినో కరువు వచ్చిందని అన్నారు. ఈ కరువు ప్రత్యేకత ఏంటే కొన్ని ప్రాంతాల్లో తీవ్ర అనావృష్టి, మరికొన్ని ప్రాంతాల్లో తీవ్ర అతివృష్టితో ప్రభావం చూపుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో బావులు, బోర్లలో నీళ్లు అడుగంటిపోయి వేసిన పైర్లు నీరు లేక ఎండిపోయాయని, బత్తాయి, మామిడి తదితర పండ్ల తోటలు కూడా ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని తెలిపారు. రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే కడప జిల్లాలోని 40 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పులివెందుల కార్యదర్శి ఎం.ఏ.గఫూర్, సిపిఎం నాయకులు గజ్జల నారాయణరెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల్లో నైపుణ్యానికి వేదికగా సాంకేతిక సదస్సు

## జేఎన్టీయూలో ఘనంగా 'సింపోజియం 2026




ప్రజాభూమి, పులివెందుల

విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇలాంటి సదస్సులు ఎంతో ఉపయోగపడతాయని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అన్నారు. పులివెందుల జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రికల్ ఓ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయస్థాయి సాంకేతిక సదస్సు 'నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపోజియం-2026' ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ, ఇలాంటి సదస్సుల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, నిర్వహణ నైపుణ్యాలు బలోపేతం అవుతాయన్నారు. వివిధ కళాశాలల విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి ఇది మంచి వేదిక అని తెలిపారు. అనంతరం విశ్వవిద్యాలయ పరిశోధన విభాగానికి చెందిన శ్రీనివాస వర్మ మాట్లాడుతూ, విద్యార్థులు ఉద్యోగ అవకాశాల కోసం శిక్షణ తీసుకోవడంలో ఆసక్తి చూపాలన్నారు. 'ఇంధన వనరులు, గ్రిడ్ అనుసంధానం' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శేష మహేశ్వరమ్మ, ప్రొఫెసర్లు భాను ప్రకాష్, హుస్సేన్ ఆలీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్ద రంగాపురంలో తాగునీటి కష్టాలకు తెర - కొత్త మోటారు ఏర్పాటు

## సత్వరమే స్పందించిన మున్సిపల్ కమిషనర్ తనూజ

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు మున్సిపల్ కమిషనర్ తనూజ చొరవతో పరిష్కారం లభించింది. గ్రామంలో నీటి సరఫరా మోటారు చెడిపోవడం తో గత కొన్ని రోజులుగా ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ తనూజ వెంటనే స్పందించారు. మున్సిపల్ సిబ్బందిని అక్కడికి పంపించి చెడిపోయిన మోటారు స్థానంలో కొత్త మోటారును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయించారు. దీంతో గ్రామంలో తాగునీటి సరఫరా యథావిధిగా పునరుద్ధరించబడింది. సమస్యను వెంటనే పరిష్కరించిన కమిషనర్ తనూజకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



# పలు వార్డుల్లో వైఎస్ మనోహర్ రెడ్డి పర్యటన - సమస్యలపై ఆరా

## అధికారులకు ఫోన్ చేసి తక్షణ పరిష్కారానికి ఆదేశం

ప్రజాభూమి, పులివెందుల:

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో మున్సిపల్ ఇన్‌చార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి మంగళవారం విస్తృతంగా పర్యటించారు. భాకరాపురం, రెడ్డయ్య వీధి, శ్రీరామ హాల్ రోడ్, ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో ఆయన వైకాపా నాయకులతో కలిసి పర్యటించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల విన్నపం మేరకు ఆయా ప్రాంతాల్లోని యూజీడీ, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎక్కడ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే అధికారుల సమన్వయంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని వైఎస్ మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పార్లపల్లి కిషోర్, సీనియర్ నాయకులు కోడి రమణ, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, మాజీ కో-ఆప్షన్ సభ్యులు చంద్రమౌళి, నాయకులు వెంగళ్ రాయుడు, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయుడికి శోభాయమాన అలంకరణ - భక్తులకు దర్శన భాగ్యం

ప్రజాభూమి, పులివెందులపులివెందుల పట్టణ శివారులోని కోటి సమాధి వద్ద గల అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం విశేష పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం సందర్భంగా స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు సిద్ధు స్వామి ఆధ్వర్యంలో అభిషేకాలు, ఆకు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వగా, మహా మంగళ హారతితో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భజన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి అత్యంత శుభకరమైన మంగళవారం రోజున చేసే పూజలకు, తీర్థ ప్రసాదాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఆలయ అర్చకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలకు సహకరించిన దాతలందరికీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి

## - సీఐ పురుషోత్తం రాజు



ప్రజాభూమి, పులివెందుల

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పులివెందుల సీఐ పురుషోత్తం రాజు సూచించారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం కార్డు నంబర్లు, ఓటీపీలు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ చెప్పవద్దని హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో పెట్టుబడులు, బహుమతులు, ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సంఘీయులు ఐక్యంగా ఉండాలి

## - ఈనెల 25న కడపలో బలిజ చైతన్య సదస్సు

ప్రజాభూమి, వేంపల్లె

బలిజ సంఘీయులు ఐక్యంగా ఉండి సామాజిక అభివృద్ధికి కృషి చేయాలని కార్యక్రమ సమన్వయకర్త పసుపులేటి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పట్టణంలోని బలిజ సంఘం కార్యాలయంలో బలిజ సంఘీయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘీయులంతా ఐక్యంగా ఉంటేనే సంఘం మరింత బలోపేతమై అభివృద్ధి చెందుతుందన్నారు. గ్రేటర్ రాయలసీమ మహాబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం బలోపేతం, యువతలో చైతన్యం, సామాజిక అభివృద్ధిపై చర్చించేందుకు ఈనెల 25న ఆదివారం ఉదయం 10 గంటలకు కడపలోని మాధవి కన్వెన్షన్ హాల్‌లో కడప, అన్నమయ్య జిల్లాల బలిజ చైతన్య సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు. సదస్సుకు ప్రధాన వక్తగా సంధ్యాలకు చెందిన ఆర్‌జీఎం శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ మిద్దె శాంతిరాముడు హాజరై బలిజ సంఘీయులకు దిశానిర్దేశం చేయనున్నట్లు పేర్కొన్నారు. బలిజ కుల సంక్షేమం, అభివృద్ధి, రాజకీయ చైతన్యమే సదస్సు ప్రధాన లక్ష్యమన్నారు. బలిజ సంఘం సభ్యులు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ రాయలసీమ అధ్యక్షుడు సమతం రాము, దేవసం గిరిబాబు, సుంకర రవిశంకర్, బండి ప్రసాద్, వల్లూరి అరవింద్, బెల్లంకొండ గోపి, శివకుమార్, వేంపల్లె బలిజ సంఘం గౌరవ అధ్యక్షుడు కొత్తూరు రెడ్డయ్య, డా. రంగయ్య, అధ్యక్షుడు కటిక చంద్రశేఖర్, కమిటీ సభ్యులు డా. కోళా మారుతి ప్రసాద్, ఎద్దుల రామచంద్ర, డా. రాజారాం, కేపీ. వెంకట రమణ, దాసరి రవిశంకర్, హరి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థినికి ఆపన్నహస్తం

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలోని ఎస్‌కేఆర్ నగర్‌కు చెందిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అలూరు లక్ష్మీ శైలజకు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో సమరిటన్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. విద్యార్థిని చదువుకు అవసరమైన ఫీజు నిమిత్తం రూ.2,000ను ట్రస్ట్ తరఫున అందించింది. ఈ మొత్తాన్ని మన ఊరికోసం స్వచ్ఛంద సంస్థ సభ్యులు అవ్వారు రవిశంకర్, పుత్తా సుధీర్ రాయల్ మంగళవా రం శైలజ చదువుతున్న ఎస్‌కేఏ కళాశాలకు వెళ్లి ప్రిన్సిపాల్ సురేష్‌కు అందజేశారు. అనంతరం విద్యార్థిని చదువు, మార్కుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న సేవలను అభినందించారు. విద్యార్థినికి తమ కళాశాల తరఫున పుస్తకాలు, ఇతర విద్యా రుసుములు లేకుండా ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.



# నిత్యపూజ కోన వెళ్ళాలంటే భక్తులకు తప్పని తిప్పలు

## గుంతల రహదారితో ఇబ్బందులు - అపరిశుభ్రంగా నీటి గుండాలు

## రూ.17 లక్షలకు పైగా హుండీ ఆదాయం.. అయినా కనీస వసతులు కరువు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన ప్రముఖ శైవక్షేత్రం శ్రీ నిత్యపూజ కోనలో భక్తులకు కనీస వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని శివభక్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా రూ.17 లక్షలకు పైగా హుండీ ఆదాయం వస్తున్నప్పటికీ క్షేత్రంలో మౌలిక వసతుల కల్పనపై ఎండోమెంట్ అధికారులు, ఆలయ నిర్వాహకులు తగిన శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. నిత్యపూజ కోనకు వెళ్లే సుమారు నాలుగు కిలోమీటర్ల రహదారి వర్షాలకు దెబ్బతిని పలుచోట్ల కోతకు గురైంది. మరమ్మతులు చేపట్టకపోవడంతో వాహనాలపై వెళ్లే భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అదేవిధంగా భక్తులు వినియోగించే మంచినీటి గుండాలు అపరిశుభ్రంగా మారినా వాటిని శుభ్రం చేసే చర్యలు చేపట్టడం లేదని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిత్యపూజ కోనకు వెళ్లే రహదారికి మరమ్మతులు చేపట్టడంతో పాటు మంచినీటి గుండాలను శుభ్రం చేసి భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించాలని శివభక్తులు కోరారు. లంకమల అభయారణ్యంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రాన్ని అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



# అంగన్వాడీలు, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయం

ప్రజాభూమి, సిద్ధవటం: చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్యాభివృద్ధితో పాటు గర్భిణులు, బాలింతల సంరక్షణలో అంగన్వాడీలు, ఆశా వర్కర్ల సేవలు అభినందనీయమని మండల బీజేపీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం ఎగువపేటలోని అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీలు, ఆశా వర్కర్లను ఘనంగా సత్కరించారు. ప్రధాని మోదీ సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు అమర్నాథ్ శర్మ, భాస్కర్‌రెడ్డి, బాలకృష్ణారెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, అంగన్వాడీలు సరోజినీదేవి, తిరుపతమ్మ, ఉమాదేవి, గోపాలమ్మ, సావిత్రమ్మ, సమీరాబేగం, ఆశా వర్కర్లు ఓబులమ్మ, పద్మజ, భారతి తదితరులు పాల్గొన్నారు.



# స్మశానవాటిక రహదారిలో ముళ్లపొదలు

ప్రజాభూమి, సిద్ధవటం: మండలంలోని వంతాటిపల్లె గ్రామంలో స్మశానవాటికకు వెళ్లే రహదారి ఇరువైపులా ముళ్లపొదలు విపరీతంగా పెరిగి రహదారిని కమ్మేయడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ముళ్లపొదలు మరింత పెరిగాయని, దీంతో రహదారి సరిగా కనిపించడం లేదని వారు తెలిపారు. తక్షణమే ముళ్లపొదలను తొలగించి రహదారిని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఈ విషయమై డిప్యూటీ ఎంపీడీవో మెహతాబ్ యాస్మిన్‌ను వివరణ కోరగా, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.



# పేదల ఆరోగ్యానికి కొండంత అండ - ముఖ్యమంత్రి సహాయ నిధి

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి చేతుల మీదుగా 70 కుటుంబాలకు రూ.45 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

ప్రజాభూమి, పులివెందుల

పేద ప్రజల కష్టాల్లో కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి అన్నారు. ఆపదలో ఉన్న పేదలకు భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక చేయూత అందిస్తున్నామని తెలిపారు. మంగళవారం పులివెందుల పట్టణంలోని తన నివాసంలో 70 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.45.38 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమా న్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందన్నారు. తీవ్ర అనారోగ్య సమస్యలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఊరటనిస్తోందని పేర్కొన్నారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నమ్మకాన్ని ఈ పథకం మరింత బలపరుస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

బుధవారం 07 అక్టోబరు 2026

# బస్సులో పరిచయం.. ప్రేమ పేరుతో మోసం

### రూ.20 లక్షల వరకు నగదు, బంగారం తీసుకున్నాడని ఆరోపణ.

### కండక్టర్‌పై చర్యలు తీసుకోవాలని తిరుపతి ఆర్ఎంకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశం

ప్రజా భూమిని ప్రతినిధి తిరుపతి.

చంద్రగిరి మండలం కొంగరవారిపల్లెకు చెందిన ఎం. బేబీ శాలిని తనకు ఎదురైన సమస్యను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి తనకు జరిగిన పరిణామాలను వివరించి, న్యాయం చేయాలని కోరారు. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. తాను చంద్రగిరి నుంచి తిరుపతికి ప్రతిరోజూ బస్సులో ప్రయాణించే క్రమంలో ఆర్టీసీ కండక్టర్ వి. సుబ్రహ్మణ్యంతో పరిచయం ఏర్పడిందని తెలిపారు. ఆ పరిచయాన్ని క్రమంగా పెంచుకున్న సుబ్రహ్మణ్యం తనను ప్రేమిస్తున్నానని నమ్మించి, తనను మోసం చేశాడని ఆరోపించారు. ప్రేమ పేరుతో తనపై నమ్మకం కలిగించిన అనంతరం వివిధ దశల్లో తన నుంచి సుమారు రూ. 20 లక్షల వరకు నగదును తీసుకున్నాడని ఆరోపించారు. ఫోన్‌పే ద్వారా పలుమార్లు నగదు బదిలీ చేయించుకున్నాడని, తనతో బంగారం కూడా



కొనిపించుకున్నాడని తెలిపారు. తన వద్ద నుంచి తీసుకున్న నగదు, బంగారం తిరిగి ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశాడని వాపోయారు. అదేవిధంగా, తనను ప్రేమిస్తున్నానని చెబుతూ తన వెంట పడి, తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు ఆరోపించారు. ఈ పరిణామాలతో తాను తీవ్ర మానసిక వేదనకు గురయ్యానని, తనకు న్యాయం చేయాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కోరారు. తన వద్ద ఉన్న ఫోన్‌పే లావాదేవీల వివరాలు, ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, బంగారం కొనుగోలుకు సంబంధించిన బిల్లులు, ఇతర ఆధారాలను కూడా మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాధితురాలు తన సమస్యను వివరించిన వెంటనే మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తిరుపతి ఆర్టీసీ ఆర్ఎం (రీజినల్ మేనేజర్)కు వీడియో కాల్ చేసి సమస్యను వివరించారు. బాధితురాలు చేసిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని, సంబంధిత కండక్టర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రజలకు సేవ చేయాల్సిన ఆర్టీసీ సిబ్బంది తమ విధుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రయాణికులతో ముఖ్యంగా మహిళలతో మర్యాదగా, బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఇలాంటి ఆరోపణలు ఎదురైనప్పుడు విషయాన్ని తేలికగా తీసుకోకుండా నిజానిజాలను పూర్తిస్థాయిలో విచారించి, తప్పు చేసినట్లు తేలితే నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్ఎంను మంత్రి ఆదేశించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, సిబ్బంది ప్రవర్తనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బాధితురాలికి చట్టపరంగా న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు. మహిళల భద్రత, గౌరవానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, బాధితులకు అండగా ఉంటామని మంత్రి స్పష్టం చేశారు.

## 22 ఏ, వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణీ, రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

22 ఏ, వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణీ, రీ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ( సి సి ఎల్ ఏ) మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) జి.జయలక్ష్మి జిల్లా జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఏపీ సచివాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల పైన ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ( సి సి ఎల్ ఏ) మరియు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (స్పెషల్ సీఎస్) సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టరేట్,నుండి డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, డిఆర్ఓ జి.నరసింహులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూపరిపాలన, రెవెన్యూలకు సంబందించి 22 ఏ, వెబ్ ల్యాండ్, పట్టాదారు పాసు బుక్స్ పంపిణీ, రీ సర్వే, మాన్యువల్ రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, ఐవిఆర్ఎస్, ఐవిఆర్ఎస్ తదితర అంశాల పై ఆంధ్రప్రదేశ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ( సి సి ఎల్ ఏ) ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. వెబ్ ల్యాండింగ్ కు సంబంధించి ప్రక్రియ వేగవంతం చేశామని, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కి సంబంధించి 38 సైకిల్స్ ఇప్పటికే పూర్తయి అయ్యాయని, మరో 37 పనులు పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, మొత్తం 75 పనులు పూర్తి చేసేందుకు లక్ష్యం నిర్దేశించుకున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో తిరుపతి,శ్రీకాళహస్తి ఆర్డీవోలు రామ్మోహన్,భానుప్రకాష్ రెడ్డి, ల్యాండ్ అండ్ సర్వే అధికారి రాంప్రసాద్, సెక్షన్ సూపరింటెండెంట్స్, రెవెన్యూ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు..




## టౌన్ సర్వీసులు లేక.. పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణికులు, విద్యార్థుల అవస్థలు

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట

రేణిగుంట ఆర్టీసీ బస్టాండ్‌కు గత కొన్ని రోజులుగా టౌన్ సర్వీస్ బస్సులు సక్రమంగా అందుబాటులో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజలు తప్పనిసరి పరిస్థితుల్లో పల్లె వెలుగు బస్సులను ఆశ్రయించాల్సివస్తోంది. చంద్రగిరి రేణిగుంటటౌన్ సర్వీసులు సక్రమంగా రాకపోవడంతోపల్లె వెలుగు బస్సుల్లో రద్దీ పెరుగుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సుల కోసం ప్రయాణికులు, నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. రద్దీ కారణంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరింత ఇబ్బందులు పడుతున్నట్లు చెబుతున్నారు. ఈ సమస్యను ఆసరాగా చేసుకున్నా కొందరు ప్రైవేటు ఆటో డ్రైవర్ లు ప్రయాణికుల వద్ద అందినకాడికి దండుకుంటూ దోచుకుంటూ వ్యవహరిస్తున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని టౌన్ సర్వీసులను వెంటనే పునరుద్ధరించి, అవసరమైన సంఖ్యలో బస్సులు నడపాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు. టౌన్ సర్వీసుల కొరతకు కారణం ఏపీఎస్ఆర్టీసీ నిర్వహణలోపమా? లేక స్థానిక పాలకుల నిర్లక్ష్యమా? అని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. సమస్యపై ఆర్టీసీ అధికారులు స్పందించి తగినచర్యలుతీసుకోవాలని చంద్రగిరి ఉ రేణిగుంట సర్వీసులు పెంచాలని కాలేజీ విద్యార్థులు, ప్రయాణికులు కోరుతున్నారు.



## నాయుడుపేట బీడీ కాలనీలో విజయవంతంగా ఉచిత వైద్య శిబిరం

### పేదలకు అండగా ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ.. హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట

నాయుడుపేట పట్టణంలోని బీడీ కాలనీ సమీపంలో 'ఆదవరం ఫౌండేషన్ ట్రస్ట్' మరియు 'ఎన్ఎస్ఆర్ కాలనీ యూత్ మహేంద్ర అండ్ టీమ్' సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం మంగళవారం వైభవంగా నిర్వహించబడింది. ఈ వైద్య శిబిరంలో ఈఎన్‌టీ నిపుణురాలు డాక్టర్ నీలిమా ప్రియదర్శిని, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ అనుదీప్ ఆదవరం ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన బాధితులకు అవసరమైన ఉచిత వైద్య సలహాలు అందించడంతో పాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుదీప్ మాట్లాడుతూ.. గతంలో ఎన్ఎస్ఆర్ కాలనీలోనూ ఉచిత వైద్య శిబిరం నిర్వహించి ప్రజల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం అందించామని, ఇప్పుడు బీడీ కాలనీలో కూడా విజయవంతంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన మహేంద్ర అండ్ టీమ్‌కు, మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రజాక్షేమం కోసం మరిన్ని ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. స్థానిక పేద, మధ్యతరగతి ప్రజలు ఈ అవకాశాన్ని విశేషంగా వినియోగించుకోవడమే కాకుండా, తమ ప్రాంతంలో ఉచితంగా సేవలు అందించిన వైద్య బృందానికి మరియు నిర్వహణ కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తురక మహేంద్ర, పారిచర్ల సాయి తేజ, అనిల్, అశోక్, దినేష్, గిరి, నాగార్జున, వెంకటరాజా, హర్ష, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సదుం సుబ్రహ్మణ్యం 10 వ వర్ధంతి..

**–పేదలకు అన్నదానం చేసిన తనయుడు వాల్మీకి జిల్లా అధ్యక్షుడు శోభన్ బాబు**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి

వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు సదుం శోభన్ బాబు తండ్రి సదుం సుబ్రహ్మణ్యం 10 వ వర్ధంతి తిరుపతి వాల్మీకి సర్కిల్ నందు ఘనంగా జరిగింది ఈ సందర్భంగా ఆయన సంఘం నాయకులతో కలిసి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం తండ్రి జ్ఞాపకార్థం నిరుపేదలకు సుమారు 200 మందికి అన్నదానం చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన తండ్రి సదుం సుబ్రహ్మణ్యం రుణం తీర్చుకునేందుకు ప్రతియేటా జిల్లా వ్యాప్తంగా నిరుపేదలకు, వృద్ధులకు , వికలాంగులకు పలు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో కుమారుడు తిరుపతి జిల్లా వాల్మీకి సంఘం నాయకులు తలారి బాలయ్య రమేష్ బాబు జ్యోతి సరళ రంజిత్ కుమార్ మురళి తేజస్విని యశ్వంత్ సాయి తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు "జగనన్న ఐడీ కార్డులే" శ్రీరామరక్ష: మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

- తొట్టంబేడు మండల వైఎస్సార్‌సీపీ ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహణ
- కూటమి బెదిరింపులకు భయపడేది లేదు -- కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటాం
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పిలుపు.

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

"ఆంజనేయస్వామికి శ్రీరాముడు ఏ విధంగా ఐతే రక్షగా నిలిచారో, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు జగనన్న ఇచ్చే ఐడీ కార్డులే శ్రీరామరక్షగా నిలుస్తాయి" అని శ్రీకాళహస్తి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఉద్ఘాటించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసేందుకు ప్రతి కార్యకర్తా ఒక సైనికుడిలా రణరంగంలోకి దిగాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో, ఆయన అధ్యక్షతన తొట్టంబేడు మండల వైఎస్సార్‌సీపీ విస్తృత స్థాయి ఆత్మీయ సమావేశం అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న నాయకులు, క్షేత్రస్థాయి కార్యకర్తలకు బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ అధికారిక గుర్తింపు (ఐడీ) కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది. ప్రతి గ్రామంలోనూ ప్రజాదరణ, అంకితభావం ఉన్న నాయకులనే అభ్యర్థులుగా బరిలోకి దింపుతాం. పోటీ చేసే నాయకులకు పార్టీ తరఫున పూర్తిస్థాయి సహాయ సహకారాలు ఉంటాయి. అధికార కూటమి బెదిరింపులకు, వేధింపులకు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. వైఎస్సార్‌సీపీ క్షేత్రస్థాయి పునాదులు అత్యంత బలంగా ఉన్నాయి. కార్యకర్తలకు ఏ చిన్న కష్టం వచ్చినా తాను ముందుండి అండగా ఉంటానని హామీ ఇస్తున్నాను. జగనన్న ప్రభుత్వ హయాంలో ప్రతి ఇంటికీ అందిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉంది. రాబోయే 2029 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టడమే వైఎస్సార్‌సీపీ సైన్యానికి ఉన్న అంతిమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు, తొట్టంబేడు మండల ప్రెసిడెంట్ డా.కొగిల సుబ్రహ్మణ్యం, కోవి చంద్రయ్య నాయుడు, భాస్కర్ రెడ్డి, మాజీగ్రూజా చైర్మన్ మణి నాయుడు, శ్రీరాములు రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కృష్ణయ్య, అల్లయ్య, గిరి రెడ్డి, నరసింహ నాయుడు, సుబ్రహ్మణ్యం, వెంకీ, సుబ్బరాయులు, రాజ్ ప్రకాష్, మణి, శివ రెడ్డి, సాయి బాబా నాయుడు, చెంగాళ్ రాయులు, పెంచులయ్య, చింత రాజేంద్ర, గిరి, నరేష్, సుబ్బయ్య, భాను రెడ్డి సంగవరం, దీపక్ రెడ్డి, నాగరాజు, శివ రెడ్డి, నరేష్ రెడ్డి, ప్రసాద్, వినాయక రెడ్డి, వీరస్వామి, నరేష్, షరీఫ్, షబ్బీర్, చైతన్య రెడ్డి, రవి, మరియు తదితరులు పాల్గొన్నారు



## పిల్లమేడు గ్రామంలో బీజేపీ కార్యవర్గ సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలోని పిల్లమేడు గ్రామంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మండల కమిటీ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. బీజేపీ మండల అధ్యక్షుడు వెడాం కిష్టయ్య మరియు నాయకులు గురవయ్యల అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. నెలవారీ సంస్థాగత సమీక్షలో భాగంగా నిర్వహించిన ఈ సమావేశాన్ని తొట్టంబేడు మండల ఇన్ ఛార్జ్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.వి. అమర్ నాథ్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మెళగారం సుబ్రహ్మణ్యం రెడ్డి హాజరయ్యారు.

**పార్టీ బలోపేతమే లక్ష్యం:**

ఈ సందర్భంగా ముఖ్య అతిథి కోలా అనంద్ గారు మాట్లాడుతూ రాష్ట్రంలో బీజేపీని గ్రామీణ స్థాయి నుండి మరింత బలోపేతం చేయడానికి విస్తృత సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రధాని నరేంద్ర మోదీ పాలనా అందించే ఫలాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

**పంచాయతీ ఎన్నికలకు సమర శంఖం:**

రాబోయే పంచాయతీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ వ్యూహాలపై ఈ సమావేశంలో సమగ్రంగా సమీక్షించారు. గ్రామ స్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సంసిద్ధం చేయాలని, ప్రజలతో నిరంతరం మమేకమై పనిచేయాలని నాయకులు శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పుల్లయ్య నాయుడు, గురవయ్య ,మండల ప్రధాన కార్యదర్శిలు కుమార్, బాలాజీ, మరియు సురేష్ , శీకర్ నాయుడు, పవన్, వెంకటేశ్, సుబ్రహ్మణ్యం,శివ, అంకయ్య మండల, గ్రామ స్థాయి బీజేపీ నాయకులు, బూత్ స్థాయి ఇన్ ఛార్జీలు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## తిరుపతి జిల్లా రవాణా శాఖలో ఆన్లైన్ సేవల్లో ప్రజల పడుతున్న ఇబ్బందని తక్షణమే ప్రభుత్వం పరిష్కారం చేయాలి - సిఐటియు డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.

డ్రైవర్లు, వాహన యజమానులు, , రైతులు ఎదుర్కొంటున్న రవాణా శాఖ సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ వినతిపత్రం– గురించి. ఈ సందర్భంగా సిఐటియు డ్రైవర్ యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ డ్రైవర్లు, వాహన యజమానులు, రైతులు రవాణా శాఖకు సంబంధించిన వివిధ సేవల కోసం ప్రతిరోజూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ వ్యవస్థలో సాంకేతిక సమస్యలు, స్లాట్‌ల కొరత, పత్రాల నవీకరణ జరగకపోవడం, (హెచ్ ఎస్ ఆర్ పి)నంబర్ ప్లేట్లలో క్యూ ఆర్ కోడ్,సమస్యల కారణంగా వాహన యజమానులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సౌకర్యంగా ఉండాల్సింది పోయి, ఆన్‌లైన్ సాంకేతిక సమస్యల కారణంగా డ్రైవర్లు, వాహన యజమానులు (ఆర్ టి ఓ)కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని (సీఐటీయూ)డిమాండ్ చేస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్ సమస్యను వెంటనే పరిష్కరించాలి. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు వాసు. స్కూల్ బస్సు డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఉమాపతి. స్కూల్ బస్సు డ్రైవర్ నాయకులు సురేష్. కళ్యాణ్. హేమనాథ్. ముని రాజా. కార్తీక్. శ్రీధర్. భాస్కర్. దీప. గోపి. ఈ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో గ్రామీణ వైద్య సేవలకు నూతన ఉత్తేజం!

### కలెక్టరేట్ నుండి వర్చువల్ విధానంలో బి.వి.పురం, అక్కుర్తి విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవ మరియు ఆదేశాల మేరకు, ఈరోజు కలెక్టరేట్ ప్రాంగణం నుండి వర్చువల్ మోడ్ (రైట్ కనెక్టివిటీ) ద్వారా బి.వి.పురం మరియు అక్కుర్తి గ్రామాలకు సంబంధించిన నూతన 'విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లను' జిల్లా కలెక్టర్ మరియు ప్రజాప్రతినిధులు కలిసి అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి వద్దకే నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉన్నత లక్ష్యంతో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మార్గదర్శకత్వంలో ఈ ఆరోగ్య కేంద్రాలను అందుబాటులోకి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడకుండా, తక్షణ ప్రాథమిక చికిత్స అందుబాటులో ఉండేలా ఈ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముందుకు సాగుతున్నారని తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు, మరియు నాయకులు,దొరై రాజిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్ర, శివ సుదర్శన్ రెడ్డి, సతీష్, రాఘవరెడ్డి, రఘు తదితరులు వర్చువల్ విధానంలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.




## వి బి జి రామ్ జి ఉద్యోగుల వేతనాల సమస్యలను పరిష్కరించండి

**జిల్లా కలెక్టర్ కు వి బి జి రామ్ జి ఉద్యోగుల జేఏసీ నాయకులు వినతి.**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం.

జిల్లాలో గ్రామీణాభివృద్ధి శాఖ వి బి జి రామ్ జి పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల దీర్ఘకాలిక వేతనాల పెంపు సమస్యను పరిష్కరించాలంటూ జిల్లా వి బి జి రామ్ జి ఉద్యోగుల జేఏసీ నాయకులు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ను కలిసి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాన్ని అందజేశారు. వి బి జి రామ్ జి ( నరేగా ) విధులు నిర్వర్తిస్తున్న వివిధ స్థాయిలోని ఉద్యోగుల జీతభత్యాలను గత ఏడు సంవత్సరాలుగా పెంచలేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఉద్యోగుల వేతనాలు పెంపుపై ప్రభుత్వం రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేసి నివేదికలు కూడా ప్రభుత్వానికి అందజేసింది, కానీ వేతనాల పెంపు ఊసే లేదని , చాలీచాలని జీతాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం మంజూరు చేసిన ఈ హెచ్ ఎస్ (హెల్త్ కార్డులను) వి బిజి రామ్ జీ పథకంలో పనిచేసే ఉద్యోగులకు కూడా ఇవ్వాలని కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ స్పందిస్తూ విబిజి రామ్‌జి ఉద్యోగుల జీతభత్యాలు పెంపుపై, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌తో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని జేఏసీ నాయకులకు హామీ ఇచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కి జేఏసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎపిఒ ల సంఘనేత లు పి. సుజాత, వై మహేష్, హెచ్.ఆర్.మేనేజర్ సి.హరిక్రిష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ ఉ అకౌంట్స్ అసిస్టెంట్స్ తిరుపతి జిల్లా సంఘం అధ్యక్షులు ఎ. గోవర్ధర్, వై.భాను ప్రసాద్, యం.యస్. జ్యోతి ఆచారి, టి.గోపి, ఎపిఇ ఎ.మహేష్, సాంకేతిక సహాయకుల సంఘం అధ్యక్షులు సి.వెంకటాచలపతి, జె.ఇ. డి.జయకుమార్, ప్లాంటేషన్ సూపర్వైజర్స్ ప్రమీల, మేట్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ బి.మనోజ్, ఆఫీస్ సబార్డినేట్స్ వి.వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

బుధవారం 07 అక్టోబరు 2026


# తిరుపతి జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 'రాష్ట్రీయ పోషణ్ మాహ్' జిల్లా స్థాయి కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





జిల్లా కలెక్టరేట్‌లోని మీటింగ్ హాల్‌లో ఈరోజు 9వ రాష్ట్రీయ పోషణ్ మాహ్ జిల్లా స్థాయి కార్యక్రమం అత్యంత విజయవంతంగా జరిగింది. "హమారీ అంగన్‌వాడీ – హమారీ జిమ్మేదారీ" (మన అంగన్‌వాడీ – మన బాధ్యత) అనే ప్రధాన థీమ్‌తో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీమతి వసంత బాయి, నోడల్ ఆఫీసర్ శ్రీమతి వాసంతి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శాంత కుమారి మరియు టాటా ట్రస్ట్ ప్రతినిధి శ్రీమతి అమరావతి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు మరియు ఆరేళ్లలోపు పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించడంలో, ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా స్థానికంగా లభించే చిరుధాన్యాలు, తక్కువ ఖర్చుతో కూడిన ప్రోటీన్లతో కూడిన పౌష్టికాహారం తీసుకోవడంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన, తాజా వేడి భోజనం అందించడంతో పాటు, పిల్లల మెదడు వికాసానికి తొలి 1000 రోజుల ప్రాముఖ్యతను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం అందేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో వైద్య మరియు శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో తల్లులు, పిల్లల ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డాక్టర్ శాంత కుమారి మరియు టాటా ట్రస్ట్ ప్రతినిధి అమరావతి పలు సూచనలు చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల సీడీపీఓలు అంగన్‌వాడీ సూపర్వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశా కార్యకర్తలు మరియు ఇతర సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో పోషణ్ మాహ్ లక్ష్యాలను నూరు శాతం సాధించాలని ఈ సందర్భంగా సిబ్బందికి అధికారులు పిలుపునిచ్చారు.

# క్లీన్ ఎనర్జీ దిశగా ఆంధ్రప్రదేశ్ - వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా

- కాల్ సెంటర్లను బలోపేతం చేయాలి -విద్యుత్ ప్రమాదాలను నిరోధించేందుకు చర్యలు
- విద్యుత్ రంగంపై ముఖ్యమంత్రి నిరంతర సమీక్ష
- ఎంఎన్ఆర్ఇ గణాంకాల మేరకు లక్ష సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు అభినందనీయం
- ఎపిఎస్పిడిసిఎల్ సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,





రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగా విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును సరఫరా చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఏపీఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం ఇంధన శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎపిఎస్పిడిసిఎల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్లీన్ ఎనర్జీ దిశగా పయనిస్తుండడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 100 గిగావాట్ల ఇంధన ఉత్పత్తి సామర్థ్యంతో ప్రాజెక్టుల నిర్మాణానికి ఒప్పందాలు జరిగాయని, ఈ పనులు జరుగుతున్నాయని వివరించారు. ఎల్నినో ప్రభావంతో జల విద్యుత్ ఉత్పత్తి తగ్గిపోవడంతో థర్మల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తిపైనే ఆధారపడడంతో విద్యుత్ కొరతతో కొంతమేరకు ఇబ్బందికర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నప్పటికీ విద్యుత్ రంగ అధికారులు, సిబ్బంది కృషితో సమస్యల్ని అధిగమించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు వీలుగా రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో అధికారులు, సిబ్బంది కొరతను అధిగమించేందుకు 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల నియామకాలను చేపట్టడం జరుగుతోందని తెలిపారు. త్వరలోనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని తెలిపారు.

**విద్యుత్ రంగంపై ముఖ్యమంత్రి నిరంతర సమీక్ష**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలందిండంతోపాటు పిఎం సూర్యఘర్ పథకం కింద రాష్ట్రంలోని 6 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను అమర్చే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం సమీక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ పనులను సకాలంలో పూర్తి చేయాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఎన్ఆర్ఇ గణాంకాల మేరకు ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై కేవలం 6 నెలల కాలంలోనే రికార్డు స్థాయిలో ఒక లక్ష సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా రూఫ్ టాప్ సోలార్ అంశంలో జాతీయ స్థాయిలో రాష్ట్రం నాల్గవ స్థానంలో నిలవడం గొప్ప విషయమన్నారు. జాతీయస్థాయిలో విద్యుత్ రంగాన్ని అగ్రగామిగా నిలపడమే ముఖ్యమంత్రి ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు. విద్యుత్ శాఖపై ముఖ్యమంత్రికి ప్రత్యేక అభిమానం వుందని, విద్యుత్ ఉద్యోగుల సంక్షేమానికి ఆయన ప్రాధాన్యతనిస్తున్నారని వివరించారు.

**ఆర్డిఎస్ఎస్ పనులు వేగవంతం**

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో పునరుత్పాదక విద్యుత్ పంపిణీ పథకం (ఆర్డిఎస్ఎస్) కింద విద్యుత్ వ్యవస్థ బలోపేతం పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనుల్లో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించినట్లయితే సంబంధిత కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పనుల్లో వేగాన్ని పెంచాలని, నాణ్యతలో ఎటువంటి రాజీ వుండబోదని తెలియజేశారు. పిఎం–కుసుమ్ పథకం కింద ఫీడర్ లెవెల్ సోలరైజేషన్ పనుల్ని వేగవంతం చేయాలని అధికారులను అదేశించారు. తద్వారా రైతులకు పగటిపూట 9 గంటల విద్యుత్తును సరఫరా చేసేందుకు ఈ పథకం దోహదపడుతుందన్నారు.

**సేవా కేంద్రాన్ని బలోపేతం చేయాలి**

విద్యుత్ పంపిణీ సంస్థల్లో విద్యుత్ వినియోగదారుల సేవాకేంద్రం (1912)ను బలోపేతం చేయాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. వినియోగదారుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా విద్యుత్ సమస్యలు సత్వరం పరిష్కారం అయ్యే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ ప్రక్రియలో వినియోగదారులకు సకాలంలో సమాచారం అందే విధంగా అధికారులు అసరమైన చర్యలు చేపట్టాలని కోరారు. వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించడం ద్వారానే వినియోగదారుల సంతృప్త స్థాయిని పెంచేందుకు అవకాశం వుంటుందన్నారు.

**విద్యుత్ ప్రమాదాలను నిరోధించండి**

రాష్ట్రంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మంత్రి సూచించారు. నివాస సముదాయాల్లో విద్యుత్ లైన్లు చేతికి అందే ఎత్తులో వుండడం, ప్రమాదకర స్థితిలో ట్రాన్స్ ఫార్మర్లు వున్న ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాలు చోటుచేసుకోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్ లైన్లను ఏర్పాటు చేసే సందర్భంలోని ఇటువంటి ప్రమాదాల నేపథ్యాన్ని ముందుగానే గ్రహించి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు చోరీకి గురికాకుండా సాంకేతికంగా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.

**పారిశ్రామిక వినియోగదారులకు సత్వర సేవలు**

విద్యుత్ సంస్థల పరిధిలో పారిశ్రామిక వినియోగదారులకు మెరుగైన, సత్వర సేవలను అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని మంత్రి సూచించారు. వినియోగదారులను పదేపదే కార్యాలయాల చుట్టూ తిప్పుకోవద్దని, సర్వీసులను త్వరితగతిన మంజూరు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ సర్వీసులను సకాలంలో మంజూరు చేయాలని, రైతుల పండ్ల తోటలు దెబ్బతినకుండా అధికారులు, సిబ్బంది తమవంతు సహకారాన్ని అందించాలని సూచించారు. విద్యుత్ రంగంలో పెరుగుతున్న వినియోగానికి అనుగుణంగా సబ్–స్టేషన్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ముందుగా స్థల సేకరణను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా సబ్–స్టేషన్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

**ఎపిఎస్పిడిసిఎల్లో 46 మందికి కారుణ్య నియామక పత్రాల వంపిణీ**

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో కారుణ్య నియామకాల కింద 46 మందికి ఉద్యోగల నియామక పత్రాలను మంగళవారం సంస్థ కార్పొరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉద్యోగుల సమిష్టి కృషి కారణంగానే వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో కారుణ్య నియామకాల ప్రక్రియలో భాగంగా గత యేడాది డిసెంబరు 22న 50 మందికి, ఈ యేడాది ఏప్రిల్ 24న 18 మందికి, తాజాగా నేడు మరో 46 మందికి ఉద్యోగ నియామక పత్రాలను అందజేసినట్లు తెలిపారు. కూటిమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎపిఎస్పిడిసిఎల్లో 215 మందికి కారుణ్యనియామకాల కింద ఉద్యోగ అవకాశాలను కల్పించామని వివరించారు. విద్యుత్ ఉద్యోగులు మరింత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ సంస్థను మరింత అభివృద్ధిపథంలో నడిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఎపిఎస్ పిడిసిఎల్ డైరెక్టర్ (టెక్నికల్) కె. గురవయ్య, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి)పి. అయూబ్ ఖాన్, చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, ఆర్. పద్మ, ఎన్. శోభావాలెంటీనా, సిహెచ్ రామచంద్రరావు, ఎం. మురళీకుమార్, కె. సంపత్ కుమార్, ఎస్. రమణ, ఎ. శ్రీనివాసబాబు, ఎం. శ్రీకాంత్, జి. సుధాకర్ బాబు, ఓఎస్ డి ఎం. ఉమాపతి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె. జనార్ధన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# భూసేకరణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

**పెండింగ్ భూసేకరణ అంశాలను ప్రాధాన్యతతో పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

**రైల్వే, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు భూసేకరణ వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**

లిప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



రైల్వే ప్రాజెక్ట్, భూసేకరణ, జాతీయ రహదారులు పనులు సంబంధించి పలు భూ సంబంధిత పెండింగ్ నిర్మాణ పనులను ప్రణాళికభద్దంగా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి భూ సేకరణ పనుల పై జాయింట్ కలెక్టర్ ఆర్. గోవింద రావుతో కలసి జిల్లాలోని తహశీల్దార్లు, ఆర్.డి.ఓ లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్ , శ్రీకాళహస్తి ఆర్ డి ఓ బాను ప్రకాష్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ పి.డి. వెంకటేశ్వరులు, ఏపీఐఐసీ తిరుపతి జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి, శ్రీ సిటీ జనరల్ మేనేజర్ భగవాన్, సంబంధిత తహసీల్దార్లు, డెప్యూటీ తహసీల్దార్లు, సెక్షన్ అధికారులు భూసేకరణ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల వారీగా భూసేకరణ పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న అంశాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. అవార్డు ప్రక్రియ పూర్తయిన గ్రామాల్లో సంతకాలు, నిధుల బదిలీ, పరిహారం చెల్లింపులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గూడూరు––రేణిగుంట రైల్వే ప్రాజెక్టుతో పాటు ఇతర రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన మార్కెట్ విలువల నిర్ధారణ, వెరిఫికేషన్, అవార్డు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మిగిలిన ప్రతిపాదనలను పరిశీలించి ఈ వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, డాటెడ్ ల్యాండ్స్, పెండింగ్ ఎక్స్‌టెంట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత రెవెన్యూ, సర్వే అధికారులు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన నోటిఫికేషన్లు జారీ చేసి తదుపరి ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. శ్రీకాళహస్తి ప్రాంతానికి సంబంధించిన భూసేకరణ అంశాలను సమీక్షిస్తూ.. హ్యాండోవర్ చేసిన భూములు, అవార్డు ప్రొసీడింగ్స్‌లో ఉన్న సర్వే నంబర్లను సరిపోల్చాలని, ఏమైనా మిస్సింగ్ ఉంటే వెంటనే గుర్తించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. టిటిడి భూములకు సంబంధించి 22–ఏ నుంచి తొలగించాల్సిన భూముల వివరాలను కూడా త్వరగా సిద్ధం చేయాలని సూచించారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీల కు సంబంధించి అభ్యంతరాల పరిశీలన, తుది నివేదిక తయారీ, కమిషన్‌కు ప్రతిపాదనలు పంపడం వంటి ప్రక్రియలను వేగవంతం చేయాలని తెలిపారు. ఆమోదం పొందిన ఎక్స్‌గ్రేషియా, పరిహారం మొత్తాలను లబ్ధిదారులకు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ రహదారుల పరిధిలోని ఆలయాల తరలింపు, ప్రత్యామ్నాయ స్థలాల ఏర్పాటు వంటి అంశాలను ఎండోమెంట్, టిటిడి, రెవెన్యూ శాఖల సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పెండింగ్ అంశాలను వచ్చే సమీక్ష నాటికి పరిష్కరించి, ప్రాజెక్టుల పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి అధికారి తన పరిధిలోని పెండింగ్ పనులకు స్పష్టమైన గడువు నిర్ణయించుకుని, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

## కరాటేలో నేషనల్ లెవెల్ లో మొదటి బహుమతి సాధించిన శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్ రెండవ తరగతి విద్యార్థినీ కె.ప్రియదర్శిని

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్




అక్టోబరు 4 వ తేదీ ఆదివారం చెన్నై లో జరిగిన అండర్ 7 ఇయర్స్ విభాగంలో నేషనల్ లో కరాటే లో మొదటి బహుమతి సాధించినది. ఎంజిఎం ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య మాట్లాడుతూ ఎంజిఎం ఇన్స్టిట్యూషన్స్ చదువులతో పాటు క్రీడలకు కూడా అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఈ సందర్భంగా క్రీడలలో ఇంకా ముందుకు వెళ్లాలని విద్యార్థికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ గుడ్లూరు ఐశ్వర్య హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు మరియు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ వీర మహిళ పూజితకి శుభాకాంక్షలు తెలిపిన పేట బ్రదర్స్ మిత్రబృందం



ప్రజా భూమి ప్రతినిధి తొట్టంబేడు

మండలంలోని కాసరం పంచాయతీ నందు ఓటింగ్ పద్ధతిలో ప్రథమ స్థానంలో నిలిచి పాఠశాల అభివృద్ధి మరియు పర్యవేక్షణ కమిటీ చైర్మన్ గా నియమితులైన వీర మహిళ పూజితకి జనసేన పార్టీ కార్యాలయం నందు శుభాకాంక్షలు తెలిపిన జనసేన పార్టీ నాయకులు పేట బ్రదర్స్ మిత్రబృందం ఈ సందర్భంగా పూజిత మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి పరిచేదిశగా కృషి చేస్తానని పాఠశాలలోనీ విద్యార్థుల తల్లిదండ్రుల సలహాలు సూచనలు తీసుకుని సంబంధిత అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లడమే కాకుండా పంచాయతీలోని ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి విద్యార్థుల చేర్పించడంలో కూడా కృషి చేస్తానని తెలపడం జరిగింది

# రేణిగుంట పోలీస్ స్టేషన్లో డిప్యూటీ తాసిల్దారుకు శిక్షణ

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో శిక్షణ నిమిత్తం రిపోర్ట్ చేసుకున్న ప్రొబేషనరీ డిప్యూటీ తహశీల్దార్ తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ (ఎస్పీ) ఆదేశాల మేరకు, ప్రొబేషనరీ డిప్యూటీ తహశీల్దార్‌గా ఎంపికైన షేక్ యజ్దాని బాషా శాంతిభద్రతల (లాడ ఆర్డర్) నిర్వహణ మరియు పోలీస్ పరిపాలనా వ్యవహారాలపై క్షేత్రస్థాయి అవగాహన నిమిత్తం రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా వారు వారం రోజుల పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించనున్నారు. ఈ సమయంలో: శాంతిభద్రతల పరిరక్షణ ప్రక్రియ– పోలీస్ – రెవెన్యూ శాఖల సమన్వయం– భూవివాదాలు, ఆందోళనల సమయంలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బాధ్యతలు బందోబస్తు నిర్వహణ, నేర దర్యాప్తు మరియు రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాలపై రేణిగుంట పోలీస్ అధికారులు వారికి సమగ్ర శిక్షణ మరియు క్షేత్రస్థాయి అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్‌స్పెక్టర్/అధికారులు ప్రొబేషనరీ డిప్యూటీ తహశీల్దార్ షేక్ యజ్దాని బాషాకి స్వాగతం పలికి, శిక్షణ విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ (ఎస్ హెచ్ ఓ), రేణిగుంట పోలీస్ స్టేషన్లో శిక్షణ నిమిత్తం రిపోర్ట్ చేసుకున్న ప్రొబేషనరీ డిప్యూటీ తహశీల్దార్ –తిరుపతి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ (ఎస్పీ) ఆదేశాల మేరకు, ప్రొబేషనరీ డిప్యూటీ తహశీల్దార్‌గా ఎంపికైన శ్రీ షేక్ యజ్దాని బాషా శాంతిభద్రతల నిర్వహణ, పోలీస్ పరిపాలనా వ్యవహారాలపై క్షేత్రస్థాయి అవగాహన నిమిత్తం రేణిగుంట పోలీస్ స్టేషన్‌లో రిపోర్ట్ చేసుకున్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగావారు వారం రోజుల పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వర్తించనున్నారు. ఈ సమయంలో: శాంతిభద్రతల పరిరక్షణ ప్రక్రియ. పోలీస్ – రెవెన్యూ శాఖల సమన్వయం భూవివాదాలు, ఆందోళనల సమయంలో ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ బాధ్యతలు– బందోబస్తు నిర్వహణ, నేర దర్యాప్తు మరియు రికార్డుల నిర్వహణ వంటి కీలక అంశాలపై రేణిగుంట పోలీస్ అధికారులు వారికి సమగ్ర శిక్షణ మరియు క్షేత్రస్థాయి అవగాహన కల్పించనున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఇన్‌స్పెక్టర్/అధికారులు ప్రొబేషనరీ డిప్యూటీ తహశీల్దార్ షేక్ యజ్దాని బాషా గారికి స్వాగతం పలికి, శిక్షణ విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.

## ముచ్చివోలులో జనసేన నాయకుల ఆత్మీయ భేటీ

**- జనసేన బలోపేతానికి నేతల సమిష్టి సంకల్పం**

**- మిద్దెల హరి - సత్రవాడ ప్రవీణ్ కు ఆత్మీయ స్వాగతం**

**- పార్టీ బలోపేతం, స్థానిక ఎన్నికలపై కీలక చర్చ**



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్

మంగళగిరిలో జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో ఇటీవల పార్టీలో చేరిన మిద్దెల హరి సత్రవాడ ప్రవీణ్ ముచ్చివోలులో జనసేన సీనియర్ నాయకులు, శ్రీకాళహస్తి బోర్డు సభ్యులు దండి రాఘవయ్యని, దండి నరేంద్రను ఆత్మీయంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు, రాబోయే మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, పంచాయతీ ఎన్నికలు, అలాగే పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసే వ్యూహాలపై చర్చించారు. పార్టీలో గ్రూపులకు, విభేదాలకు తావులేకుండా ఒకే టీమ్‌గా పనిచేయాలని ఏకాభిప్రాయానికి వచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్న పాత కేడర్‌కు గౌరవం, గుర్తింపు ఇస్తూనే, జనసేన సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ప్రజాసేవా దృక్పథంతో ఆకర్షితులై పార్టీలోకి వస్తున్న నూతన నాయకులు, కార్యకర్తలు, ప్రజలను సాదరంగా ఆహ్వానిస్తూ అందరినీ కలుపుకుని ముందుకు సాగాలని నిర్ణయించారు. పాత నాయకుల అనుభవం, కొత్త నాయకత్వ ఉత్సాహం, ప్రజల భాగస్వామ్యంతో జనసేనను శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మరింత బలమైన ప్రజా శక్తిగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. నవ సమాజ నిర్మాణం .. జనసేనతో సాధ్యం.. రండి కలసి పనిచేద్దాం.

## పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా సురేష్ కుమార్..!



ప్రజా భూమి ప్రతినిధి, పాకాల:
పాకాల మండలం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గా డాక్టర్ కట్టెపోగు సురేష్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఉన్నత విద్య కమిషనర్ డాక్టర్ నారాయణ్ భరత్ గుప్తా పాకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గా డాక్టర్ సురేష్ కుమార్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా డాక్టర్ సురేష్ కుమార్ కు అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ కుమార్,అధ్యాపకులు మాశిలామణి,చిట్టికళావతి, మోహనో బెహరా,ఈశ్వర బాబు,రమణమ్మ లు పాల్గొన్నారు.

## గంగమ్మ ఆలయ గర్భగుడి పునఃనిర్మాణానికి రూ. 1.50 లక్షల విరాళం అందజేసిన లక్ష్మి గోపికృష్ణారెడ్డి..!

**ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డికి విరాళం చెక్కు అందజేత..**



ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:
చంద్రగిరిలో ప్రసిద్ధ చెందిన శ్రీ మిట్టమీద గంగమ్మ దేవాలయ గర్భగుడి పునఃనిర్మాణ పనుల నిమిత్తం చంద్రగిరి వాస్తవ్యులు సి. లక్ష్మి గోపీకృష్ణ రెడ్డి దంపతులు రూ. 1,50,000/- (లక్షా యాభై వేల రూపాయలు) భారీ విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో శ్రీ మూలస్థానం ఎల్లమ్మ, శ్రీ మిట్టమీద గంగమ్మ ఆలయాల చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డికి దాతలు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దాతలకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. అమ్మవారి గర్భగుడి పునఃనిర్మాణం వంటి పవిత్ర కార్యంలో భాగస్వాములైన దాతలకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ భక్తులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులు దాతల కుటుంబానికి ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ నిర్మాణానికి భక్తులు మరింతగా ముందుకు వచ్చి తమ వంతు సహాయసహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా, రేణిగుంట రెవెన్యూ -పోలీస్ అధికారులు సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.
పంచాయతీ, ఎంపీటీసీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట చర్యలు: పోలీస్ మరియు రెవెన్యూ అధికారుల సమన్వయ సమావేశం. రాబోయే పంచాయతీ మరియు ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో రేణిగుంట మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా చూసేందుకు మంగళవారం



స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రేణిగుంట ఎంపీడీవో రవిచంద్ర, తహశీల్దార్ (ఎమ్మార్వో) శ్రావణ్ కుమార్, రేణిగుంట అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయచంద్ర, రేణిగుంట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మంజునాథ రెడ్డితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ: మండల పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేక నిఘా, అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది. పాత నేరస్థులు, ఎన్నికల్లో అలజడులు సృష్టించే అవకాశం ఉన్న వ్యక్తులపై నిఘా ఉంచి, చట్ట ప్రకారం ముందస్తు బైండోవర్ చర్యలు చేపడుతున్నాం.
ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే మద్యం, నగదు అక్రమ రవాణాపై గట్టి నిఘా ఉంచేందుకు ప్రత్యేక చెక్‌పోస్టులు, మొబైల్ పెట్రోలింగ్ బృందాలను రంగంలోకి దించుతున్నాం. లి ఎన్నికల నియమావళిని (కోడ్) ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలి. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం. ఎన్నికలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా మరియు ప్రశాంతంగా జరిగేందుకు ప్రజలు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పోలీసు యంత్రాంగానికి, అధికారులకు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## దుగ్గరాజుపట్నంలో ప్రజారోగ్యానికి కొత్త చిరునామా విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభం.. గ్రామీణులకు అందుబాటులో మెరుగైన వైద్య సేవలు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
వాకాడు మండల పరిధిలోని దుగ్గరాజుపట్నం గ్రామంలో నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను బుధవారం ప్రారంభించారు.గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు నిర్మించిన ఈ క్లినిక్ అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వాకాడు సొసైటీ చైర్మన్ ఉచ్చూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో సాయిప్రసాద్, స్థానిక వైద్య అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు మరింత సులభంగా అందేలా విలేజ్ హెల్త్ క్లినిక్‌లు కీలకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు దువ్వూరు మధుసూదన్ రెడ్డి, దుగ్గరాజుపట్నం మాజీ సర్పంచ్, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, టీడీపీ నాయకులు సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, కొప్పోలు సురేష్, వేము దినకర్, ద్వారకనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ కార్యకర్తలను విస్మరిస్తే పరిణామాలు తప్పవు

### స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ఠంగా పనిచేయాలి: పనబాక కోటేశ్వరరావు

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు
వాకాడు మండల కేంద్రంలోని స్వర్ణముఖి అతిథి గృహంలో మంగళవారం బీజేపీ మండల సమావేశం నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్షుడు తూపిలి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీని మండల స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. పార్టీ కార్యకర్తలు ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహాయ సహకారాలతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నప్పటికీ, మండల స్థాయిలో బీజేపీ నాయకులు, కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం లభించడం లేదని పనబాక కోటేశ్వరరావు సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తల సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన కోరారు. అధికారులు రాజకీయ పార్టీల కార్యకర్తల్లా వ్యవహరించకుండా నిబంధనల ప్రకారం ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. "బీజేపీ కార్యకర్తలు పదవులు, పనులు, కాంట్రాక్టుల కోసం పనిచేసేవారు కాదు.ప్రజల కోసం, రాష్ట్రం కోసం, దేశం కోసం పనిచేసే కార్యకర్తలు" అని పనబాక కోటేశ్వరరావు పేర్కొన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఇదే విధంగా విస్మరిస్తే భవిష్యత్తులో మండలాల వారీగా రాజకీయ పరిణామాలు భిన్నంగా ఉండే అవకాశం ఉందని ఆయన వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థలు, పంచాయతీ ఎన్నికల్లో కూటమి భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయం అవసరమని, ప్రతి పార్టీ కార్యకర్తకు తగిన గౌరవం, ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని సమావేశంలో చర్చించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు పామంచి కృష్ణయ్య, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కాలవల్లి ప్రసాద్, వాకాటి సంపత్ కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఇరుగు శ్రీనివాసులు, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు రాము, సంతోష్ కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా గూడూరు బిజెపి యువ నాయకుడు గిద్దలూరు మనోజ్ కుమార్ జన్మదిన వేడుకలు

### గూడూరు టవర్ క్లాక్ వద్ద పేదలకు భారీ అన్నదానం కార్యక్రమం- కార్యకర్తలు అభిమానులు యువత ప్రజలు మధ్యలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించిన గిద్దలూరు మనోజ్ యువత అభిమానులు

ప్రజాభూమి ప్రతినిధి..గూడూరు
గూడూరు పట్టణంలోని స్థానిక టవర్ క్లాక్ సెంటర్ వద్ద గూడూరు బిజెపి యువ నాయకుడు గిద్దలూరు మనోజ్ కుమార్ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు యువత కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఈ సందర్భంగా ముఖ్య అతిథి గబ్బర్ సింగ్ కరుణ మాట్లాడుతూ మనోజ్ కుమార్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ ఆయన వ్యక్తం చేశారు... గూడూర్ రాక్స్ మేనేజర్ చిన్న మాట్లాడుతూ చిన్నతనం నుండి ఏబీవీపీలో విద్యార్థి నాయకుడిగా పనిచేసి ప్రస్తుతం భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర నాయకుడిగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు ఏ సమస్య ఉన్న నేనున్నానంటూ ఆ సమస్యను పరిష్కరిస్తున్న మా నాయకుడు గిద్దలూరు మనోజ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించామని ఆయన తెలిపారు. బిజెపి యువమోర్చా గూడూరు టౌన్ నాయకులు శివశంకర్ మాట్లాడుతూ గిద్దలూరు మనోజ్ కుమార్ జన్మదిన వేడుకలు సందర్భంగా టవర్ క్లాక్ సెంటర్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పంచి పెట్టామని ఆయన తెలిపారు గిద్దలూరు మనోజ్ కుమార్ గారు రాజకీయాల్లో మంచి స్థాయికి వెళ్లాలని పేదలకు ప్రజలకు ఎప్పుడు అండగా ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిరాజ్ గబ్బర్ సింగ్ హరి కిరణ్ నవీన్ ప్రదీప్ మహేష్ ప్రసాద్ భార్గవ్ ప్రశాంత్ ప్రదీప్ అనిల్ రాజా మహేష్ గణేష్ ఆదినారాయణ స్వరాజ్ గూడూరు పట్టణ యువత మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు... అనంతరం కిరణ్ కుమార్ మాట్లాడుతూ మనోజ్ కుమార్ ఎంతో ఉన్నతమైన వ్యక్తి అని ఆయనకి ఇలాంటి పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నారని ఆయన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో షేక్స్ రాజ్ షేక్ ఖాదర భాష కే సుధాకర్ తదితరులు పాల్గొన్నారు





## అప్పలాయగుంటలో శాస్త్రోక్తంగా పవిత్రోత్సవాలు ప్రారంభం

### శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు వైభవంగా స్నపన తిరుమంజనం

ప్రజా భూమి ప్రతినిధి వడమాలపేట
తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంటలోని శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు మంగళవారం శాస్త్రోక్తంగా, వైభవంగా ప్రారంభమయ్యాయి. పవిత్రోత్సవాల సందర్భంగా ఆలయంలో పలు వైదిక కార్యక్రమాలను ఆగమోక్తంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, అర్చన నిర్వహించారు. అనంతరం యాగశాలలో ప్రత్యేక వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో స్వామివారికి, అమ్మవార్లకు విశేష అభిషేకం చేశారు. సాయంత్రం యాగశాలలో వైదిక కార్యక్రమాల అనంతరం 6.45 గంటల నుంచి పవిత్ర ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల వైదిక మంత్రోచ్ఛారణలు, భక్తుల గోవింద నామస్మరణతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. అక్టోబరు 07న పవిత్ర సమర్పణ, అక్టోబరు 08న పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్, ఆలయ అర్చకులు సూర్యకుమార్ ఆచార్యులు, ఇతర సిబ్బంది, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## అంగన్వాడి సూపర్వైజర్లు బాధ్యతగా పనిచేయాలి

**సిడిపిఓలు క్షేత్రస్థాయిలో అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలి - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు సిడిపిఓలు క్షేత్రస్థాయిలో అంగన్వాడి కేంద్రాలను సందర్శించాలి అని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం స్థానిక జడ్పీ కార్యాలయంలోని సీఈఓ ఛాంబర్ నందు జిల్లా జడ్పీ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అంగన్వాడి కేంద్రాల పనితీరుపై సిడిపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో ఇన్చార్జి ఐ సి డి ఎస్ పి డి శ్యామ్ సుగుణ కుమారి పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు మంచి పోషక ఆహారాలు అందించాలని ఆదేశించారు. అతి తక్కువ బరువుతో ఉన్న పిల్లలకు మరియు అతి తీవ్ర పోషకాహారం లోపం పిల్లలకు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మంచి ఆహారం అందించాలని ఆదేశించారు ఐదు సంవత్సరంలోపు ఉన్న పిల్లలకు ఎత్తు బరువులు తూయడం ద్వారా వారు ఎదుగుదలను పర్యవేక్షించాలని బాధ్యత మీ పైన ఉన్నదని ఆదేశించారు, అంగన్వాడి కేంద్రాలలో పనిచేసే అంగన్వాడి కార్యకర్త పనితీరుపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు, జిల్లాలో ఉన్న ప్రతి అంగన్వాడి సూపర్వైజర్ సగటున పదిమంది పిల్లలను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆదేశించారు. రేపటి రోజు అన్ని శాఖల సమయంతో అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికలు చేపడుతున్నామని తెలిపారు, జిల్లాలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి కేంద్ర భవనాలను నిర్మించడానికి నిధులు ఎంత అవసరమో నివేదికల సిద్ధం చేయాలని జణూా లను ఆదేశించారు, క్షేత్రస్థల్లో మీరు పర్యటించినప్పుడు అంగన్వాడి కేంద్రాల్లో సరుకులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు, నాణ్యమైన, పోషక ఆహార విలువలు అందజేసినప్పుడే సమాజంలో మీకు గౌరవంగా ఉంటుందని తెలిపారు, మీరు సక్రమంగా మీ శాఖలో విధులు నిర్వహిస్తే జిల్లా ఒక మంచి పేరు వస్తుందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న



అంగన్‌వాడీ భవనాలు, మరుగుదొడ్లు మరియు తాగునీటి కనెక్షన్ల పరిస్థితిని సమీక్షించి, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నవచేతన కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న స్క్రీనింగ్ పురోగతిని సమీక్షించి, అర్హులైన పిల్లలందరికీ స్క్రీనింగ్ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కింద లబ్ధిదారుల నమోదు, పథకం అమలు మరియు మానిటరింగ్‌పై సమీక్ష నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులందరూ పథకం ద్వారా ప్రయోజనం పొందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అంగన్వాడి కేంద్రాలలో పేద పిల్లలు ఎక్కువగా ఉంటారని వారిని అభివృద్ధి చేయవలసిన బాధ్యత మీ పైన ఉన్నదని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలించడంపై విస్తృతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు విధులు పట్ల నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై కఠినమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు పోషణ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమర్థవంతంగా చేరేలా జణూాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుప్పం , శాంతిపురం, బైరెడ్డిపల్లి, పలమనేర్, చిత్తూరు, ఐరాల, పులిచెర్ల, నెల్లూరు, కార్వేటినగరం, బంగారు పాల్యం, జణూా లు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబు ను కలిసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

ప్రజా భూమి(నాయుడుపేట)
సూళ్లూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాల తోపాటు సూళ్లూరుపేట పట్టణంలోని కాళంగి నదిపై నూతన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధుల మంజూరు విషయమై మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కలిశారు.ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యంతో కలిసి ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే విజయశ్రీ నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ప్రధానంగా సూళ్లూరుపేట పట్టణంలోని కాళంగి నదిపై నాలుగు లైన్ల హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేసి, అవసరమైన నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రిని కోరారు.అలాగే సూళ్లూరుపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యమైన పనులు, ప్రజల అవసరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, వాటికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.



# గృహ నిర్మాణాలను వేగవంతం చేసి పేద వర్గాల సొంతింటి కలను సాకారం చేయాలి



**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ:
వివిధ ప్రభుత్వ పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాలను వేగవంతం చేసి,లబ్ధిదారుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారుల సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్ల తో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంఏ వై–1.0, పీఎంఏ వై–2.0 అర్బన్, పీఎంఏవై–గ్రామీణ్, టిడ్కో తదితర పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాల పురోగతి, లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన, లబ్ధి దారులకు అవసర మైన సహకారం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి లేఅవుట్ వారీగా గృహ నిర్మాణాల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఇంకా కల్పించాల్సిన సౌకర్యాలపై సమగ్ర సమా చారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ శాఖ అధికారులు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహి స్తామన్నారు.తదుపరి స్థలాల సేకరణ, అందు బాటు తదితర అంశాలపై స్పష్టత వస్తుందన్నారు. అంతర్గత రహదారులు, అప్రోచ్ రోడ్లు, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు పూర్తయిన లేఅవుట్లలో త్రాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదు పాయాలను వెంటనే కల్పించి,గృహ నిర్మాణాలు ప్రారంభించేందుకు లబ్ధిదారులను అన్ని విధాలా ప్రోత్సహించాలని తెలిపారు.గృహ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా గృహలు మంజూరు చేసిన లబ్ధిదారులకు నిర్మాణ పనులను ప్రారంభించేందు కు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను ముందుగానే కల్పించాలని సూచిం చారు.అలాగే గృహ నిర్మాణాలకు అవస రమైన నిర్మాణ సామగ్రి సరఫరా, నిర్మాణాల పురోగతి తదితర అంశాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి లబ్ధిదారుడి గృహ నిర్మా ణం నిర్దేశిత దశలకు చేరుకునేలా క్షేత్ర స్థాయిలో నిరంతరంపర్యవేక్షించాలని,ఎదు రవుతున్న సమస్యల ను తక్షణమే పరిష్కరించి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులుపరస్పర సమన్వయంతో పనిచేస్తూ మంజూరైన ప్రతి గృహాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణరూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి గాయత్రిరామ్ ఈఈ లు కే ఎస్ ఎం రెడ్డి, కె వి ఎస్ ఎన్ గుప్తా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.గృహ నిర్మాణాలను వేగవంతం చేసి పేద వర్గాల సొంతింటి కలను సాకారం చేయాలి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ:వివిధ ప్రభుత్వ పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాలను వేగవంతం చేసి,లబ్ధిదారుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా అధికారుల సమన్వయంతో పనిచే యాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ లో గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్ల తో జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఎంఏ వై–1.0, పీఎంఏ వై–2.0 అర్బన్, పీఎంఏవై–గ్రామీణ్, టిడ్కో తదితర పథకాల కింద మంజూరైన గృహ నిర్మాణాల పురోగతి, లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పన, లబ్ధి దారులకు అవసర మైన సహకారం తదితర అంశాలపై సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి లేఅవుట్ వారీగా గృహ నిర్మాణాల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, ఇంకా కల్పించాల్సిన సౌకర్యాలపై సమగ్ర సమా చారాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. త్వరలో రెవెన్యూ శాఖ అధికారులు, గృహ నిర్మాణ సంస్థ ఇంజనీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహి స్తామన్నారు.తదుపరి స్థలాల సేకరణ, అందు బాటు తదితర అంశాలపై స్పష్టత వస్తుందన్నారు. అంతర్గత రహదారులు, అప్రోచ్ రోడ్లు, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు పూర్తయిన లేఅవుట్లలో త్రాగునీరు, విద్యుత్ తదితర మౌలిక సదు పాయాలను వెంటనే కల్పించి,గృహ నిర్మాణాలు ప్రారంభించేందుకు లబ్ధిదారులను అన్ని విధాలా ప్రోత్సహించాలని తెలిపారు.గృహ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా గృహలు మంజూరు చేసిన లబ్ధిదారులకు నిర్మాణ పనులను ప్రారంభించేందు కు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలను ముందుగానే కల్పించాలని సూచిం చారు.

అలాగే గృహ నిర్మాణాలకు అవసర మైన నిర్మాణ సామగ్రి సరఫరా, నిర్మాణాల పురోగతి తదితర అంశాల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ప్రతి లబ్ధిదారుడి గృహ నిర్మా ణం నిర్దేశిత దశలకు చేరుకునేలా క్షేత్ర స్థాయిలో నిరంతరంపర్యవేక్షించాలని,ఎదు రవుతున్న సమస్యల ను తక్షణమే పరిష్కరించి నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవా లని స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికా రులుపరస్పర సమన్వయంతో పనిచేస్తూ మంజూరైన ప్రతి గృహాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా కార్యాచరణరూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డి గాయత్రిరామ్ ఈఈ లు కే ఎస్ ఎం రెడ్డి, కె వి ఎస్ ఎన్ గుప్తా డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



# కుందులూరు నుండి టేకులూరు రోడ్డుకు శ్రమదానం

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.
మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన కుందులూరు నుంచి టేకులూరు గ్రామం వరకు రోడ్డు గత కొంత కాలంగా గోతుల మయంగా ఉంటూ రాకపోకలకు అంతరాయంగా ఉన్నది. ఈరోడ్డు పరిస్తితి నీ గమనించిన కొండ రెడ్డి గిరిజన టేకులూరు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో కుందులూరు నుండి టేకులూరు రోడ్డు శ్రమ దానం ద్వారా గోతులను పూడ్చారు. ఈ కార్యక్రమంలో భూమి రెడ్డి, సాదాల శివారెడ్డి, సాదాల శర్మ ప్రసాద్ రెడ్డి, కథల అరవింద్ రెడ్డి, సాధన లింబ్రా రెడ్డి, సాధన రామిరెడ్డి, కథల బుచ్చిరెడ్డి, కొండ్ల సన్నాసి రెడ్డి, సాదాల మహేష్ రెడ్డి, కథల శ్రీనివాస్ రెడ్డి, చెదల నరేష్ రెడ్డి, సూట్రు బాలాజీ రెడ్డి, కథల గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పవన్ కళ్యాణ్ కాకినాడ పర్యటనను విజయవంతం చేయండి : ములకాల సాయికృష్ణ

**పవన్ కళ్యాణ్ పర్యటనతో రంపచోడ వరం నియోజకవ ర్గానికి మహర్దశ**





**మండల సమస్యలను, మండల పరిస్థితులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తాం...పార్టీ శ్రేణులకు,మండల ప్రజలకు పిలుపు**

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.
ఈ నెల 8వ తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో పర్యటించనుండటం ఎంతో అద్భుతమైన పరిణామమని జనసేన పార్టీ వరరామచంద్రాపురం మం డల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ అన్నారు. ఈ పర్యటన ద్వారా ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని, మండలంలోని ప్రధాన సమస్యలు, గిరిజన ప్రజల అవసరాలను పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. రహదారులు, విద్య, వైద్యం, తాగునీరు, ఉపాధి, మౌలిక వసతులు వంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరనున్నట్లు చెప్పారు. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై పవన్ కళ్యాణ్ కి ఉన్న ప్రత్యేక శ్రద్ధతో రంపచోడవరం నియోజకవర్గానికి మహర్దశ రాబోతోందని ములకాల సాయికృష్ణ ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కాకవాడ పర్యటనను విజయవంతం చేసేందుకు జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఏజెన్సీలో పెరిగిన చికెన్ ధరలు

**వారం రోజుల్లో కిలోపై రూ.60 నుంచి రూ.90 వరకు భారం**



ప్రజాభూమి ప్రతినిధి ,అడ్డతీగల
ఏజెన్సీ ప్రాంతంలో చికెన్ ధరలు ఒక్కసారిగా పెరిగాయి. వారం రోజుల వ్యవధిలోనే చికెన్ ధరలు గణనీయంగా పెరగడంతో వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. గత వారం కిలో చికెన్ రూ.220కు విక్రయించగా, ప్రస్తుతం రూ.280కు చేరింది.ఇక బొంత కోడి మాంసం ధర కూడా భారీగా పెరిగింది. గత వారం కిలో రూ.260గా ఉన్న ధర ప్రస్తుతం రూ.350 వరకు పలుకుతోంది. దీంతో వారం రోజుల్లోనే కిలో చికెన్‌పై రూ.60, బొంత కోడి మాంసంపై రూ.90 వరకు ధర పెరిగినట్లయింది.అకస్మాత్తుగా పెరిగిన ధరలతో మాంసం కొనుగోలు చేసే సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది.

# పేదరికం లేని సమాజ స్థాపనకు కృషి చేద్దాం




**ట్రైనీ కలెక్టర్ వెంకటేష్**

ప్రజాభూమి ప్రతినిధి,చిత్తూరు:
పేదరికం లేని సమాజ స్థాపన కు కృషి చేయాలని చిత్తూరు జిల్లా ట్రైనీ కలెక్టర్ వెంకటేష్ పిలుపునిచ్చారు మంగళవారం చిత్తూర్ డి ఆర్ డి ఏ మీటింగ్ హాల్లో నిరుపేద కుటుంబాల ఎంపికపై జిల్లాస్థాయి అవగాహన కార్యక్రమం జరిగింది... ఈ కార్యక్రమానికి హాజరైన ట్రైనీ కలెక్టర్ మాట్లా డుతూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజ లకు అందిస్తున్నప్పటికీ ఇంకా అనేకమంది వీటిని సద్వినియోగం చేసుకోలేక పేదరికం నుం చి బయటపడలేకపోతున్నారని చెప్పారు... ఇలాం టివారిని క్షేత్రస్థాయిలో గుర్తించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు... స్వయం సహాయక సంఘాలతో మహిళల జీవనస్థితిగతు లు మారినట్లు చెప్పా రు... అయినా నేటికి అనేక మంది కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు చేపట్టే సంక్షేమ పథకాలపై అవగాహన లేకుం డా సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని, ఇలాంటి వారిని గుర్తించి వారికి ఆర్థిక భరోసా కల్పించే విధంగా డిఆర్డిఏ క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలన్నారు... చిత్తూరు డిఆర్డి ఏ పిడి శ్రీదేవి మాట్లాడుతూ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అనేక సంవత్సరాలుగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి మహిళ జీవన స్థితిగతులను మార్చేందుకు కృషి చేస్తు న్నట్లు చెప్పారు.. అయినా నేటికీ అనేక కుటుం బాలు అట్టడుగు స్థాయిలో ఉన్నాయని ఇలాంటి కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థిక ఆర్థికేతర సహాయం అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు.. జీరో ప్రాపర్టీ మిషన్ లో భాగంగా పేదరికంలో ఉన్న కుటుంబాలను గుర్తించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిర్దేశించిన యాక్షన్ ప్లాన్ ను రూపొందిస్తే తదుపరి వారి జీవన ప్రమాణాలు పెంపుకు చేపట్టాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను రూపొం దించే అవకాశం ఉంటుందన్నారు... నిరుపేద కుటుంబాల ఎంపికలో గ్రామ సంఘాల పాత్ర కీలకం అన్నారు.. గ్రామ సంఘా లు నిష్పక్షపాతంగా పారదర్శకంగా ఈఎంపికను చేపట్టాలని , ఇందుకు క్షేత్రస్థాయి సిబ్బంది అన్ని సహాయ సహకారాలు అందించాలన్నారు... ఈ విషయంలో గ్రామ సంఘాలతో పాటు మండల స్థాయి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశించారు..

ఈ కుటుంబాల గుర్తింపుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ కొన్ని మార్గదర్శకాలను రూపొందించిందని దీని కనుగుణంగా ఈ గుర్తింపు ప్రక్రియ చేపట్టాలన్నారు.. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం అవలంబించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా స్వయం సహాయ సంఘాలకు ప్రత్యేక గుర్తింపు ఉందని, జిల్లాను పేదరికం లేని జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో పలువురు డిపిఎంలు ఏపీఎంలు సీసీలు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.




# గ్రామ సచివాలయాలకు కొత్త రూపం 'స్వర్ణ గ్రామం'గా నామకరణం..

## అడ్డతీగల మండలంలో కొత్త బోర్డులు

ప్రజా భూమి,ప్రతినిధి,అడ్డతీగల
గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గ్రామీణ పాలనను ప్రజలకు చేరువ చేయాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల పేర్లకు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్పులు చేసింది. గ్రామ సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం వార్డు సచివాలయాలను స్వర్ణ వార్డు గా పిలవాలని నిర్ణయించిన నేపథ్యంలో ఆయా కార్యాలయాల పేర్ల మార్పు ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో భాగంగా అడ్డతీగల మండలంలోని గ్రామ సచివాలయాలకు నూతన పేర్లతో కూడిన 'స్వర్ణ గ్రామం' బోర్డులు అందాయి. గత ఐదేళ్లుగా గ్రామ సచివాలయం పేరుతో కొనసాగిన ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై కొత్త పేరుతో కనిపించనున్నాయి. ఇప్పటికే పలుచోట్ల పాత బోర్డుల స్థానంలో కొత్త బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు.గ్రామ స్థాయిలో ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేందుకు గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చింది. అప్పటి నుంచి గ్రామాల్లో వివిధ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు, ధ్రువపత్రాలు, పరిపాలనా కార్యక్రమాలకు సచివాలయాలు కీలక కేంద్రాలుగా కొనసాగుతున్నాయి. తాజాగా పేర్ల మార్పుతో వాటి రూపురేఖల్లో మరో మార్పు చోటుచేసుకుంది.అడ్డతీగల మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలకు స్వర్ణ గ్రామం పేరుతో కొత్త బోర్డులు రావడంతో స్థానికంగా ఈ మార్పు చర్చనీయాంశంగా మారింది. పేరు మార్పుతో పాటు గ్రామస్థాయిలో ప్రభుత్వ సేవల నిర్వహణ, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, కార్యాలయాల పనితీరులోనూ మరింత మెరుగుదల తీసుకురావాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వ కార్యాలయాల పేర్లు మారడం ఒక పరిపాలనా నిర్ణయం కాగా, ఆ కార్యాలయాల ద్వారా ప్రజలకు అందే సేవలు మరింత సులభతరం కావడం, పారదర్శకత పెరగడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరడం అసలు లక్ష్యంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు.

# 'చలో రంపచోడవరం'కు పండా సిద్ధార్థ దొర మద్దతు

ప్రజాభూమి ,ప్రతినిధి, గంగవరం



ఆదివాసీల హక్కులు, ఉద్యోగాల సాధన కోసం ఆదివాసీ హక్కులు మరియు ఉద్యోగాల సాధన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'చలో రంపచోడవరం' కార్యక్రమానికి రంపచోడవరం నియోజకవర్గ యువ నేత, హైకోర్టు న్యాయ వాది పండా సిద్ధార్థ దొర సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆది వాసీ యువత, ప్రజలకు పిలుపునిచ్చారు.ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల హక్కులను పరిరక్షించడంతో పాటు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రత్యేక డీఎస్సీని వెంటనే ప్రకటించాలని, జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని కోరారు. జీవో నంబర్ 3 పునరుద్ధరణ సాధ్యం కాని పక్షంలో ఆదివాసీలకు రక్షణ కల్పించే ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని సూచించారు.అదేవిధంగా 1/70 చట్టం, పీఎస్ఆర్ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, అటవీ హక్కుల చట్టం (ఎఫ్ఆర్ఏ)ను సమర్థవంతంగా అమలు చేసి ఆదివాసీల భూమి, అటవీ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు.ఈ నెల 7న ఉదయం 9 గంటలకు రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం వద్ద 'చలో రంపచోడవరం' కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివాసీల హక్కులు, ఉద్యోగాలు, భూమి, అటవీ హక్కుల పరిరక్షణ కోసం చేపట్టే ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సిద్ధార్థ దొర పిలుపునిచ్చారు.

# ఏజెన్సీ నిరుద్యోగుల దీక్షలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ మద్దతు

**జీవో నంబర్ 3 స్థానంలో ప్రత్యామ్నాయ చట్టం తేవాలి: కుంజా శ్రీను**

ప్రజాభూమి ప్రతినిధి రంపచోడవరం
ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ నియామకాల సమస్యల పరిష్కారం కోరుతూ ఏజెన్సీ నిరుద్యోగుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట వారం రోజులుగా కొనసాగుతున్న నిరాహార దీక్షలకు ఆదివాసీ సంక్షేమ పరిషత్ (ఏఎస్పీ) సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ మేరకు పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ప్రకటన విడుదల చేశారు.ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం దీక్షలు చేస్తున్నా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోవడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రద్దయిన జీవో నంబర్ 3 స్థానంలో గిరిజనుల ఉద్యోగ, ఉపాధి హక్కులకు చట్టబద్ధ రక్షణ కల్పించే ప్రత్యామ్నాయ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. దీనితో పాటు ఐటీడీఏల పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గిరిజన అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులు, బ్యాక్‌లాగ్ పోస్టులను ప్రత్యేక నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయాలని కోరారు.గిరిజన నిరుద్యోగుల హక్కుల సాధన కోసం అక్టోబర్ 7న నిర్వహించనున్న శాంతియుత 'ఐటీడీఏ ముట్టడి' కార్యక్రమానికి ఆదివాసీ సంక్షేమ పరిషత్ మద్దతు ఇస్తుందని కుంజా శ్రీను తెలిపారు. కార్యక్రమంలో ఏజెన్సీ ప్రాంత గిరిజన నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, గిరిజన మేధావులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు, నిరుద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

బుధవారం, అక్టోబర్ 07, 2026

12


# ప్రతి గ్రామాన్ని అభివృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దుతాం: మంత్రి కొల్లు రవీంద్ర

### మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళిక.. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి ప్రాధాన్యం

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి :

మచిలీపట్నం నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధికి కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో మంగళ వారం ఆయన పర్యటించి వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. పెదపట్నం గ్రామంలో నంబర్-1 బ్రాంచ్ కెనాల్ పై రూ.12.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న వంతెన పనులకు శంకుస్థాపన చేశారు. రూ.36 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. కానూరు గ్రామంలో ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి సొరంగపాలెం వరకు రూ.1.56 కోట్లతో చేపట్టనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. తాళ్లపాలెంలో పెదపట్నం రోడ్డు నుంచి జొన్నలవారిమోదీ వరకు రూ.2.49 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.బొర్రపోతుపాలెంలో ఏలూరు రోడ్డు నుంచి గ్రామం వరకు రూ.1.04 కోట్ల SASCI నిధులతో చేపట్టనున్న తారు రోడ్డు నిర్మాణానికి, కర్రగ్రహారం గ్రామపంచాయతీ పరిధిలో క్యాంబెల్‌పేట నుంచి బందరు పోర్టు వరకు రూ.2.73 కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు, ప్రజారోగ్యం మెరుగుపర్చడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. గత ఐదేళ్లలో గ్రామాల్లో కనీస అభివృద్ధి పనులు కూడా జరగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో రూ.164 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఆర్అండ్‌బీ ద్వారా రూ.54 కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా రూ.80 కోట్లతో కలిపి మొత్తం రూ.330 కోట్ల విలువైన పనులు చేపట్టినట్లు వివరించారు.

**ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్**

జల్ జీవన్ మిషన్ ద్వారా రూ.80 కోట్లతో ప్రతి ఇంటికీ తాగునీటి కనెక్షన్ అందించే కార్యక్రమాన్ని చేపట్టామని మంత్రి తెలిపారు. ఏడాది కాలంలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలిక వసతులను కూడా దశలవారీగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. తల్లికి వందనం, పెన్షన్లు, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవతో పాటు మత్స్యకారులు, ఆటో డ్రైవర్లు, చేనేత కార్మికుల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.కానూరు గ్రామంలో తల్లికి వందనం పథకం కింద రూ.55.51 లక్షలు, 29 మంది ఆటో డ్రైవర్లకు, ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.15 లక్షలు అందించినట్లు మంత్రి వివరించారు. గ్రామంలో 427 మందికి పెన్షన్లు అందిస్తున్నామని, ప్రతి నెలా రూ.20 లక్షలు పెన్షన్ల రూపంలో చెల్లిస్తున్నామని తెలిపారు.



**బందరు పోర్టుతో కొత్త పరిశ్రమలు**

దశాబ్దాల పోరాటాల ఫలితంగా బందరు పోర్టు నిర్మాణం పూర్తవుతోందని మంత్రి అన్నారు. పోర్టు అభివృద్ధితో పాటు కొత్త పరిశ్రమలు కూడా మచిలీపట్నం ప్రాంతానికి వస్తున్నాయని తెలిపారు. రూ.8 వేల కోట్ల పెట్టుబడితో గోవా షిప్‌యార్డ్ సంస్థ బందరులో ఏర్పాటు కానుందని, దీనివల్ల సుమారు 10 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు. రెండు సంవత్సరాల్లో గోవా షిప్‌యార్డ్ నిర్మాణాన్ని పూర్తి చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని, స్థానిక యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించి ఇక్కడే ఉద్యోగాలు పొందేలా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. బందరు నుంచి కృత్తివెన్ను మీదుగా ఓడపల్లి వరకు జాతీయ రహదారి ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని, అది పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి కొల్లు రవీంద్ర ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమాల్లో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, మార్కెట్‌యార్డు చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, రూరల్ పార్టీ అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొనకళ్ళను సత్కరించిన మత్స్యకార సమితి నాయకులు

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు మహిళలకు వివిధమైన అసౌకర్యం కలుగకుండా తగిన చర్యలు తీసుకుంటున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ చైర్మన్ కొనకళ్ల నారాయణరావును ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ మత్స్యకారుల సేవా సమితి కొనియాడింది. సమితి ప్రధాన కార్యదర్శి లకనం నాగాంజనేయులు,నాయకులు నాగిడి తాతారావు, కర్రి కృష్ణ మూర్తి, ఎన్ అర్జునరావు లతో కలిసి మంగళవారం మచిలీపట్నం లోని కొనకళ్ళ కార్యాలయం లో ఆయనను కలిసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మత్స్య వ్యాపా రం చేసుకునే మత్స్య మిత్ర గ్రూపు మహిళలకు ఈ ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం ఎంతగానో ఉపయోగ పడుతుందని హర్షం వ్యక్తం చేశారు.కృష్ణాజిల్లా లోని తీర ప్రాంత మారుమూల గ్రామా లకు సైతం సమర్థ వంతంగా ఏ పి ఎస్ ఆర్ టి సి బస్ లు నడుపుతున్న ఘనత కొనకళ్ళకే దక్కు తుందని అన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ నారాయణ రావును దుశాలువాలతో సత్కరించి ధన్య వా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,బీసీ రాష్ట్ర నేత కొనకళ్ళ జగన్నాథం పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు

### అక్టోబర్ 9 వరకు విధులు బహిష్కరణకు పిలుపు..

మచిలీపట్నం, ప్రజాభూమి ప్రతినిధి

ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న" అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్" తక్షణమే అమలు తీసుకురావాలని జూనియర్ న్యాయవాదులకి హామీగా ఇచ్చిన 10,000 రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కోర్టు ముందు రిలే నిరాహారదీక్ష శిబిరాలు ప్రారంభించారు. అక్టోబర్ 9 వరకు విధులు బహిష్కరణకు పిలుపునిచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు, కార్యదర్శి సర్వ లలిత కుమారి తో పాటు సీనియర్ అడ్వకేట్లు జీ.వీ.ఎల్ నరసింహారావు, కొండపల్లి వేణు, పి సూర్యప్రకాష్, తోట శంకర్, పి.వి. వెంకటేశ్వరరావు తో పాటు పలువురు న్యాయవాదులు రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్నారు. న్యాయవాదుల సంరక్షణ చట్టం అమల్లోకి తీసుకురావాలని జూనియర్ న్యాయవాదులకు పదివేల రూపాయలు స్టాఫ్ అండ్ చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. బంటుమిల్లి, కైకలూరు గుడివాడ బార్ అసోసియేషన్ కూడా విధులు బహిష్కరణ పిలుపునిచ్చాయి. అక్కడ కూడా నిరాహార దీక్షలు కూడా కొనసాగుతున్నాయి. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ న్యాయవాదులకి ప్రాణ రక్షణ కరువైందని అనేక జిల్లాల్లో జరుగుతున్న దాడులు ఇందుకు ఉదాహరణగా ఉన్నాయని, తక్షణమే రాష్ట్ర అసెంబ్లీలో న్యాయవాదుల రక్షణ చట్టం కి ఆమోదం తెలియచేయాలని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బాలాజీ కోరారు.

కూటమి ప్రభుత్వం రాగానే జూనియర్ న్యాయవాదులకు పది రూపాయలు టైఫాయిడ్ ఇస్తానన్న విషయం తెరమరుగు అయి పోయిందని వెంటనే దీన్ని అమలు చేయాలని బాలాజీ అన్నారు. న్యాయవాదులు చేస్తున్న ఉద్యమానికి జనసేన పార్టీ మద్దతు తెలియజేస్తుందని కూటమి నాయకులకు ఈ విషయంపై సమాచారమిచ్చి చట్టం తీసుకురావడానికి కృషి చేస్తామని నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు,రాష్ట్ర బ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి ఫణికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, గుడివాడ అవనిగడ్డ కు చెందిన న్యాయవాదులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు.అడ్వకేట్ లావణ్య,విజయవాడ మహిళా సంఘం కార్యదర్శి ఇసంశెట్టి ఉషాజ్యోతి సంఘీభావం తెలియజేశారు.





# "రియా" ఏఐ సేవలతో నియోజకవర్గానికే కేవీకే గర్వకారణం

### "రియా" రైతు మిత్ర - వరి సలహా వాణి నూతన వ్యవసాయ ఆధారిత ఏఐ వాయిస్ ఏజెంట్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

రియా రైతు మిత్ర - వరి సలహా వాణి 'ఏఐ' అగ్రికల్చర్ అసిస్టెంట్ రూపకల్పన ద్వారా ఘంటసాల కేవీకే నియోజకవర్గానికే గర్వకారణంగా నిలిచిందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. మంగళవారం ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో "రియా" రైతు మిత్ర - వరి సలహా వాణి నూతన వ్యవసాయ ఆధారిత ఏఐ వాయిస్ ఏజెంట్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ఈ నూతన ఏఐ సేవలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీ ద్వారా వ్యవసాయ పరంగా రైతుల సందేహాల నివృత్తికి, సాంకేతిక సలహాలు, సూచనలు అందించేందుకు కృత్రిమ మేధ ద్వారా భారతదేశంలోనే మొట్టమొదటి ఏఐ అసిస్టెంట్ సేవలు అందుబాటులోకి తెచ్చిన ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డీ.సుధారాణిని అభినందించారు. రైతులకు అధునాతన పరిజ్ఞానాన్ని అందుబాటులో తెచ్చి తెగుళ్ళ నివారణ, దిగుబడి పెంపు, నాణ్యమైన పంట ఉత్పత్తికి కీలక సహకారం అందిస్తున్న ఘంటసాల కేవీకే నిరంతర తపనతో తాజా ఎల్-నీనో నేపథ్యంలో రైతులకు విలువైన సూచనలు, మార్గదర్శకాలు అందిస్తూ అండగా నిలవటం అభినందనీయం అన్నారు. కేవీకే శాస్త్రవేత్తల బృందానికి నాయకత్వం వహిస్తున్న డాక్టర్ సుధారాణి మరో అడుగు ముందుకు వేసి భారతదేశంలోనే తొలి వరి వ్యవసాయ సమాచార ఆధారిత ఏఐ అసిస్టెంట్ సేవలను రైతులకు అందుబాటులోకి తేవడం ద్వారా తన అంకితభావాన్ని మరోసారి నిరూపించుకున్నారన్నారు. వరి సాగు చేసే రైతులకు ఎప్పటి కప్పుడు సలహాలు సూచనలు నేరుగా ఏఐ ద్వారా పొందేందుకు 'రియా' పేరుతో ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏఐ సేవలకు శ్రీకారం చుట్టిన కేవీకే కో-ఆర్డినేటర్ సుధారాణిని ఘనంగా సత్కరించి అభినందించారు. కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల కో-ఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ డీ.సుధారాణి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త హరి సత్యనారాయణ, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ విశాలక్ష్మి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, తహసీల్దార్ విజయ ప్రసాద్, ఏఓ డీ.అనూష, జనసేన పార్టీ నాయకులు సుగ్గున పవన్ కుమార్, యార్ల శ్రీకాంత్, కేవీకే శాస్త్రవేత్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# వచ్చే మంగళవారం నుండి గ్రామాలలో విస్తృత తనిఖీలు

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ:

గ్రామ పంచాయతీ లలో పారిశుధ్య నిర్వహణ తీరుపై వచ్చే మంగళ వారం నుండి క్షేత్రస్థాయి లో విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగు తుందని,విధుల పట్ల నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరిం చారు.మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నుండి ఎంపీడీవో లు,ఆర్.డబ్ల్యూ.ఎస్ పంచాయతీరాజ్ ఇంజనీర్లు మరియు డ్వామా పథక సంచాలకులతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాల పురో గతిపై ఆయన శాఖల వారీగా సమగ్ర సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... వచ్చే మంగళవారం నుండి ప్రతి గ్రామంలో కలెక్టర్ తో పాటు అధికారులు కనీసం 2 గంటల పాటు సమయం వెచ్చించి పారిశు ధ్య నిర్వ హణను పరిశీలించడం జరుగు తుందన్నారు.క్షేత్రస్థాయి పరిశీలనలో ఏమైనా లోపాలు, నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.వివిధ అభివృద్ధి పనులుజలధార - జలహారతి కింద ప్రతిపాదించిన పనులలో వారం వారం నిర్దేశిత పురోగతిని తప్పనిసరిగా సాధించా లన్నా రు.జలజీవన్ మిషన్, OHSR ట్యాంకుల నిర్మాణం, సింగిల్ విలేజ్ స్కీమ్‌లు, రిట్రోఫిట్టింగ్ పైప్‌లైన్లు, కుళాయిల ఏర్పాటు, కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మా ణాలను వేగవంతం చేయాలన్నారు.ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన (PMAGY) కింద పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను రాబోయే 2 రోజులలో అప్‌లోడ్ చేయాలన్నారు.

జిల్లా పరిషత్ నిధులు, డి.ఎం.ఎఫ్ (DMF) నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు.అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్నారు. ఏ పి ఎమ్ ల సమన్వయం తో మరింత మందిని ఈ ప్రక్రియలో భాగస్వాములను చేయాలన్నారు.స్వర్ణ గ్రామ - స్వర్ణ వార్డు' సచివాలయాల పరిధిలో ప్రజలకు నూటికి నూరు శాతం సంతృప్తికరమైన సేవలు అందించాలన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన 4 రకాల సర్టిఫికేట్లను కేవలం 'మన మిత్ర' యాప్ ద్వారానే జారీ చేయాలన్నారు...NPCI మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసి, ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రత్యక్ష నగదు బదిలీ (DBT) విధానంలో అందించాల న్నారు.

పౌరుల పెండింగ్ ఈ-కేవైసీ (e-KYC) ని పూర్తి చేయడంతో పాటు, బయో మెట్రిక్ విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయా లన్నారు.పోస్టల్ శాఖ మరియు కామన్ సర్వీస్ సెంటర్ల (CSC) సమన్వయంతో జిల్లాలోని 31,000 మంది పిల్లలకు 102 ప్రత్యేక కిట్ల ద్వారా ఆధార్ నమోదు పూర్తి చేయాలన్నారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద ప్రతిపాదించిన కమ్యూ నిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు మరియు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణా లను వేగవంతం చేసి విని యోగంలోకి తీసుకురావాలన్నారు.లైబ్రరీ పన్నుల వసూలు ప్రక్రియను నిబంధనల ప్రకారం జిల్లా కేంద్రానికి బదిలీ చేయాలన్నారు.సమావేశంలో ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ఈ మహమ్మద్ అబ్దుల్లా మదిన్, డ్వామా పథక సంచాలకులు ఎస్. మధుసూదన్, SGSW నోడల్ అధికారి జె. వేణుగో పాల్, జలవనరుల శాఖ ఈఈ శేషగిరిరావు తదితర ఉన్నతా ధికారులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ

### పాఠశాల విద్య,సమగ్ర శిక్ష అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ:

జిల్లాలో పదో తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత శాతాన్ని మరింత పెంచేందుకు పాఠశాల విద్య, సమగ్ర శిక్షకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర కార్యాచరణ ను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి నుండి పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్.. విద్యా శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. పాఠశాల విద్య, సమగ్ర శిక్ష, విద్యార్థుల హాజరు శాతం పెంపు,బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించడం తదితర అంశాలపై సమీక్షించారు.అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులతో పాఠశాల విద్యాశాఖ,సమగ్ర శిక్ష అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంపునకు ప్రత్యేక కార్యాచరణతో మెరుగుపరచడంతో పాటు, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు, తల్లిదండ్రులు, ఉపా ధ్యాయులు, సమన్వయంతో చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. బడి బయట పిల్లలు ఎవరూ ఉండకుండా సమగ్ర సర్వే నిర్వహించి,అర్హులైన ప్రతి బాలబాలికలను పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఉన్న లోటుపాట్లను గుర్తించి, ప్రాధాన్యతా క్రమంలో వాటిని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల నిర్వహణ ను పకడ్బందీగా చేపట్టి, విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు అవసర మైన వసతులుకల్పించాలన్నారు.విద్యా రంగానికి సంబంధించిన వివిధ అంశాల్లో ప్రజలు, విద్యార్థులు,తల్లి దండ్రుల సంతృప్తి స్థాయిని పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచిం చారు. పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా ఆర్టిజన్ కేంద్రాల నిర్వహణ, శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనాల గుర్తింపు, వాటి తొలగింపు ప్రక్రియను నిబంధనల ప్రకారం పూర్తి చేయాలని తెలిపారు. అక్షరాంధ్ర కార్యక్రమం పురోగతిని నిరం తరం పర్యవేక్షించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని అధికారులను ఆదేశించారు. పీఎం శ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థులకు ఆధునిక, అనుభవాధారిత విద్య అందించేలా ప్రయోగ శాలలను అభివృద్ధి చేయా లన్నారు. పాఠశాల అవసరాలు, విద్యార్థుల సంఖ్యకు అనుగు ణంగా సైన్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్, స్టెమ్ (stem) తదితర ల్యాబ్‌లకు అవసర మైన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ల్యాబ్‌ల నిర్మాణం లేదా అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో,నిర్ణీత గడువులో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నిర్మాణ పనుల్లో ఉన్న పురోగతిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతం చేయాలన్నారు విద్యార్థుల ప్రయోగాత్మక అభ్యసనానికి సమర్థవంతంగా వినియోగించేలా చూడాలన్నారు. పీఎం శ్రీ పాఠశాలలను మోడల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయడం, నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధా నం, సృజనాత్మకత, సమ స్య పరిష్కార నైపు ణ్యాల ను పెం పొందించడం ప్రధాన లక్ష్యంగా ఉండాల న్నారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్స్ ద్వారా యువత కు కంపెనీలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించి, వారికి ఆయా కంపెనీల సమన్వయంతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ కార్యక్రమం పురోగతిని కూడా సమీక్షిస్తూ, అర్హులైన యువతకు ఈ అవకాశాలు అందేలా విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు.పాఠశాల విద్య,సమగ్ర శిక్షకు సంబంధించిన ప్రతి అంశంపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత కాలవ్యవధిలో చేరుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్,సమగ్ర శిక్ష ఏపీసి వి వి వి సత్యనారాయ ణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జ్యోతుల రాంబాబు,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ఎస్. గోపికృష్ణ,జిల్లా ఉపాధి కల్పనా అధికారి జి శ్రీనివాస రావు తది తరులు పాల్గొన్నారు.




Printed by MK PUBLICATIONS AND OFFSET PRINTERS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at visakhapatnam and published at D. No.k31-27-31/3,oppsite pavanpublic school,duvvada station road,kurmnnapalem, visakhapatnam, editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1888.cell:9502116677.

# ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలని మంత్రికి రాయబార కార్యక్రమం




ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

ఆశా వర్కర్లకు కనీసవేతనాలు చెల్లించి పర్మినెంట్ చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నాడు జలవనరుల శాఖ రాష్ట్రమంత్రి,స్థానిక శాసనసభ్యులు నిమ్మల రామానాయుడుని విజ్ఞప్తి చేశారు ఈమేరకు నియోజకవర్గంలోని ఆశాకార్మికులు సామూహిక రాయబారం నిర్వహించారు తాము ప్రజలకు,ప్రభుత్వానికి విలువైన సేవలు అందిస్తున్నప్పటికీ నేటికి అతి తక్కువ వేతనంతో పలుసమస్యలతో పని చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి చింతపల్లి లక్ష్మి ఆవేదన వ్యక్తంచేశారు తామూ రోజు గంటలతరబడి క్లిష్టమైన పరిస్థితుల్లో విలువైనసేవలు అందిస్తున్న నేటికీ తమకు కనీసవేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు తమను పర్మినెంట్ చేస్తామని మరికొన్ని సమస్యలు పరిష్కరిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలుచేయాలని కోరారు చివరికి తమకు నాణ్యమైన యూనిఫామ్,ఫోన్ సౌకర్యం కూడా లేనందున ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు గ్రాడ్యుటీ సౌకర్యంపై సీలింగ్ విధించడం సరికాదన్నారు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ స్కీం వర్తింపచేయాలని అన్నిరకాల సెలవులు ఇవ్వాలని కోరారు. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రవి సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దేవ సుధాకర్ మాట్లాడుతూ వీరి డిమాండ్లు నూటికి నూరుపాళ్లు న్యాయమైనమని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు మనిషి పుట్టుకకు కీలకమైన సేవలు అందించే ఆశవర్కర్ల పట్ల ప్రభుత్వాల నిర్లక్ష్యవైఖరి తగదన్నారు వారితో పని చేయించుకునేటప్పుడు ప్రభుత్వ ఉద్యోగుల వలే పని చేయించుకుంటున్నారని జీతం ఇచ్చేటప్పుడు గౌరవవేతనం పేరుతో కొద్దిపాటివేతనం సరిపెడుతున్నారని విమర్శించారు వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో పాలకొల్లు ఎలమంచిలి పోడూరు మండలాల్లోని పిహెచ్సిలకు చెందిన ఆశాకార్మికులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు తొలుత సిఐటియు కార్యాలయం నుండి ప్రదర్శనగా పిపి రోడ్డు రైల్వేగేటు మీదుగా శాసనసభ్యుల కార్యాలయం వద్దకు చేరారు శాసనసభ్యులు అందుబాటులో లేనందున ఆఫీస్ నిర్వాహకులకు వినతిపత్రం అందించారు ఈకార్యక్రమంలో ఆశావర్కర్ యూనియన్ జిల్లాకమిటీసభ్యులు టి అమ్మాజీ బీ జానకి ఆర్ సునీత పిహెచ్సి నాయకులు డి నిర్మల కుమారి సూర్యవతి పి నాగమణి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేయడమే న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యం

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ ఎస్ శ్రీదేవి.

ప్రజా భూమి ప్రతినిధి-పెదపాడు

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం, ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్ , జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్. శ్రీదేవి ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యస్. శ్రీలక్ష్మి గ్రామాల్లో మధ్యవర్తిత్వము 3.0 , జాతీయ న్యాయ సేవాధికార సంస్థ జాగృతి (సంక్షేమ పథకాల అవగాహన) 2025 లపై కొత్తూరు, పాత ముప్పరు, వసంతవాడ , కొక్కిరపాడు గ్రామాలలోని ప్రజలకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యస్ శ్రీలక్ష్మీ మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఒక ఉత్తమ మార్గమని, ఇరు పక్షాలను సామరస్య వాతావరణంలో కౌన్సిలింగ్ నిర్వహించి, కేసులు పరిష్కారం కృషి చేయడం జరుగుతుందని, కుటుంబ వివాదాల పైన ప్రత్యేక దృష్టి సారించాలని ఈ వివాదాలు వల్ల కుటుంబ వ్యవస్థ చిన్న భిన్నం అవుతుందని కావున పోలీస్ శాఖ వారు న్యాయవాదులు ఈ కేసులు పైన ప్రత్యేక దృష్టి సారించి కేసులు పరిష్కారం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమము సెప్టెంబర్ నుండి డిసెంబర్ వరకు 90 రోజుల పాటు నిర్వహిస్తారని ఈ అవకాశాన్ని కక్షిధాలు



వినియోగించుకోవాలని సూచించారు. కక్షిదారులు నేరుగా కాని, న్యాయవాది ద్వారా కాని సంబంధిత కోర్టులలో కేసులను మధ్యవర్తిత్వం కార్యాలయానికి రిఫర్ చేయించుకుని పరిష్కారానికి సహకరించాలని సూచించారు, అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాలను పొందటంలో అవసరమైన న్యాయ సహాయని న్యాయ సేవ అధికార సంస్థలు అందిస్తాయని కావున అర్హులైన అభ్యర్థులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను, లేదా ఆయా గ్రామాల పరిధిలోని మండల లీగల్ సర్వీసెస్ కమిటీలను సంప్రదించవచ్చని సూచించారు. అవసరమైన న్యాయ సలహాల కోసం 15100 సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో వసంతవాడ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, గ్రామస్తులు పులవర్తి మల్లికార్జున రావు, కొత్తూరు, గుండిమెడ మారుతి ప్రసాద్, సబ్బాని వెంకటేశ్వరరావు, పోలుపర్తి కన్నారావు, పాతముప్పరు, కొక్కిరపాడు గ్రామ కార్యదర్శులు వీఆర్వోలు, పెదపాడు సబ్ ఇన్స్పెక్టర్ ఆర్. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రంభా వెంకటప్పయ్య విగ్రహావిష్కరణ

ప్రజాభూమి బ్యూరో-ఏలూరు జిల్లా.

ఎంతో మంది పోరాట ఫలితమే అభివృద్ధికి నోచుకున్న జిల్లా ముఖ్య పట్టణమైన హేలాపురి ముఖచిత్రమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, ఏలూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్, దివంగత రంభా వెంకటప్పయ్య కూడా అదేకోవకు చెందుతారని ఆయన కొనియాడారు. ఏలూరు గూడ్స్షెడ్డు రోడ్డులోని మెడికల్ కాలేజ్ కార్నర్ రోడ్డులో ఏర్పాటు చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సరమయోధులు, తామ్రపత్ర గ్రహీత, ఏలూరు మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రంభా వెంకటప్పయ్య విగ్రహావిష్కరణా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ



జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఆర్టీసీ విజయవాడ జోన్-2 ఛైర్మన్, ఏలూరు జనసేన ఇన్ఛార్జి రెడ్డి అప్పలనాయుడు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. తొలుత వారికి ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం రంభా వెంకటప్పయ్య కుటుంబ సభ్యులు, బీసీ నాయకులతో కలిసి ఆయన నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ అందరి మన్ననలతో కౌన్సిలర్గా గెలుపొంది, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం అహర్నిశలు పోరాడిన మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ రంభా వెంకటప్పయ్య జీవితం ఆదర్శప్రాయమని కొనియాడారు. అభివృద్ధి అనేది ఆకాశం వంటిదని అభిప్రాయపడిన ఎమ్మెల్యే బడేటి చంటి,,, ఆకాశాన్ని తాకే ఆదర్శవంతమైన ఆకాంక్షతో, సమున్నత లక్ష్యంతో తన జీవితాన్ని ప్రజల కోసం అంకితం చేశారంటూ ప్రశంసించారు. అలాగే ఏలూరు చరిత్రను నేటితరానికి అందించేందుకు మ్యూజియం ఏర్పాటునకు ఆలోచన చేసిన బికెఎస్ఆర్ అయ్యంగార్ను ప్రశంసించిన ఎమ్మెల్యే చంటి,,, తన సోదరులు, మాజీ ఎమ్మెల్యే, దివంగత బడేటి బుజ్జిని కూడా ఇదేఅంశంపై స్మరించుకున్నారు. ఆర్టీసీ జోన్-2 ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ రంభా వెంకటప్పయ్య జీవితం అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. రిటైర్డ్ రిజిస్ట్రార్ లంకా వెంకటేశ్వర్లు, సామాజిక సేవా కర్త బికెఎస్ఆర్ అయ్యంగార్ తదితరులు మాట్లాడుతూ వెంకటప్పయ్యలోని పోరాట పటిమను నేటితరం వారంతా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈడ చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, తెలుగు దేశం పార్టీ నగర అధ్యక్షులు చోడే వెంకటరత్నం,టీడీపీ నగర కార్యదర్శి రెడ్డి నాగరాజు, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి, పూజారి నిరంజన్,డి. షణ్ముఖం, పోతునూరి కాంతారావు, రంభ శ్రీను, రంభ సతీష్, బండి వెంకటేశ్వరరావు, మేతర అజయ్బాబు తదితరులు పాల్గొన్నారు...

# స్వచ్ఛత నిర్వహణపై అవగాహన కల్పించిన ఎక్స్పోజర్ విజిట్



ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

గ్రామాల్లో స్వచ్ఛత నిర్వహణను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు రావుల పాలెం ఎస్డబ్ల్యూపీసీ షెడ్ వద్ద మంగళవారం పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్లు (పీడీఓ లు), గ్రీన్ అంబాసిడర్లకు ఎక్స్పోజర్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మీ కంపోస్ట్ తయారీ విధానం, తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చే ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించారు. అలాగే గ్రామాల్లో బిన్-బ్యాగ్ విధానం అమలు చేయడం, పొడి చెత్తను స్వచ్ఛ రథానికి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. ఎంపీడీఓ, డిప్యూటీ ఎంపీడీఓలు, రిసోర్స్ పర్సన్లు (ఆర్ పి లు) స్వచ్ఛత నిర్వహణకు సంబంధించిన అంశాలను సిబ్బందికి వివరించారు. గ్రామాల్లో చెత్తను వేరు చేసి సేకరించడం, స్వచ్ఛ రథానికి పొడి చెత్తను అందించడం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. అనంతరం ఎస్డబ్ల్యూపీసీ షెడ్ వద్దే పాల్గొన్న సిబ్బందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ ఎంపీడీఓ లు వీరేష్, అమరనాథ్, రిసోర్స్ పర్సన్లు లావణ్య, వర్మతో పాటు అన్ని పంచాయతీల పీడీఓలు, 12 గ్రామాలకు చెందిన గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

# 20వ ఏషియన్ గేమ్స్ పతక విజేతలకు ఘన స్వాగతం

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

20వ ఏషియన్ గేమ్స్లో అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలు సాధించిన ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులకు విజయవాడ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంగళవారం ఉదయం 7 గంటలకు 20వ ఏషియన్ గేమ్స్ లో రెండు రజత పతకాలు, అలాగే 2026 ప్రపంచ ఛాంపియన్షిప్లో బంగారుపతకం సాధించిన బొమ్మదేవర ధీరజ్ (వోల్గా ఆర్చరీ అకాడమీ, విజయవాడ) విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు.అదేవిధంగా 20వ ఏషియన్ గేమ్స్ కాంపౌండ్ పురుషుల విభాగంలో వ్యక్తిగత కాంస్య పతకం, టీమ్ విభాగంలో బంగారుపతకం సాధించిన తిరుమూరు గణేష్ మణిరత్నం కూడా విజయవాడ విమానాశ్రయానికి చేరుకున్నారు.పతక విజేతలకు స్వాగతం పలికేందుకు హౌసింగ్




మరియు ఐ అండ్ పీఆర్ శాఖా మంత్రి కొలుసు పార్థసారథి రెవెన్యూ శాఖామాత్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ నూజివీడు తెలుగుదేశం పార్టీ నాయకులు, రావిచెర్ల మాజీ సర్పంచ్, మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ కాపా శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ ఆర్చరీ అసోసియేషన్ చైర్మన్ చెరుకూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులు గొట్టిపాటి ప్రేమ్ కుమార్ సహాయ కార్యదర్శి ఎం.డి. అంజాద్ అలీ శాప్ అధికారులు వెంకటరమణ ఎన్టీఆర్ జిల్లా క్రీడా అధికారి కోటేశ్వరరావు వోల్గా ఆర్చరీ అకాడమీ అర్చర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పతక విజేతలకు పూలమాలలు వేసి, పుష్పవర్షంతో ఘనంగాస్వాగతం పలికారు. అనంతరం కొలుసు పార్థసారథి అనగాని సత్యప్రసాద్ కాపా శ్రీనివాసరావు ఇరువురు క్రీడాకారులను శాలువాలతో, పుష్పమాలలతో సత్కరించి అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, భారతదేశానికి మరింత కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు. క్రీడాకారుల ప్రతిభను అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాపా శ్రీనివాసరావునూజివీడు తెలుగుదేశం పార్టీ నాయకులురావిచర్ల మాజీ సర్పంచ్ మాజీ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి పార్థసారధికి మాదాల సునీత బహిరంగ క్షమాపణ చెప్పాలి

## లేదంటే తీవ్ర పరిణామాలు

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

నూజివీడు పట్టణంలోని మాజీ కౌన్సిలర్ కొంపెల్లి కృష్ణకుమారి స్వగృహంలో నియోజకవర్గం కూటమి మహిళామణులు ఇటీవల మాదాల సునీత, మరి కొంత మంది వ్యక్తులు మంత్రి కొలుసు పార్థసారథిపై చేసిన తప్పుడు ఆరోపణలపై కూటమి మహిళామణులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కూటమి మహిళామణులు మాట్లాడుతూ ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం కేవలం రెండు సంవత్సరాలలో మంత్రి కొలుసు పార్థసారథి చేసి చూపించారన్నారు. మంత్రి పేరును చెడగొట్టి, కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా నూజివీడు అభివృద్ధి, సంక్షేమం మంత్రి కొలుసు పార్థసారథితోనే సాధ్యమన్నారు. ఎప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు ఎప్పుడూ వస్తాయా



అని ప్రజలు ఎదురు చూస్తున్నారని, మరలా మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టి, ఇటువంటి విమర్శలకు కాలం చెల్లుతుందని అన్నారు. ఎన్నడూ చూడని అభివృద్ధి, సంక్షేమం కేవలం రెండేళ్లలో చేసి చూపించిన మంత్రి కొలుసు పార్థసారథిని, మాదాల సునీత, మరి కొంతమంది వ్యక్తులు తప్పుడు ఆరోపణలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో గడిచిన రెండున్నర ఏండ్లలో రూ 450 కోట్లు అభివృద్ధి,రూ 17 కోట్లు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు వైద్యసహాయం అందించారన్నారు.

బహిరంగ సభపెట్టి పత్రికా ముఖంగా మంత్రి కొలుసు పార్థసార థికి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే నియోజకవర్గం మహిళామణులు తీసుకునే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలరు కొంపెల్లి కృష్ణకుమారి, యనమదల సృజనా చౌదరి యంయం.పాలెం పిఏసిఎస్ అధ్యక్షురాలు, కోట దేవకీదేవి తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు, వేమూరి లక్ష్మీగౌరీశ్వరి మహిళా నాయకురాలు, కుందేటి కస్తూరి ముసునూరు మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు, యార్లగడ్డ రాధాకుమారి, నెట్ల ఉమా మహేశ్వరి, తదితర మహిళా మణులు, మరియు కూటమి నాయకులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో విద్యార్థి సంఘ ప్రమాణ స్వీకారం



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

సర్ సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో నూతనంగా ఎన్నికైన విద్యార్థి సంఘ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, క్రమశిక్షణ, సమన్వయం,సేవాభావాన్ని పెంపొందించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని కళాశాల యాజమాన్యం తెలిపింది.నూతన విద్యార్థి సంఘ అధ్యక్షురాలిగా పి.జ్యోతి సుప్రియ, ఉపాధ్యక్షురాలిగా ఎస్.కీర్తి అంబిక, కార్యదర్శిగా ఎస్.శివాని, సంయుక్త కార్యదర్శిగా ఎం. లిఖిత కోశాధికారిగా ఎం. దీప్తి ఎన్నికయ్యారు.అనంతరం వారికి బ్యాడ్జీలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.జి.సరళ నూతనంగా ఎన్నికైన విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు.బాధ్యతాయుతమైన నాయకులుగా ఎదిగి,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి,కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని నూతన విద్యార్థి సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సౌర విద్యుత్తో బిల్లుల భారం తగ్గింపు




ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి

గృహ వినియోగదారులు సౌర విద్యుత్ను వినియోగించుకుని విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకోవాలని నూజివీడు విద్యుత్ శాఖ డీఈ బాలాజీ నాయక్ సూచించారు. మంగళవారం ఆగిరిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన సేవా సేతు అభియాన్లో సౌర విద్యుత్ పథకంపై అవగాహన కల్పించారు. ఇళ్ల పైకప్పులపై సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేసుకుంటే ఒక కిలోవాట్కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేల వరకు కేంద్ర రాయితీ లభిస్తుందని బాలాజీ నాయక్ తెలిపారు. ఆగిరిపల్లి ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ సౌర విద్యుత్తో ఇంటి అవసరాలు తీర్చుకోవడంతో పాటు అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్ను విద్యుత్ జాలానికి అందించే అవకాశం ఉందన్నారు. అర్హులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నెక్కలం ఏఈ రామారావు, మాదల సత్యకుమార్, శ్రీనివాసరావు, లైన్ ఇన్స్పెక్టర్ దాసరి రాంబాబు, లైన్మెన్లు పాల్గొన్నారు.

# నూజివీడు ఫోటోగ్రాఫర్ దిలీప్ కుమార్కు భారత్ కళా పురస్కార్

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు



ఫోటోగ్రఫీ రంగంలో నూజివీడుకు చెందిన దిలీప్ కుమార్ తనదైన గుర్తింపును సాధిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంగా ఫోటోగ్రఫీ సేవలు అందిస్తున్న ఆయనకు భారత్ కళా పురస్కారం-2026లో 'బెస్ట్ క్యాండిడ్ ఫోటో గ్రాఫర్' అవార్డు లభించింది. వరుసగా రెండో ఏడాది ఇదే అవార్డును అందుకోవడం విశేషం. దిలీప్ కుమార్ ఫోటోగ్రఫీ అండ్ మీడియా కమ్యూనికేషన్లో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ (ఎంఎఫ్ఏ) పూర్తి చేశారు. అనంతరం ఢిల్లీ, ముంబై నగరాల్లో ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్లతో కలిసి పనిచేసి విలువైన అనుభవాన్ని సంపాదించారు. మ్యాగజైన్లు, ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్లు, ప్రకటన సంస్థలతో కలిసి కూడా ఆయన పనిచేశారు. ప్రస్తుతం హైదరాబాద్ను కేంద్రంగా చేసుకుని 'ఫ్యాబ్ వెడ్డింగ్ స్టోరీస్' ద్వారా భారీ స్థాయి వివాహాలు, ప్రీమియం వెడ్డింగ్ ఈవెంట్లనుచిత్రీకరిస్తున్నారు. వివాహ వేడుకల్లో సహజమైన భావోద్వేగాలు, ప్రత్యేక సందర్భాలను అందంగా క్యాండిడ్ ఫోటోగ్రఫీ రూపంలో బంధించడంలో ఆయన ప్రత్యేకతను సాధించారు.తాను సంపాదించిన అనుభవం, నైపుణ్యాలను స్వస్థలమైన నూజివీడు తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం తన లక్ష్యమని దిలీప్ కుమార్ తెలిపారు. ముఖ్యంగా కైకలూరు, గుడివాడ, తిరువూరు, మైలవరం తదితర ప్రాంతాల్లోని వివాహాలు, ప్రత్యేక కార్యక్రమాలకు నాణ్యమైన ఫోటోగ్రఫీ సేవలు అందించేందుకు కృషి చేస్తానన్నారు.వరుసగా రెండో ఏడాది ప్రతిష్ఠాత్మక అవార్డు అందుకోవడం పట్ల నూజివీడు ప్రాంతానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. ఫోటోగ్రఫీ రంగంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ఏడు మండలాల తహసీల్దార్లతో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష



ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల తహసీల్దార్లతో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం బర్రింకలపాడు క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా మండలాల్లో రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందుతున్న సేవలు, పెండింగ్లో ఉన్న ప్రజా సమస్యలు, భూ సంబంధిత అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజల నుంచి వస్తున్న అర్జీలు తదితర అంశాలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు, రెవెన్యూ సేవలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధికారులను ఆదేశించారు.మండలాల వారీగా సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై తహసీల్దార్లకు ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన పరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గంలోని ఏడు మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.

# రావులపాలెం మండలంలో రెండు రేషన్ దుకాణాలు సీజ్

## విజిలెన్స్ తనిఖీల్లో భారీగా బియ్యం, పంచదార నిల్వల్లో తేడాలు.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం మండల పరిధిలోని రెండు రేషన్ దుకాణాల్లో నిల్వలకు, రికార్డుల్లో నమోదైన వివరాలకు భారీగా తేడాలు ఉన్నట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. దీంతో ఆయా రేషన్ దుకాణాలను సీజ్ చేసి, ఈ-పోస్ యంత్రాలను ఎం.ఎస్.ఓ పి. వెంకటేశ్వరరావుకు అప్పగించారు. ఎం.ఎస్.ఓ పి. వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం, విజిలెన్స్ సీఐ ఎం. శేఖర్‌బాబు ఆధ్వర్యంలో అధికారులు మంగళవారం రావులపాలెం, ఊబలంక గ్రామాల్లోని 27, 37 నంబర్ రేషన్ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

**రావులపాలెం 27వ నంబర్ దుకాణంలో**

పెరవలి వెంకటలక్ష్మి నిర్వహిస్తున్న ఈ దుకాణంలో రికార్డుల ప్రకారం 2,347 కిలోల బియ్యం నిల్వ ఉండాల్సి ఉండగా, తనిఖీల్లో 2,115 కిలోలు మాత్రమే ఉన్నట్లు గుర్తించారు. దీంతో 232 కిలోల బియ్యం కొరత ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. పంచదార విషయంలో రికార్డుల ప్రకారం 50 ప్యాకెట్లు ఉండాల్సి ఉండగా, 55 ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు.

**ఊబలంక 37వ నంబర్ దుకాణంలో**

యార్లగడ్డ శివరాజు నిర్వహిస్తున్న ఈ దుకాణంలో రికార్డుల ప్రకారం 7,264 కిలోల బియ్యం నిల్వ ఉండాల్సి ఉండగా, తనిఖీల్లో



6,450 కిలోలు మాత్రమే ఉన్నట్లు తేలింది. దీంతో 814 కిలోల బియ్యం కొరత ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అలాగే రికార్డుల ప్రకారం 230 ప్యాకెట్ల పంచదార ఉండాల్సి ఉండగా, 123 ప్యాకెట్లు మాత్రమే లభించాయి. దీంతో 107 ప్యాకెట్ల పంచదార కొరత ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. నిల్వలు, రికార్డుల మధ్య తేడాలు గుర్తించిన నేపథ్యంలో



రెండు రేషన్ దుకాణాలను విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఈ-పోస్ యంత్రాలను ఎం.ఎస్.ఓ పి. వెంకటేశ్వరరావుకు అప్పగించారు. రేషన్ సరుకుల పంపిణీలో అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# వాడపల్లి ఆలయంలో ఘనంగా వరుణ జపాలు

సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక పూజలు.




ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం వరుణ జపాలు, వరుణ సూక్తుల కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. లోకకల్యాణం, రాష్ట్రంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షిస్తూ ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకునేందుకు వరుణ జపాలు, వరుణ సూక్తులను భక్తిశ్రద్ధలతో పారాయణం చేశారు.ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా లభించాలని ఈ సందర్భంగా ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, వేద పండితులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మీపోలవరంలో ఘనంగా అంగన్‌వాడీ ఉత్సవ్

-చిన్నారుల పోషణ, ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీలది కీలకపాత్ర.

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట



భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత-సేవా సంకల్ప్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం లక్ష్మీపోలవరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో అంగన్‌వాడీ ఉత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ చంద్రకళ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వైట్ల రవిప్రసాద్, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు ప్రాథమి క విద్య అందించడంతో పాటు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అంది స్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ పరిధిలోని మూ డు అంగన్‌వాడీ కేంద్రాల్లోని గర్భిణులకు సంప్రదాయబద్ధంగా సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ పోషకాహార ప్రాధాన్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అత్తిలి వెంకటేశ్వరరావు, కోనాల వెంకట్రావు, దొమ్మేటి శ్రీనివాస్, సాక బాలస్వామి, చల్లాబత్తుల మోహనరావు, కూనపురెడ్డి సత్తిపండు, కడలి సత్యనారాయణ, బీర రవికుమార్, దాసర వంశీబెన్, అత్తిలి శ్రీను తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లు టి.ఎస్.వి. కల్పలత, కప్పల సత్యవతి, నామాల గౌతమి, ఏఎన్‌ఎం పుష్పలత, ఎంసీహెచ్‌వీ బ్లెస్సి, జీఎంఎస్‌ఎం సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రపురం పట్టణానికి నిధులు వరద

అభివృద్ధికిలో పట్టణానికి మహర్దశ.

అభివృద్ధి పనులకు కూటమి నేతలు శంకుస్థాపనలు.

ప్రజాభూమి ప్రతినిధి,రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి వివిధ రకాల నిధులు మంజూరు కావడం, మునుపెన్నడూ లేని విధంగా పట్టణంలో అభివృద్ధి పనులు చేయడంతో కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక చొరవ, నిరంతర కృషితో పట్టణ అభివృద్ధికి భారీగా నిధులు సమకూరుతున్నాయని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు.హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఏర్పాటు చేసిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, శిలాఫలకాన్ని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్. రాజు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. రామచంద్రపురం పట్టణ అభివృద్ధికి రూ.17 కోట్ల హెచ్ ఏ ఎం నిధులు మంజూరు చేయించినందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి: చిర్ల జగ్గిరెడ్డి

## పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట

రావులపాలెం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైపార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న కార్యకర్తలకు ఐడి కార్డులు అందజేత.ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో, కొమరాజులంక గ్రామ మాజీ సర్పంచ్ కర్రీ వెంకట గోవింద కృష్ణా రెడ్డి అధ్యక్షతన రావులపాలెంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్ద కొమరాజులంక గ్రామ పార్టీ సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వం నమోదు చేసుకున్న నాయకులు, కార్యకర్తలకు చిర్ల జగ్గిరెడ్డి ఐడెంటిటీ కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాడాలని సూచించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని అన్నారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ ఆయన అభినందనలు తెలిపారు.

# శ్రీ మాణిక్యంబ సమేత భీమేశ్వరాలయంలో ఉత్సాహంగా వరుణ యాగం.

దిగ్విజయంగా పూర్తయిన యాగాలు

,కరుణించిన వరుణుడు

కొద్దిసేపటికే పరిసర ప్రాంతాల్లోవర్షం.

భారీస్థాయిలో పాల్గొన్న భక్తులు.



ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

ద్రాక్షారామం శ్రీ మాణిక్యాంబా సమేత భీమేశర్వ స్వామి వారి దేవస్థానం నందు మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఆదేశాలమేరకు స్థానిక మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచనల మేరకు వర్షాలు సమృద్ధిగా కురవాలని రాష్ట్రం సస్యశ్యామలంగా, సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో పంచారామ క్షేత్రాల్లో, అష్టా దశ శక్తి పీఠాలలో,త్రిలింగాలలో ప్రసిద్ధి చెందిన భీమేశ్వరస్వామి దేవాలయం నందు వరుణ జపం, వరుణ యాగం మరియు సహస్ర ఘటాభిషేకం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిని అల్లు వెంకట దుర్గా భవాని పర్యవేక్షణలో దిగ్విజయంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఉదయం 06-54 నిమి సంకల్పం చేసి గణపతి పూజ, పుణ్యహవాచనం, ఋష్యశృంగ మహర్షి ప్రతిమని ప్రతిష్ఠ చేసి ప్రత్యేక పూజ ఇత్యాది కార్యక్రమాలు పవిత్ర సప్తగోదావరి నదిలో వరుణ జపం,వేదపారాయణ, వరుణ యాగం తదుపరి వాయులింగేశ్వరునికి పంచామృతాభిషేకం మరియు సహస్రఘటాభిషేకం శాస్త్రోత్తకంగా నిర్వహించారు. అనంతరం ఋష్యశృంగుని పల్లకీసేవగా సమీపంలోని వరుణగుండం చేరుకుని శ్రీ వరుణేశ్వరస్వామి వారికి అభిషేకం నిర్వహించి చివరిగా సప్తగోదావరిలో ఋష్యశృంగుని విగ్రహ నిమజ్జనంతో కార్యక్రమం పూర్తి చేయుట జరిగింది. కార్యక్రమం పూర్తయిన కొద్ది సమయానికే వరుణ దేవుడు కరుణించి ద్రాక్షారామంలో వర్షం కురవడం విశేషం.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,వేద పండితులు, స్వస్తి వాచకులు,హోమం పండితులు, గ్రామ పురోహితులు, గ్రామస్తులు, కూటమి నాయకులు, దేవస్థానం సిబ్బంది అందరూ పాల్గొనుట జరిగినది.

# బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి కొండంత అండ

## 27 మంది లబ్ధిదారులకు రూ. 14.24 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ప్రజాభూమి ప్రతినిధి-ప్రత్తిపాడు

తీవ్ర అనారోగ్యంతో కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) కొండంత అండగా నిలుస్తోందని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ. 14,24,274/- విలువైన సీఎంఆర్‌ఎఫ్



ఆర్థిక సహాయ చెక్కులను ఆమె చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న నిరుపేదలను గుర్తించి ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. తీవ్రమైన ఆరోగ్య సమస్యలతో ఆర్థిక భారం మోయలేని స్థితిలో ఉన్నవారికి సీఎం సహాయనిధి ద్వారా తక్షణ ఊరట లభిస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# దార్మిక సంస్థ ఆస్తులపై అక్రమ నిర్మాణాలు అరికట్టాలి

## మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.

రామచంద్రపురం పట్టణంలో గల ఒక ధార్మిక సంస్థఆస్తులపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి అంటూ వాటిని నిలుపుదల చేసి దాంతో ఆశయాలకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలంటే రామచంద్రపురం మున్సిపల్ కమిషనర్ రాజు కి పలువురు దళితులు ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈమేరకు రామచంద్రపురం పట్టణ వాసి దివంగత ఈలి వాడపల్లి నాడు స్థాపించిన ధార్మిక సంస్థ ఆస్తుల్లో ఇటీవల అక్రమ నిర్మాణలు జరుగుతున్నాయని పట్టణానికి చెందిన పలువురు దళితులు పేర్కొన్నారు. తాళ్లరేవు మాజీ శాసనసభ్యులు దివంగత ఈలి వాడపల్లి బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఈలి వాడపల్లి మహర్షి ఆశ్రమాన్ని స్థాపించి పేద విద్యార్థులకు విద్యాభ్యాసం కొరకు ట్రస్ట్





ఏర్పాటు చేశారని ఆయన తదనంతరం ట్రస్టు సేవలు కొనసాగాలని ఈ ట్రస్ట్ ఆస్తులు ఎవరికి సొంతం కాదని ఈ ట్రస్ట్ ఆస్తులు సేవా కార్యక్రమాలకు మాత్రమే ఉపయోగపడేలాగా వీలునామా రాశారని పేర్కొన్నారు. అయితే 2024 మే నెల 5వ తేదీన ఈలి రాజేంద్ర ప్రసాద్ కు అనుకూలంగా ఒక రిజిస్టర్ వీలునామా మరియు సెటిల్మెంట్ డీల్ సృష్టించబడినట్లు వీరు పేర్కొన్నారు. వాస్తవానికి ధార్మిక సంస్థల ఆస్తులను ప్రైవేటు ఆస్తులుగా బదిలీ చేయడానికి రాసిన వ్యక్తుకి ఎటువంటి సంబంధం ఉండదని 2012 ఫిబ్రవరి 29న ఈలి రాజేంద్రప్రసాద్ మరణాంతరం ఆయన చట్టబద్ధత వారసులమని కుటుంబ ఆస్తులుగా పరిగణిస్తూ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఇటీవల ఆస్తిని వారికి అనుకూలంగా రాయించుకుని విక్రయించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ ఆస్తులపై కొంతమంది వ్యక్తులు తప్పుడు డాక్యుమెంట్స్ తో ఇటీవల నిర్మాణాలు చేస్తున్నారని వెంటనే నిలిపివేయాలని లేనియెడల తగిన మూల్యం చెల్లిస్తారని ఈ సందర్భంగా వీరు హెచ్చరించారు. మున్సిపల్ కమీషనర్ కి వినతి పత్రం ఇచ్చిన వారిలో డి.హరినాథ్ బాబు,చిల్లా భీమ రాజు,నేల సూరిబాబు,మందనక్క సత్తిబాబు తదితర దళిత నాయకులు ఉన్నారు.

# నూతన ఆలోచనలు, స్టార్టప్ అవకాశాల సమాహారంగా సాగిన క్వాంటం కిస్కిట్ ఫాల్ ఫెస్ట్

## నూతన ఆలోచనలు, స్టార్టప్ అవకాశాల సమాహారంగా సాగిన క్వాంటం కిస్కిట్ ఫాల్ ఫెస్ట్

ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు

క్వాంటమ్ సాంకేతికతపై అవగాహన, పరిశోధన, నూతన ఆలోచనలకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో ఐ బి ఎం ఆధ్వర్యంలో ఆర్‌జీయూకేటీ నూజివీడులో నిర్వహిస్తున్న ఐ బి ఎం క్వాంటమ్ ప్లస్ కిస్కిట్ ఫాల్ ఫెస్ట్ - 26 రెండో రోజు కార్యక్రమాలు ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా కొనసాగాయి. ఆర్‌జీయూకేటీ నూజివీడుతో పాటు ఆర్‌కే వ్యాలీ, ఒంగోలు సంస్థలు సహ భాగస్వాములుగా కార్యక్రమంలో వ్యవహరిస్తున్నాయి. ఆర్‌జీయూకేటీ విద్యార్థి మరియు క్వాంటం ఉద్యోగి ఆకాష్ క్వాంటమ్ సాంకేతికతకు సంబంధించిన ప్రాథమిక అంశాలపై అందించిన అవగాహనా ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. క్వాంటమ్ సాంకేతికతలోని మౌలిక భావనలు, భవిష్యత్తులో ఈ సాంకేతికత ప్రాధాన్యత, వివిధ రంగాల్లో దాని అవకాశాలను ఆయన వివరించారు. అనంతరం కృత్రిమ మేధస్సు నిపుణులు మధు వడ్లమాని 'ఏ ఐ మీట్స్ క్వాంటమ్' అంశంపై ప్రసంగించారు. కృత్రిమ మేధస్సు, క్వాంటమ్ కంప్యూటింగ్‌ల అనుసంధానం ద్వారా భవిష్యత్తులో అందుబాటులోకి రానున్న అవకాశాలు, వివిధ రంగాల్లో వాటి వినియోగాలు, ప్రయోజనాలను ఆయన వివరించారు. కృత్రిమ మేధస్సు వ్యవస్థల భవిష్యత్తు అభివృద్ధి, వాటిలో క్వాంటమ్ సాంకేతికత పోషించబోయే పాత్రపై ఆయన అందించిన వివరణ విద్యార్థులను విశేషంగా ఆకట్టుకుంది.తదుపరి పరిశ్రమ రంగ ప్రముఖులు భరత్ ముండ్లపూడి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సొంత వ్యాపారాల ఆవశ్యకత, వ్యాపార రంగంలో ఉన్న అవకాశాలు, విద్యార్థుల్లోని ఆలోచనలను ఆవిష్కరణలుగా, వ్యాపార అవకాశాలుగా మలచుకునే విధానాలపై ఆయన అవగాహన కల్పించారు. అనంతరం ఐ బి ఎం క్వాంటమ్ అల్గారిథమ్ ఇంజినీరింగ్ నిపుణులు శ్రీమతి ఏ. జనని 'సూపర్ కండక్టింగ్ క్వాంటమ్ కంప్యూటింగ్' అంశంపై ప్రసంగించారు. సూపర్ కండక్టింగ్ హార్డ్‌వేర్ ఆధారిత క్వాంటమ్ కంప్యూటింగ్ విధానం, క్వాంటమ్ కంప్యూటర్ల రూపకల్పనలో దాని ప్రాధాన్యత, ఈ రంగంలో జరుగుతున్న ఆధునిక అభివృద్ధులను ఆమె వివరించారు.ఇదే సమయంలో ప్రాంగణంలో నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణలను ప్రతిబింబించే పలు ప్రాజెక్టులను ప్రదర్శనలో ఉంచారు. విద్యార్థుల సృజనాత్మకతకు, పరిశోధనా దృక్పథానికి ఈ ప్రదర్శన వేదికగా నిలిచింది. ప్రాజెక్ట్ ఎక్స్‌పోను సందర్శించేందుకుఅలాగే రెండురోజులు గా సాగుతున్న ఈ కార్యక్రమంలో వివిధ కళాశాల మరియు పాఠశాలల నుండి ఎక్కువమొత్తంలో విద్యార్థులు పాల్గొని. క్వాంటంపై వారికున్న ఆసక్తిని కొత్త విషయాలను నేర్చుకునే వారి ప్రోత్సాహాన్ని వ్యక్త పరచారు. ప్రతీ ఒక్కరికి క్వాంటమ్ సాంకేతికతపై అవగాహన కల్పించడం, భవిష్యత్తులో ఈ రంగంలో వారికి ఉన్న అవకాశాలను పరిచయం చేయడం లక్ష్యంగా విద్యార్థులకు వివిధ ప్రాజెక్టులను వివరించారు. ఈ సందర్భంగా ఫాల్ ఫెస్ట్ ఫ్యాకల్టీ కన్వీనర్ డా. పావని పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతూ, క్వాంటమ్ సాంకేతికత భవిష్యత్తులో అందించబోయే అవకాశాలను వివరించారు. అనంతరం మధు వడ్లమాని విద్యార్థులతో ముచ్చటిస్తూ, సాంకేతిక ఆలోచనలను వ్యాపార ఆలోచనలుగా మలచుకునే విధానం, నూతన సంస్థల స్థాపనకు ఉన్న అవకాశాలను వివరించారు. విద్యార్థుల్లో ఎవరికైనా వినూత్న వ్యాపార ఆలోచనలు ఉంటే వాటిని ముందుకు తీసుకు రావాలని ఆయన ప్రోత్సహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పలు ప్రశ్నలు అడుగుతూ కొత్త విషయాలను తెలుసుకున్నారు.మధ్యాహ్నం భోజన విరామం అనంతరం ఆర్‌జీయూకేటీ నూజివీడు పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ఇంజినువిటీ నెక్సస్ టెక్నాలజీస్‌లో క్వాంటమ్ పరిశోధనా ఇంజినీర్‌గా పనిచేస్తున్న ముల్లేటి లోహిత్ ప్రసంగించారు. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలు భవిష్యత్తు సాంకేతిక ప్రపంచాన్ని ఎలా ప్రభావితం చేయనున్నాయో ఆయన వివరించారు. విద్యార్థులు ఈ రంగాల్లో పరిశోధన, నైపుణ్యాభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం నిర్వహించిన స్టార్టప్ సమ్మిట్లో నూతన ఆలోచనలు, పరిశోధనలు, సాంకేతిక పరిష్కారాలను వెలుగులోకి తీసుకురావడం, వాటిని భవిష్యత్తు అవకాశాలుగా మలచుకోవడంపై చర్చలు జరిగాయి. యువతలోని సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహిస్తూ, వాటిని ఆచరణలోకి తీసుకురావడానికి అవసరమైన మార్గాలను ఈ కార్యక్రమం




ద్వారా వివరించారు. వీరితో పాటు పి. శామ్ మరియు ఈ. రిషిక్ క్యూ క్రిషి లో ఉద్యోగం చేస్తున్న ప్రముఖులు క్వాంటంలో వారి యొక్క అనుభవాన్నీ విద్యార్థులతో పంచుకున్నారు. డీప్ టెక్ క్వాంటం డిఫెన్స్ రంగంలో సైబర్ సెక్యూరిటీ మరియు క్వాంటం కంప్యూటింగ్ డాక్టోరల్ రీసెర్చర్ అయిన విక్రమ్ ఆర్ఎమ్ అండ్ టీం ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో అత్యంత కీలకమైన "క్వాంటం సెక్యూరిటీ" అనే అంశంపై రీసెర్చ్ బృందం ప్రెజెంటేషన్ ఇచ్చింది. నేటి ఆధునిక రక్షణ రంగంలో క్వాంటం సాంకేతికత ప్రాధాన్యతను వివరించే ఈ కార్యక్రమంలో విక్రమ్ ఆర్ ఎం ఓపెన్ విత్ సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై అవలోకనం చేసి తదనంతరం వారి కుమార్తెలు షర్వి అండ్ లేషా మహంకాలే ఇంట్రడక్షన్ టూ రాట్ఎన్-క్యూడి అనే అంశాన్ని వివరిస్తూ దాని ప్రాముఖ్యతను, క్వాంటం ఫిజిక్స్ ఇన్స్పైర్డ్ సైబర్ సెక్యూరిటీ అనే అంశాన్ని క్లుప్తంగా వివరించి అవగాహన కల్పించారు. ఈ విధంగా భవిష్యత్తు సైబర్ సవాళ్లను ఎదుర్కొనే వ్యూహాలపై ఈ బృందం తమ పరిశోధనా వివరాలను పంచుకుంది. రోజంతా విజ్ఞాన, సాంకేతిక కార్యక్రమాలతో ఉత్సాహభరితంగా మారింది. విద్యార్థుల్లో విద్యా, వైజ్ఞానిక ప్రతిభతో పాటు కళలు, సంస్కృతి, సృజనాత్మకతను కూడా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను అలరించాయి.ఈ విధంగా ఐ బి ఎం క్వాంటమ్ ప్లస్ క్యూస్కిట్ ఫాల్ ఫెస్ట్ '26 రెండో రోజు కార్యక్రమాలు వైజ్ఞానిక చర్చలు, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, పరిశోధన, నూతన ఆలోచనలు, స్టార్టప్ అవకాశాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విజయవంతంగా ముగిశాయి.ఈ కార్యక్రమాలన్నీ ఆర్‌జీయూకేటీ ఆంధ్రప్రదేశ్ ఛాన్సలర్ ఆచార్య ఎం.ఎల్.ఎన్. రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. బండి ప్రసాద్, డీన్ ఈఐటీపీ డా. శ్యామ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. లక్ష్మణరావు, డీన్ అకడమిక్స్ డా. చిరంజీవి, ఫైనాన్స్ ఆఫీసర్ డా. శ్రీనాథ్, డీఎస్‌డబ్ల్యూ బాయ్స్ డా. రాజేష్, డీఎస్‌డబ్ల్యూ గర్ల్స్ డా. దుర్గాభవాని పర్యవేక్షణలో, కన్వీనర్లు డా. పావని, శ్రీ కే.కే. సింగ్ సమన్వయంతో నిర్వహించబడ్డాయి.

# అంతరిక్షాన్ని తెలుసుకుంటే.. భవిష్యత్తును నిర్మించినట్టే

## -ప్రపంచ అంతరిక్ష వారోత్సవంలో ఇస్రో శాస్త్రవేత్తలు -లోటస్ పాఠశాలలో ఉపగ్రహాలు, రాకెట్ల నమూనాల ప్రదర్శన



ప్రజాభూమి, హిందూపురం టౌన్

అంతరిక్షాన్ని తెలుసుకుంటే.. భవిష్యత్తును నిర్మించినట్టేనని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి, అంతరిక్ష పరిశోధనలపై ఆసక్తి కలిగించాలనే లక్ష్యంతో పూలకుంటలోని లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవం-2026 సందర్భంగా మంగళవారం ప్రత్యేక విజ్ఞాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్టోబర్ 6 నుంచి 10వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవంలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అంతరిక్ష పరిశోధనలు, ఉపగ్రహాలు, రాకెట్లు, గ్రహాలు, ఇస్రో చేపడుతున్న వివిధ పరిశోధనలపై అవగాహన కల్పించారు. అంతరిక్ష రంగంలో జరుగుతున్న ఆధునిక పరిశోధనలు, ఉపగ్రహాల ద్వారా అందుతున్న సేవలు, దేశ అభివృద్ధిలో అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞానం పోషిస్తున్న పాత్రను శాస్త్రవేత్తలు విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల్లో ఆసక్తిని మరింత పెంచేందుకు ఉపగ్రహాలు, రాకెట్లు, అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన వివిధ నమూనాలు, మోడళ్లను ప్రదర్శించారు. ఆయా నమూనాల పనితీరును విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర చంద్రబాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ చిత్రారావు పాల్గొని విద్యార్థులతో ముచ్చటించారు. అంతరిక్షం గురించి విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు శాస్త్రీయ వివరణలతో సమాధానాలు ఇచ్చారు. రాకెట్లు ఎలా పనిచేస్తాయి, ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఎలా పంపుతారు, వివిధ గ్రహాలపై పరిశోధనలు ఎలా సాగుతున్నాయి, ఇస్రో చేపడుతున్న అంతరిక్ష ప్రయోగాల ఉద్దేశం ఏమిటి తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలతో నేరుగా మాట్లాడి తమ సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లభించడంతో విద్యార్థుల్లో మరింత ఉత్సాహం నెలకొంది. విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞానంపై ఆసక్తిని పెంపొందించేందుకు మూడు దశల్లో క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి పాల్గొన్న విద్యార్థులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను తదుపరి దశలకు ఎంపిక చేశారు. పోటీల ద్వారా విద్యార్థుల్లో విజ్ఞానంతో పాటు పోటీతత్వం, పరిశీలనా శక్తి, తార్కిక ఆలోచనా విధానం పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సువర్ణ భారతి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ చైర్మన్ బి. నీలకంఠరెడ్డి, ఏఓ అనిల్‌కుమార్, లోటస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ వై. రవీంద్రరెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రోత్సహించారు. విద్యార్థులు పుస్తకాల్లో చదివే అంతరిక్ష విజ్ఞానాన్ని ప్రత్యక్ష నమూనాలు, శాస్త్రవేత్తల వివరణల ద్వారా తెలుసుకునేలా కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల పలువురు అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే శాస్త్రీయ ఆలోచనా విధానం పెంపొందడంతో పాటు కొత్త విషయాలను అన్వేషించాలనే ఆసక్తి కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. దేశ భవిష్యత్తు శాస్త్ర సాంకేతిక రంగంలోనే ఉందని, విద్యార్థులు కష్టపడి విజ్ఞానాన్ని సంపాదించి భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇస్రో శాస్త్రవేత్తల ప్రత్యక్ష భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు విజ్ఞానం, ప్రేరణ, అనుభవాన్ని అందించడంతో పాటు అంతరిక్ష పరిశోధనలపై వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

# నిత్యావసర ధరల నియంత్రణలో విఫలం

## - మోదీ, చంద్రబాబు ప్రభుత్వాలు ప్రజల పాలిట రాహుకేతువులు- ఏపీసీసీ మీడియా చైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ప్రజల పాలిట రాహుకేతువులుగా మారాయని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డా. నర్రెడ్డి తులసి రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని విమర్శించారు. ప్రజల ప్రస్తుత సమస్యలను పరిష్కరించడంపై దృష్టి పెట్టకుండా 2047 నాటికి సాధించబోయే లక్ష్యాల గురించి పదేపదే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. నిత్యావసర సరుకుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండా ఆకాశాన్నంటు తున్నాయని తులసిరెడ్డి అన్నారు. బియ్యం, పప్పులు, వంట నూనెలు, కూరగాయలు, మిర్చి, ఉల్లి, చక్కెర తదితర ధరలు విపరీతంగా పెరిగాయని తెలిపారు. ఏమి కొనేటట్టు లేదు.. ఏమి తినేటట్టు లేదు అన్నట్లుగా పరిస్థితి తయారైందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో జేబులో డబ్బులు పెట్టుకుని మార్కెట్‌కు వెళ్లి సంచిలో సరుకులు తెచ్చుకునేవారని, ప్రస్తుతం సంచిలో డబ్బులు పెట్టుకుని మార్కెట్‌కు వెళ్లి జేబులో సరుకులు తెచ్చుకునే దుస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. నిత్యావసర సరుకుల ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు ద్వారా కూటమి పార్టీలకు బుద్ధి చెప్పాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు బీగాల రామకృష్ణ, వెంకటేశు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, వేమయ్య, బద్రి, రాఘవయ్య, నాగరాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# సేవా దృక్పథంతోనే ఉన్నత వ్యక్తిత్వం

## -విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలి -ఎస్కేయూ వీసీ డాక్టర్ ఎన్వీఆర్ జ్యోతికుమార్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సేవా దృక్పథం, ఉన్నత విలువలు, క్రమశిక్షణతో కూడిన మంచి వ్యక్తిత్వమే విద్యార్థులను జీవితంలో నిజమైన విజేతలుగా నిలబెడతాయని ఎస్కే యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్వీఆర్ జ్యోతికుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో 'సేవ' అనే అంశంపై నిర్వహించిన ఓరియెంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.అంజలీదేవి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్వీఆర్ జ్యోతికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం విద్యలో రాణించడమే కాకుండా ఉన్నత విలువలు, సేవా భావం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సమాజానికి సేవ చేయడం ద్వారా వ్యక్తిలో మానవతా విలువలు మరింత పెంపొందుతాయని, సేవా దృక్పథమే మనిషిని ఉన్నత స్థితికి తీసుకెళుతుందనిబ పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజం పట్ల బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఎస్కే యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్ఆర్.సదాశివరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమలోని ప్రతిభను సద్వినియోగం చేసుకుంటూ వికసిత్ భారత్ నిర్మాణంలో స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సేవాభావాన్ని పెంపొందించుకుని సమాజ సేవకు అంకితం కావాలని కోరారు. ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నవారే జీవితంలో నిజమైన విజేతలుగా నిలుస్తారని తెలిపారు. అనంతరం ఆంగ్ల విభాగం, కంప్యూటర్ సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన స్పోకెన్ ఇంగ్లీష్, బేసిక్ కంప్యూటర్స్ శిక్షణ కార్యక్రమాల్లో సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం కేఎస్ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఎన్ఎస్ఎస్ పీవో రంగనాయకులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ యశోదరాణి, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, కళాశాల సిబ్బంది, హిందూపురం పరిధిలోని కళాశాలల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా
# రూ.2.57 లక్షల ఆర్థిక సాయం పంపిణీ
## అనంతపురం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో 4 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు ఎంపీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 4 మంది లబ్ధిదారులకు రూ.2,57,421 విలువైన చెక్కులను అందజేశారు. గోవిందవాడ, బొమ్మనహాళ్‌కు చెందిన గండంసెట్టి శేషప్పకు రూ.79,847, చందన, యాడికికి చెందిన అమినేని రామదేవికి రూ.85,175, ఎ. నారాయణపురానికి చెందిన నూతేటి శ్రీధర్‌కు రూ.24,584, రుద్రమపేటకు చెందిన డి. రత్నమ్మకు రూ.67,815 విలువైన చెక్కులు అందజేశారు. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమయంలో ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా అర్హులకు ఆర్థిక సహాయం అందిస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి కొనసాగిస్తానని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బి.పప్పూరు పీహెచ్‌సీని సందర్శించిన అధికారులు

ప్రజా భూమి నార్పల

మండలంలోని బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నార్పల ఎంపీడీఓ మమతాదేవి, డిప్యూటీ ఎంపీడీఓ శ్యామలతో పాటు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కుల్లాయప్ప సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలోని వైద్య సేవలు, పరిసరాల పరిశుభ్రత, రోగులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి పలు వివరాలను తెలుసుకున్నారు.

# వేంపల్లె రైతు బజార్‌లో అక్రమ వసూళ్లు - అధికారులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



ప్రజాభూమి, వేంపల్లె

వేంపల్లెలోని వైఎస్సార్ రైతు బజార్‌లో జరుగుతున్న అక్రమ వసూళ్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం వేంపల్లె పంచాయతీ కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ ఈవోలకు ఆయన వినతిపత్రం సమర్పించారు. మండల అధ్యక్షుడు రామకృష్ణ, ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి ఈ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధ్రువకుమార్ రెడ్డి మాట్లాడు తూ రైతులు, వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేసిందని, కానీ ఇక్కడ ఆ లక్ష్యం నెరవేరడం లేదని ఆరోపించారు. ఇటీవల మాజీ ఎంపీ డా. తులసి రెడ్డితో కలిసి రైతు బజార్‌ను సందర్శించి సమస్యలు తెలుసుకున్నట్లు చెప్పారు. రైతులు తెల్లవారుజామునే పంటలను తీసుకొస్తుంటే కాంట్రాక్టర్ ఒక్కో మూటపై రూ.40, ఒక్కో టమాటా బాక్సుపై రూ.20 చొప్పున గేటు వద్ద వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే చిరు వ్యాపారుల నుంచి చిన్న గదికి నెలకు రూ.3,000, గది ముందు పట్టా ఏర్పాటుకు రోజుకు రూ.300 చొప్పున వసూలు చేస్తున్నారని, ఈ భారం చివరకు వినియోగదారులపై పడుతోందని పేర్కొన్నారు. అధికా రులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఈ అక్రమ వసూళ్లను అరికట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమయ్య, వెంకటేష్, రవీంద్రనాథ్ రెడ్డి, బద్రీనాథ్, ఉత్తన్న, అమర్నాథ్ రెడ్డి, రాఘవయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# వీరత్వానికి ప్రతీక వడ్డెర ఓబన్న - స్ఫూర్తి చిరస్మరణీయం

## వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన మాజీ చైర్మన్ వరప్రసాద్



ప్రజాభూమి, పులివెందుల

వీరత్వానికి ప్రతీక, త్యాగానికి ప్రతిరూపం వడ్డెర ఓబన్న అని, ఆయన పోరాటం చిరస్మరణీయమని మున్సిపల్ మాజీ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. పులివెందుల పట్టణంలోని ఉలిమెల్ల రోడ్డులో మంగళవారం వడ్డెర సంఘ నాయకులతో కలిసి వడ్డెర ఓబన్న వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి "జోహార్ వీర వడ్డెర ఓబన్న" అంటూ నినాదాలు చేస్తూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య ఉద్యమంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యంలో సైన్యాధ్యక్షుడిగా పనిచేసిన వీరయోధుడు వడ్డెర ఓబన్న అందరికీ స్ఫూర్తి ప్రదాత అన్నారు. బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందిన మహనీయుడని కొనియాడారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సవితా మహర్షి నాయీ బ్రాహ్మణ సేవా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధన్వంతరి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు బీఎన్ మూర్తి, ఉపాధ్యక్షులు బి. రమేష్‌బాబు, కార్యదర్శి నాగేంద్రప్రసాద్, సంఘం సలహాదారులు జంగాలపల్లి రామాంజనేయులు, ఎంఎస్ శ్రీధర్, రామాలయం కార్యదర్శి వీఎల్ గోపి, రాధాకృష్ణ, ఎం. మూర్తికుమార్‌తో పాటు స్థానిక టీడీపీ సీనియర్ నాయకులు వెంకటరమణ పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు, పెద్ద సంఖ్యలో హాజరై ధన్వంతరి జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

# ఆర్థిక ఇబ్బందులే వల్లే కాడెద్దులుగా మారాల్సి వచ్చింది

## ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి - రైతు ముత్యాల నాగలింగం



ప్రజా భూమి శింగనమల

అప్పుల భారంతో కాడెద్దులను విక్రయించాల్సి రావడంతో, వ్యవసాయ పనులకు ఆర్థిక స్థోమత లేక రైతు తన భార్య సహాయంతో పొలంలో కలుపు తొలగిస్తున్న హృదయ విదారక ఘటన శింగనమల మండలంలో ని సల్కంచెరువు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు ముత్యాల నాగలింగం తనకు ఉన్న నాలుగు ఎకరాల పొలంలో అప్పులు చేసి వేరుశనగ పంట సాగు చేశారు. అయితే అప్పుల భారం పెరగడంతో వాటిని తీర్చేందుకు తన వద్ద ఉన్న కాడెద్దులను సైతం విక్రయించాల్సి వచ్చిందని రైతు తెలిపారు. ప్రస్తుతం పొలంలో కలుపు, గడ్డి తొలగించేందుకు కూలీలను పెట్టుకునే ఆర్థిక స్థోమత లేకపోవడంతో తన భార్య సహాయంతో తామిద్దరమే పొలంలో కలుపు తొలగిస్తున్నామని నాగలింగం ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతులు అప్పులు, సాగు ఖర్చులు, కూలీల వ్యయం వంటి సమస్యలతో ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఈ ఘటన అద్దం పడుతోంది. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# రాయలాపురం సమీపంలో భారీ కొండచిలువ సంచారం - వాహనదారుల్లో ఆందోళన



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మండల పరిధిలోని రాయలాపురం గ్రామ సమీపంలో భారీ కొండచిలువ సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. సోమవారం అర్ధరాత్రి రాయలాపురం సమీపంలోని రచ్చుమర్రిపల్లె గ్రామ కాలువ నుంచి ఐవీఆర్‌సీఎల్ పాత రహదారి వైపు వెళ్తున్న కొండచిలువను వాహనదారులు గుర్తించారు. పులివెందుల వైపు వెళ్తున్న వాహనదారులు రోడ్డుపై కొండచిలువను చూసి భయాందోళనకు గురయ్యారు. కొండచిలువ సుమారు 12 అడుగుల పొడవు ఉన్నట్లు వాహనదారులు తెలిపారు. అనంతరం అది సమీపంలోని చెట్టు కొమ్మలు ఎక్కి వెళ్లిపోయినట్లు పేర్కొన్నారు. తోటలకు వెళ్లే రైతులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి కొండచిలువను పట్టుకుని ప్రజలకు భయాందోళనలు లేకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# పనపాకం పంచాయతీ అమాసవారిపల్లిలో ఘనంగా పల్లె పండుగ 3.0 కార్యక్రమం.!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:

పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా అమాసవారిపల్లి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. తొలుత ఎమ్మెల్యే పులివర్తి నాని అమాసవారిపల్లి గ్రామంలో



వెలసిన సత్యమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామంలోని వీబీ రామ్ జీ పథకం ద్వారా 9 పనులకు సుమారు 1 కోటి 34 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. గ్రామంలోని సమస్యలను స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని చిన్న-చిన్న సమస్యలను సాధ్యమైన త్వరగా పరిస్కరిస్తా అని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తే జరిమానా తప్పదు - ఎస్ఐ సుభాహాన్



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని ప్రధాన రహదారులపై వాహనాలను అడ్డంగా నిలిపితే జరిమానాలు తప్పవని అర్బన్ ఎస్ఐ సుభాహాన్ హెచ్చరించా రు. మంగళవారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఆయన తన సిబ్బందితో కలిసి ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, రోడ్లపై అడ్డంగా లేదా నిషిద్ధ ప్రాంతాల్లో వాహనాలు నిలిపితే మోటారు వాహనాల చట్టం ప్రకారం రూ.500 నుండి రూ.2000 వరకు జరిమానాతో పాటు టోయింగ్ ఛార్జీలు కూడా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా పార్క్ చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, ఫోర్ వీలర్ డ్రైవర్లు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.